ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

బుధవారము, జూలై 25, 2007

12 వ శా. స. XI స. వాల్యూం -- VIII నంబరు --2

శక సంవత్సరము - 1929, శ్రావణం - 3

## WEDNESDAY, THE 25th JULY, 2007

**12 L.A. XI S. VOL-- VIII No. - 2**

3 - Sravan, 1929 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.


**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి |
| ఉప సభాపతి | ః | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| | | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

(పదకొండవ సమావేశము : ఎనిమిదవ రోజు)

**బుధవారము, జూలై 25, 2007**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము (వాయిదా తీర్మానముల గురించి)
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)
3. ప్రకటన
(శ్రీ టి. దేవేందర్ గౌడ్ మరియు ఇతర టి.డి.పి. సభ్యుల అరెస్టు మరియు విడుదల)
4. సభా సమక్షంలో ఉంచిన పత్రములు
5. గౌరవ ఉపసభాపతిగా ఎన్నికైన డాక్టర్ (శ్రీమతి జి. కుతూహలమ్మ గారికి అభినందనలు తెలిపే కార్యక్రమం
6. సభా కార్యక్రమము
(జీవో నెం.34ను రద్దు చేసే విషయమై)
7. ప్రభుత్వ తీర్మానము
తెరాస శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి
8. సభా కార్యక్రమము
(జీవో నెం.34ను రద్దు చేసే విషయమై) (కొనసాగింపు)

---------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: Adjournment Motions have been received today. The Adjournment Motion given notice of by Dr. N. Janardhan Reddy and others regarding alleged neglect in providing medicines, basic amenities including Doctors in primary hospitals, various area hospitals in the state has been disallowed.

The Adjournment Motion given notice of by Dr. G. Vijayarama Rao and others regarding revival of Mulki Rules and implementation of G.O. 610 and Six Point Formula for the benefit of Telangana Region has been disallowed.

The Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah & others regarding the need to discuss the land distribution issue has also been disallowed.

The Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy & others regarding the need to discuss the land distribution issue has also been disallowed.

The Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi & others regarding the delay in the reconstitution of A.P. State Wakf Board has also been disallowed.

The Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy regarding the alleged neglect of handloom industry, resulting in suicides of handloom workers due to non availability of remunerative prices for their produce has also been disallowed.

The Adjournment Motion given notice of by Sri K. Ramulu regarding laying of road, drainage, providing drinking water and recruitment of Commissioner and staff in Metpally Municipality has also been disallowed.

The Adjournment Motion given notice of by Sri L. Raja Rao regarding the need to regularize the employees belonging to scheduled castes, scheduled tribes, backward classes and minorities working under daily wages for the last ten years in the Government Offices and Undertakings in the state has also been disallowed.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్): ఈ రోజు ల్యాండ్ ఇష్యూకు సంబంధించి చర్చ జరుగుతుందన్న గ్యారంటీ లేదు. ఇద్దరు కార్యదర్శులు నిరాహార దీక్ష చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నోత్తరాలు పూర్తి చేసుకుని, ఆ తర్వాత భూ సమస్యపై చర్చ మొదలుపెట్టి ఈ రోజే పూర్తి చేయడం జరుగుతుంది. ఆ తరువాత కొంత మంది సభ్యులు కొన్ని అంశాలపై స్టేట్‌మెంట్స్ అడిగారు. వాటికి ఈ రోజు మంత్రులు స్టేట్‌మెంట్స్ చేస్తారు.

శ్రీ నోముల నర్సింహయ్య : ఖచ్చితంగా భూ పంపిణీ సమస్య గురించి చర్చించాలి సార్.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు ప్రశ్నోత్తరాలు అవగానే we will take up the land issue followed by the statements that are due from the Government.

శ్రీ నోముల నర్సింహయ్య : మీరు అస్యూరెన్స్ ఇవ్వాలి సార్.

మిస్టర్ స్పీకర్ : ప్రశ్నోత్తరాలు పూర్తి చేయనీయండి. Immediately, we will take up. If all of you extend cooperation then I can close the question hour by 10 'o clock. Now question hour. Question no. .

(టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

డా. జి. విజయరామారావు(ఘనపూర్) : అధ్యక్షా, 610 జి.ఓ. విషయంలో నిరంతరాయంగా రాష్ట్రపతి ఉత్తర్వుల ఉల్లంఘన జరుగుతోంది. ఆరు సూత్రాల పథకం నీరుగారిపోయింది. 610 జి.ఓ. అమలు చేయడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. అందుకే ముల్కీ నిబంధనలను పునరుద్ధరించాలి.

(టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించసాగారు)

جناب سید احمد پاشاہ قادری۔ ہمارے issue کے بارے میں کیا ہوا صاحب؟

جناب اسپیکر۔ آپ نے اس سے پہلے جو پوچھا تھا۔
The Minister saheb will make the statement today. They will be taken care.

(తెలుగుదేశం పార్టీ, సిపిఐ, సిపిఎం పార్టీకి చెందిన సభ్యులు అంతరాయం కల్గించసాగారు)

MR. SPEAKER: I will close the question hour by 10' o clock and then the land issue will be taken up. The Government will make the statements and other items listed in the agenda will be taken up.

డా.జి. విజయరామారావు : మా అంశం పట్ల ప్రభుత్వాన్ని స్పందించనీయండి సార్. ఇక మూడు రోజులు మాత్రమే మిగిలింది. సభ అయిపోతుంది. 610 జి.ఓ. అమలు తీరుతెన్నుల పట్ల స్టేట్‌మెంట్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, you wanted a statement from the Government on the similar issue. Immediately, after completion of the question hour I will call the concerned Minister to my chamber and fix up the time.

డా.జి. విజయరామారావు : గతంలో కూడా చర్చకు రాలేదు. జి.ఓ. 34 మీద కూడా చర్చ జరగలేదు. ఇక మూడు రోజులే మిగిలింది.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు ప్రశ్నోత్తరాలు అయిపోగానే మినిస్టర్‌గారూ మిమ్మల్ని పిలిచి మాట్లాడుతారు. దాంతోపాటు, ఇదే అంశానికి రిలేటెడ్‌గా మీరు కొన్ని విషయాలు ఈ సభలో రేయిజ్ చేశారు కాబట్టి, వాటన్నింటికి కాంప్రహెన్సివ్‌గా కంపైల్ చేసి, స్టేట్‌మెంట్ రూపంలో ఇవ్వాలా, లేకపోతే ఇంకా వేరే ఏ రూపంలో ఇవ్వాలో we will sort it out.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

నిన్న, మొన్న మీరు సిమిలర్ క్వశ్చన్స్ రేయిజ్ చేశారు, all put together we will find a way out after completion of the question hour. We will finalize the time.

శ్రీ నోముల నర్సింహయ్య : రేపు పెట్టమనండి.

మిస్టర్ స్పీకర్ : అందుకే ప్రశ్నోత్తరాలు పూర్తి కాగానే I will fix up the time. Minister for Information ..

جناب سید احمد پاشاہ قادری۔ وقف بورڈ reconstitution کے بارے میں کیا ہوا صاحب؟

جناب اسپیکر۔ منسٹر صاحب سے بات چیت کر کے اس کو حل کیا جائے گا۔

We will sort it out. We will close the question hour by 10' o clock. Kindly cooperate so that we can complete as many questions as possible.

డా.జి. విజయరామారావు : మా అంశం పట్ల ప్రభుత్వాన్ని స్పందించనీయండి సార్.

MR. SPEAKER: We will ask the Government and fix up the time.

డా. జి. విజయరామారావు : గౌరవ గవర్నర్‌గారు స్పందించినపుడు, గవర్నమెంట్ ఎందుకు స్పందించదు సార్?...

(ఈ దశలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు)

మిస్టర్ స్పీకర్ : టీ బ్రేక్‌లో మిమ్మల్ని పిలిచి ఈ 610 జి.ఓ.తోపాటు, దానికి రిలేటెడ్‌గా ఉన్న ఇష్యూస్ పైన అన్నీ క్లబ్ చేసి, all those put together, we will find a way out during tea break. స్టేట్‌మెంట్ రూపంలో టేకప్ చేయాలో, లేదా వేరే ఏ పద్ధతిలో టేకప్ చేయాలో ఒక గంటలో మనం డిసైడ్ చేద్దాము.

డా. జి. విజయరామారావు : మీరు స్పందించగల్గుతున్నారు కాని ప్రభుత్వం నుండి స్పందన లేదు సార్. వారు ఎందుకు స్పందించరు?

మిస్టర్ స్పీకర్ : విజయరామారావుగారూ, మీ అంశంపైన ఏమి జరిగిందో ప్రభుత్వం స్టేట్‌మెంట్ రూపంలో సమాధానం చెపుతుంది. అయితే మీరు ఈ అంశంతోపాటు, ఇతర రిలేటెడ్ ఇష్యూస్ కూడా రేయిజ్ చేశారు కాబట్టి we will sort it out during tea break.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

Now, please go back to your seats.

DR. G. VIJAYARAMA RAO: Let the Government respond, let the Government react to the issue.

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు స్టేట్‌మెంట్స్ కూడా ఉన్నాయి. On couple of issues ఆల్‌రెడీ హౌజ్ అస్యూరెన్స్ ఇచ్చిన అంశాలు కూడా ఉన్నాయి. వీటన్నింటికి we will find a way out.

డా.జి.విజయరామారావు : గౌరవ స్పీకర్‌గారు స్పందించగల్గుతున్నారు, కాని గవర్నమెంట్ ఎందుకు స్పందించలేకపోతున్నది?

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారు మాట్లాడితే, మళ్లీ మీరు మాట్లాడుతామంటారు. ఇదే పద్ధతి కొనసాగుతుంది....

(అంతరాయం)

డా. జి. విజయరామారావు : గవర్నమెంట్ రియాక్ట్ కానీయండి.

మిస్టర్ స్పీకర్ : (పోడియం దగ్గర నిలబడి అంతరాయం కల్గిస్తున్న సభ్యులనుద్దేశించి) మీరు దయచేసి మీ సీట్ల వద్దకు వెళ్లండి.

(టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లిపోయారు)

ఉ.8.40

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, గవర్నమెంటు ఒక కమిట్‌మెంటుతో తు.చ. తప్పకుండా ప్రెసిడెన్షియల్ ఆర్డరును, in accordance with the Girglani Commission report అసెంబ్లీ కూడా ఆమోదించింది. క్యాబినెట్ ఆమోదించింది. దానిని సక్రమంగా అమలు చేయడానికి గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఉంది. దానికి ఎడ్వయిజ్ చేయడానికి అసెంబ్లీ కమిటీ ఉంది. ఆఫీసర్స్ కమిటీ ఉంది. In consultation with the employees' union ప్రాసెస్ జరుగుతోంది.

MR. SPEAKER: They want a statement on the process.

శ్రీ డి. శ్రీనివాస్ : ఈ ప్రాసెస్‌లో భాగంగా ఏమైనా పొరబాట్లు జరిగితే మా దృష్టికి తెస్తే రెక్టిఫై చేస్తాము. హౌస్ కమిటీ ఉంది. In spite of that they are welcome to discuss with us at any time. ఆ తర్వాత నిర్ణయం తీసుకుందాము. పొరబాట్లు జరిగితే ఖచ్చితంగా డీవియేషన్సు ఉంటే మా దృష్టికి తెస్తే definetely we will rectify them.

( గౌ. సభ్యులు డా. జి. విజయ రామారావు నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : విజయ రామారావు గారూ, దయచేసి ఒక నిమిషం ఉండండి. We will have a meeting on the issue in my chambers. ఎందుకంటే మీరు ఒకటి, వారొకటి కాకుండా అల్టిమేట్లీ ఈ హౌసులో ఏ విధంగా టేకప్ చేయాలో, స్టేట్‌మెంటు రూపంలో రావాలా ఇంకో రూపంలో ఫైనలైజ్ చేయాలా అనేది ఈ అంశం టేబుల్ అయితే మీ మీ అభిప్రాయాలు తప్పనిసరిగా చెబుతారు. అడ్జర్నుమెంటు మోషను డిసెలవ్ చేస్తూ మీకు అవకాశం ఇచ్చాను. ఈ హౌసులో ఏ పద్ధతిలో టేకప్ చేయాలో ఎంతవరకూ రూల్ ఉంటుందో, we will have a meeting inside and then we will come back to the House. Once the subject comes up for discussion in the House then the Members belonging to all parties will have an opportunity and they can voice their opinion on that. మీరే కాదు, ఆల్ పార్టీస్ మెంబర్సూ మాట్లాడతారు. ఈ విధంగా మాట్లాడి క్లోజ్ చేస్తే సబ్జెక్టుకు న్యాయం జరగదు. మీరూ సంతృప్తి చెందరు. హౌసు కూడా ఆర్డరులో ఉంది. To tide over all these difficulties I will call all the Leaders to my chambers to sort out the issue.

విజయ రామారావు గారూ, మీరు ఒక నిముషం వినండి. ఆ తర్వాత కూడా మా ఛాంబర్సుకు వచ్చి, if you are not satisfied with the discussion or with the reply మీరు సంతృప్తి చెందకుండా వుంటే, మీ ఏ పద్ధతిలో చెబుతారో చెప్పండి. When there is option left for you to find a way out, kindly exhaust that option. అది క్లోజ్ అయినాక హౌసులో .. ..

( గౌ. సభ్యులు డా. విజయ రామారావు నుంచి అంతరాయం)

That is why, I will sort it out.

جناب سید احمد پاشاہ قادری۔ ہمارے case کے بارے میں کیا ہوا؟

جناب اسپیکر۔ آپ کو ابھی بتایا منسٹر صاحب اور آپ لوگ میٹنگ کرکے finalize کریں گے۔

MR. SPEAKER: I will call the concerned Minister to my chambers and we will have a meeting to finalize the issue.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## రాజమండ్రి వద్ద హవలాక్ వంతెన అభివృద్ధి

ప్రశ్న నెం.61(7960)

శ్రీ ఆర్. సూర్య ప్రకాశరావు (రాజమండ్రి)– గౌరవనీయులైన పర్యాటక, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. పురావస్తు, పర్యాటక శాఖలు, హేవ్‌లాక్ బ్రిడ్జిని జాతీయ స్మారక చిహ్నంగా అభివృద్ధి చేయడానికి రూ.5.00 కోట్లతో ప్రతిపాదనలను తయారు చేసిన విషయం వాస్తవమేనా;

ఆ. అయితే ఆ వివరాలేమిటి?

ఇ. రైల్వేల శాఖ రాజమండ్రి వద్ద వున్న హేవ్‌లాక్ బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడానికి ఒప్పుకున్న విషయం వాస్తవమేనా?

**పర్యాటక, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి ) :**

అ. లేదండీ

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ. అవునండీ.

మిస్టర్ స్పీకర్ : సూర్యప్రకాశరావు గారూ, చాలా వివరణ అవసరం లేదు. సూటిగా ప్రశ్న అడగండి.

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావు : అధ్యక్షా, ఒక్క నిముషంలో కంప్లీట్ చేస్తాను. గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, చారిత్రాత్మకమైన ఈ బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వానికి రైల్వే శాఖ వారు ఇవ్వడం అనేది దేశ చరిత్రలోనే మొట్టమొదటిది అని విన్నవించుకుంటూ, ఇంత చరిత్ర ప్రసిద్ధి గాంచిన ఈ బ్రిడ్జికి సంబంధించి రెండు విషయాలు తమ దృష్టికి తీసుకువస్తాను అధ్యక్షా.

వేదంలా ఘోషించే గోదావరి, అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి అన్నారు కవి గారు. చరిత్ర ప్రసిద్ధి గాంచిన రాజమండ్రి పట్టణం గురించి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు గారి జీవిత చరిత్ర రాస్తూ అందులో మహా కవి ఆరుద్ర గారు రాసిన గీతం ఇది. గోదావరి పరీవాహక ప్రాంతంలో ఈ హేవ్‌లాక్ బ్రిడ్జిని ఆనాటి ఇంజనీర్లు 150 ఏళ్ల కిందట నిర్మించడం జరిగింది. ఆనాటి గవర్నర్ హేవ్‌లాక్ పేరు మీద ఈ బ్రిడ్జి కట్టడం జరిగింది. దేశంలోనే అద్భుతమైన కట్టడం రాజమండ్రీ బ్యారేజి. దానిని కాటన్ మహాశయుడు కట్టడం జరిగింది అధ్యక్షా.

రెండవది ఈ హేవలాక్ బ్రిడ్జి. ఈ రోజు ఈ హేవ్‌లాక్ బ్రిడ్జిని ఆనుకుని ఒక అద్భుతమైన కట్టడం రాబోతోంది. పోలవరం వద్ద ఇందిరాసాగర్ పేరుతో ఒక ప్రాజెక్టు దగ్గరలోనే రాబోతోంది. కాబట్టి రాజమండ్రి గొప్ప పర్యాటక కేంద్రంగా భాసిల్లే అవకాశం ఉంది. ఈ మధ్య కాలంలో తమరు కూడా చూశారు, చరిత్ర కోసం కోట్లాది ఎస్ఎంఎస్‌లు ఇచ్చి తాజ్‌మహల్‌ను ఏడు వింతలలో ఒకటిగా ఎన్నుకున్నారు భారతదేశ ప్రజలు. అట్లాంటిది పూర్తి రాతి కట్టడం అయిన ఈ బ్రిడ్జి మీద 7 సంవత్సరాల క్రిందట ట్రాఫిక్ నిరోధించడం జరిగింది. గత 3 సంవత్సరాలుగా నేను టూరిజం, ఆర్కీవ్స్, పూరావస్తు శాఖ వంటి శాఖలలో ఎన్నో సందర్భాలలో ఫైలు ఎక్కడుందో తెలుసుకోడానికి చాలా ఇబ్బందులు పడ్డాను. ఈ బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చేలా చేయడం, గౌరవ ఉండవల్లి అరుణ్‌కుమార్‌గారు రైల్వే శాఖా మంత్రి గారిని కలిసి దీనిని సాధించడం దేశ చరిత్రలోనే మొదటిది అధ్యక్షా. ఇది పురాతన మైన రాతికట్టడం. ఎక్కడైనా ఎబాన్‌డెడ్ బ్రిడ్జిలను తక్కువ ధరకు అమ్ముకునేవారు. కాని ఈవేళ పార్లమెంటు సభ్యుల కృషి వల్ల ఇది సాధ్యం అయింది. చరిత్రకు సంబంధించిన ఇటువంటి వాటిని కాపాడుకుంటే తరతరాలకు మన జాతి ఔన్నత్యం కాపాడబడుతుంది.

ఈ బ్రిడ్జి మీద 7 సంవత్సరాల క్రిందట ట్రాఫిక్ నిరోధించబడితే, గత 3 సంవత్సరాలుగా దీనిని హేండోవర్ చేసుకుని పురావస్తు శాఖ గాని, టూరిజం వారు గాని దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల బ్రిడ్జి పూర్తిగా పాడైపోయే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల పురావస్తు శాఖ వారు రాజమండ్రి వచ్చి రూ.2 కోట్లతో ఈ బ్రిడ్జిని పూర్తిగా రినోవేట్ చేస్తామని స్టేట్‌మెంటు ఇచ్చారు. అయితే మంత్రి గారు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని సమాధానం ఇచ్చారు. అంటే అధికారులు ఇచ్చిన ప్రకటన వాస్తవం అవునా కాదా? గౌరవ మంత్రి గారి దృష్టికి వచ్చిందా లేదా తెలియజేయాలని కోరుతున్నాను అధ్యక్షా.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : అధ్యక్షా, సభ్యులు అడిగిన మొదటి ప్రశ్న, పురావస్తు, పర్యాటక శాఖలు హేవ్‌లాక్ బ్రిడ్జిని రూ.5 కోట్లతో అభివృద్ధి చేస్తారా అంటే లేదండీ అన్నాను. రెండవ ప్రశ్నకు, అసలు మొదటిదే లేదు కాబట్టి, ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు అన్నాను అధ్యక్షా. అయితే ఆ హేవ్‌లాక్ బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వడానికి రెల్వే శాఖ తమ అనుమతిని తెలియజేసింది. 2003లో చేసిన ప్రయత్నాల వల్ల రైల్వే శాఖ రైల్వే ట్రాక్‌ను ఈ పురాతనమైన వంతెన మీద ట్రాఫిక్‌ను నిలిపివేసి, డెమాలిష్ చేయాలనే ప్రతిపాదన చేసింది. కాని ఆ తర్వాత పార్లమెంటు సభ్యులు , శాసన సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి గౌరవ ముఖ్యమంత్రి గారు చేసిన ప్రయత్నాల వల్ల, రైల్వేశాఖతో చేసిన ఉత్తర ప్రత్యుత్తరాల వల్లనూ ఈ పురాతనమైన వంతెనను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పజెప్పడానికి వారు సమ్మతిని తెలియజేశారు. అయితే ఈ మధ్యలో రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషను వారు నేరుగా రైల్వే శాఖను సంప్రదించడం జరిగింది. మాకు ఈ బ్రిడ్జిని ఇచ్చినట్లయితే దీనిని మేము పర్యాటక స్థలంగా అభివృద్ధి చేసుకుంటామని, వాళ్లు గోదావరి పుష్కరాల సమయంలో రైల్వేశాఖను సంప్రదిస్తే, ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వంలోని టిఆర్‌అండ్‌బి శాఖకు వారొక లేఖ రాయడం జరిగింది. టిఆర్‌అండ్‌బి శాఖకు వారు రాసిన లేఖలో పురాతన మైన ఈ వంతెనను ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాలు శాఖకు అప్పగిస్తామే తప్ప, డైరెక్టుగా లోకల్ బాడీకి ఇచ్చే అవకాశం లేదని వారు సూచన చేయడం జరిగింది. (కం)
ఉ. 8 . 50

దీనిమీద టూరిజం డిపార్ట్‌మెంట్ గానీ టి ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ ఈ రెండు రైల్వే శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి ఇటీవలనే ఒక ఎంవోయు కు ఎంటర్ కావడానికి రైల్వే అధికారులు

సమ్మతించారు . 1, 2 మాసాలలో రైల్వే శాఖ ఎంవోయు లో ఎంటర్ అయిన తరువాత రాష్ట్ర పర్యాటక శాఖ ఈ హ్యావలాక్ బ్రిడ్జి, ఈ పురాతనమైన గోదావరి వంతెనను పర్యాటక రంగస్థలంగా తీసుకోవడం జరుగుతుంది . దీనిని అభివృద్ధి చేయడానికి ఇప్పటికే అంచనాలు తయారుచేయడం కూడా జరిగిందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను .

## మెదక్ ఏరియా ఆసుపత్రిలో అదనంగా 100 పడకలు మంజూరు

ప్రశ్న నెం . 62(8107)

శ్రీ పి . శశిధర రెడ్డి(మెదక్) – గౌరవనయులైన వైద్య విధాన పరిషత్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ. మెదక్ ఏరియా ఆసుపత్రిలో అదనంగా 100 పడకలను మంజూరు చేసే ప్రతిపాదన ఏదైనా వుందా ?

ఆ. అయితే, అందుకు సంబంధించి వివరాలు ఏమిటి ?

**వైద్య విధాన పరిషత్ శాఖ మంత్రి (శ్రీ వనమా వెంకటేశ్వర రావు )ః**

అ. అవునండీ .

ఆ. ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది .

శ్రీ పి . శశిధర రెడ్డి ః స్పీకర్ సర్, మంత్రిగారి జవాబు చాలా సంతృప్తికరంగా ఇచ్చినట్లు నేను భావిస్తున్నాను . ఎందుకంటే proposal is under examination in the Government. ఇది గత రెండు మూడు సంవత్సరాల నుండి ఇదే ప్రశ్నకు ఇదే జవాబు వస్తున్నది . సూటిగా మీము మంత్రిగారిని కోరేది శ్రేయోరాజ్యంలో ప్రజారంజకంగా ఈ ప్రభుత్వమయినా ప్రజల ఆరోగ్యస్థితిని కాపాడాల్సిన ప్రాథమిక కర్తవ్యం ప్రభుత్వానికి ఉంది . ఈ ప్రభుత్వమని ఆ ప్రభుత్వమని కాదు . మరీ ముఖ్యంగా మెదక్ పట్టణం ఒకనాడు సుభాగా వున్న పట్టణం . ఔరంగాబాద్, నాందేడ్, గుల్బర్గా, పర్బని తదితర ప్రాంతాలకు విస్తరించి దాదాపుగా వెయ్యి సంవత్సరాల చరిత్ర ఉన్న పట్టణం . అక్కడ మెదక్‌లో వంద పడకల హాస్పిటల్ ఉంది . మెదక్ ఒక డివిజన్ హెడ్ క్వార్టరు . సుమారు 12 మండలాల నుండి ఈ హాస్పిటల్‌కు వస్తారు . మెదక్ జిల్లాకు నిజామాబాద్ నాగిరెడ్డిపేట మీ జిల్లాకు సంబంధించి ఎల్లారెడ్డి పేటల నుండి కూడా ఈ హాస్పిటల్‌కు వస్తారు . ఇటీవల కాలంలో అతిసార వ్యాధి ప్రబలి తీవ్రంగా ఉన్నపుడు మెదక్ పట్టణంలో వున్న ప్రభుత్వ హాస్పిటల్‌లో పడకలు సరిపోకపోక అనేకమంది అక్కడనుండి ప్రైవేటు హాస్పిటల్స్‌కు పోయిన విషయం మీదృష్టికి తెస్తున్నాను . సూటిగా మంత్రిగారిని అడిగేది గోరుచుట్టుమీద రోకలిపోటు అన్నట్లు అక్కడ వున్న డాక్టరు ట్రాన్స్‌ఫరయితే, వారిని తిరిగి అక్కడే ఉంచాలని మంత్రిగారిని నేను కోరగా గత మూడు నాలుగు రోజుల నుండి కూడా స్పష్టమైన ఆదేశాలు రాలేదు . 19 డాక్టరు పోస్టులు ఉంటే ప్రస్తుతం 5, 6 మంది మాత్రమే పనిచేస్తున్నారు మిగిలిన పోస్టులు వేకెంట్‌గా వున్నాయి . నేను మంత్రిగారిని అడిగేది ఎప్పటిలోగా ఈ 100 పడకల హాస్పిటల్‌ను 200 పడకల హాస్పిటల్‌గా చేస్తారు ?

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : అధ్యక్షా, ఈ విషయం తప్పకుండా పరిశీలన చేస్తాము . ముఖ్యంగా ఆర్థిక శాఖ అనుమతి కావాలి . ఈ విషయం పరిశీలనలో ఉంది . ముఖ్యమంత్రిగారు పోస్టుల విషయం అనుమతించారు . ఈ రాష్ట్రంలో వున్న ప్రభుత్వ హాస్పిటల్స్‌లో డాక్టరుపోస్టులు తక్కువ ఉన్న దృష్ట్యా ముఖ్యమంత్రిగారు నోటిఫికేషన్ ఇవ్వాలని అనుమతించారు . అక్టోబరు నెలవరకు తప్పకుండా పోస్టులు భర్తీ చేసి మెదక్‌లో తప్పకుండా డాక్టర్లు ఉండేవిధంగా చూస్తాము . ఆర్డర్స్ ఇస్యూచేశాము . తప్పకుండా చర్యలు తీసుకుంటాము .

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి (రామాయంపేట): సార్, ఈ హాస్పిటల్ నా ఏరియాకు కూడా చాలా దగ్గరగా వుంది . అక్కడినుండి కూడా చాలామంది రోగులు వస్తుంటారు . ఈ హాస్పిటల్ మెయిన్‌టెనెన్స్ సరిగా లేదు . చాలావరకు డాక్టరు పోస్టులు ఖాళీగా వున్నాయి . డాక్టర్లు ఎక్కడా లేరు . పిహెచ్‌సిలలో, వైద్యవిధాన పరిషత్ గానీ, డాక్టర్ల కొరత చాలా వుంది . అక్కడ డయేరియా బాగా ప్రబలిపోయింది . చాలామంది హాస్పిటల్లో చేరుతున్నారు . ఏరియా హాస్పిటల్‌సకు, పిహెచ్‌సి సెంటర్లలో డాక్టర్లను ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది . అతిసార వ్యాధి ప్రబలింది . గైనకాలజిస్టులు కూడా ఎక్కడా లేరు . కాబట్టి డాక్టర్ల నియామకంపై ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలి .

MR. SPEAKER: Let the question be pertaining to sanction of 100 beds additional in Kadapa Area Hospital.

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : రాష్ట్రంలో డాక్టర్ల కొరత తీర్చడానికి అక్టోబరు వరకు 535 పోస్టులు భర్తీచేసే కార్యక్రమం ఉంది . ప్రస్తుతం 135 డాక్టార్ల నియామకానికి నోటిఫికేషన్ ఇస్యూచేశాము . గైనకాలజిస్ట్ విషయం కూడా ప్రభుత్వం తప్పకుండా పరిశీలిస్తుంది .

## ఔట్ స్వర్సింగ్ పద్ధతి క్రింద నియమితులైన పనివారి కష్టాలు

ప్రశ్న నెం .63( 7789)

శ్రీ దేవినేని రాజశేఖర్ (కంకిపాడు)– గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారా :

అ ప్రభుత్వ ఆసుపత్రులలోని పనివారలు అవుట్‌సోర్సింగ్ ద్వారా రిక్రూట్‌మెంట్ జరిగినందున జీతభత్యాలు పొందలేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా ?

ఆ. అవుట్‌సోర్సింగ్ కాంట్రాక్టులో అనుభవం వున్న ఏజెన్సీల బదులుగా, అనుభవం లేని ఏజెన్సీల ద్వారా టెండర్లను అంగీకరిస్తున్న విషయం వాస్తవమేనా ?

**వైద్యవిద్య, ఆరోగ్యబీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణకుమారి ):**

అ. లేదండీ . సకాలంలో పనివారలకు జీతభత్యాలు చెల్లించవలసిన బాధ్యత అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీది .

ఆ. లేదండీ . అవుట్‌సోర్సింగ్‌కు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం స్పష్టంగా జారీచేసింది . వారు వాటిని ఖచ్చితంగా అమలుపరుస్తున్నారు .

శ్రీ దేవినేని రాజశేఖర్ : సార్, మంత్రిగారు చెప్పిన సమాధానం చెప్పింది ఈ ఔట్‌సోర్సింగ్ విధానమే చాలా లోపభూయిష్టంగా ఉంది . ఈ ఔట్‌సోర్సింగ్ విధానం వలన కార్మికులకు జీతాలు అందక ఆందోళన చేస్తున్న మాట వాస్తవమేనా ? అది వారిదే బాధ్యత అని మనం చేతులు దులుపుకుంటున్నాము . దానివలన కార్మికులు చాలా ఇబ్బందుల పాలవుతున్నారు . ఇది కాకుండా ఈ కార్మికుల నియామకాలు లేక రోగులు ఇబ్బంది పడుతునన్న మాట వాస్తవమా ? అది కాకుండా ఈ మధ్య కాలంలో కార్మికులు జీతాలు చెల్లించడంలేదని వారు ఆందోళన చేస్తుంటే డబ్బులు మిగిలించి రు . 37 లక్షలు వెనక్కు పంపారనేది వాస్తవమా ? ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్ నియామకాలకు ఆదేశాలు ఇచ్చిన మాట వాస్తవమా ? అదయినా పద్ధతిగా జరుగుతుందా లేదా అనేది ప్రభుత్వం తరఫున అబ్జర్వ్ చేస్తున్నారా లేదా ? అది కాకుండా ఔట్‌సోర్సింగ్ ద్వారా కాకుండా శాశ్వతంగా నియామకాలు చేయడానికి ప్రభుత్వానికి అవకాశం ఉందా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా నియమించిన కార్మికులకు జీతాలు అందక ఆందోళన పడుతున్నారు వాస్తవమా అన్నారు అది వాస్తవం కాదు . వరంగల్ హాస్పిటల్‌లో కార్మికులకు హాస్పిటల్ డెనలప్‌మెంట్ ఫండ్ నుండి జీతాలు అందజేయడం జరిగింది . ఇతర హాస్పిటల్స్‌లో కూడా ఆందోళన జరగడంలేదు . నీలోఫర్ హాస్పిటల్ వారి జీతాల గురించి బడ్జెట్‌లో రెండవ పార్ట్ రిలీజ్ చేసి వారు కోరిన బడ్జెట్ ఇవ్వడం జరిగింది . అవసరమైన మేరకు హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ నియామకాలు చేస్తున్నారు . జీతాలకు సంబంధించి రు . 37 లక్షలు వెనక్కు పంపడం వాస్తవమా అని అడిగారు . గత సంవత్సరం హాస్పిటల్‌కు సంబంధించి బడ్జెట్ పూర్తిగా వినియోగం కావడం జరిగింది . మెడికల్ కాలేజ్‌లకు సంబంధించి మెడికల్ బడ్జెట్ హాస్పిటల్ అవసరాలకు వినియోగించుకుని ఇంకా హాస్పిటల్స్‌లో ఎక్కడయితే చాలాకుండా ఉందో అది సర్ది కాలేజ్‌కు సంబంధించి రు . 35,82,000 ప్రభుత్వానికి తిరిగి సరెండర్ చేయడం జరిగింది . గత సంవత్సరం సికిందరాబాద్ గాంధీహాస్పిటల్లో అక్కడి అవసరం మేరకు 200 నర్సులను, 200 మంది పారా మెడికల్ సిబ్బందిని అవుట్ సోర్సింగ్ ద్వారా నియమించడం జరిగింది .
ఉ.9.00

ఇక మీద నర్సులను కూడా రెగ్యులర్ విధానంలో నియమించడానికి తగిన ప్రక్రియ కూడా ప్రభుత్వపరంగా మొదలైంది. తరువాత అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కయిన విషయం వాస్తవమేనా అని అడుగుతున్నారు, అటువంటివి ఏమీ జరగడం లేదు. ఈ విషయమై ప్రభుత్వ దృష్టికి ఎటువంటి సమాచారం అందలేదు. ఒకవేళ అటువంటి సమాచారం ఏమైనా మాకు వచ్చినట్లయితే ప్రభుత్వం తప్పకుండా స్పందించి తగిన యాక్షన్ తీసుకుంటుంది.

డా. జి. విజయరామారావు : అధ్యక్షా, అవుట్ సోర్సింగ్ విధానం వల్ల ప్రైవేటు ఏజన్సీలు ప్రభుత్వ టీచింగ్ ఆసుపత్రులలో పారిశుద్యాన్ని సరిగా మెయిన్‌టెయిన్ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. కారణం

ఏమిటంటే, వారు కాంట్రాక్టు పద్ధతి మీద పనిచేస్తున్న వారు. అట్లాగే వరంగల్లు ఎం.జి.ఎం. ఆసుపత్రి, సికింద్రాబాదులోని గాంధీ ఆసుపత్రులలో నర్సింగ్ సిబ్బంది అవుట్ సోర్సింగ్ విధానం ద్వారా నియమించినందువల్ల వారు తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంలో చాలా ఘోరంగా విఫలమవుతున్నారు. వారు శ్రద్ధ చూపించడం లేదు.

రోగులకు తగిన సేవలు చేయడంలో వారు ఆసక్తిని కనపరచడం లేదు. అవుట్ సోర్సింగ్ ద్వారా కాంట్రాక్ట్ పద్ధతి మీద ఎంపికైన నర్సింగ్ స్టాఫ్ వారు కాని, పారిశుద్య పనులు చేసే వారు కాని, వాచ్ అండ్ వార్డ్ సిబ్బంది కాని సక్రమంగా తమ విధులను నిర్వర్తించడంలో శ్రద్ధ చూపించకపోవడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రులలో తీవ్రమైన పారిశుద్య సమస్యలు ఏర్పడుతున్నాయి. అందువల్ల వాటిని దృష్టిలో వుంచుకుని, అవుట్ సోర్సింగ్ విధానానికి స్వస్తి పలికి గతంలో లాగ ప్రభుత్వ పరంగా నేరుగా నియామకాలు జరిపితే కాని ఆసుపత్రుల పని విధానంలో మెరుగు కనిపించదు.

వరంగల్లులో గత 3 నెలల నుంచి అక్కడ పని చేస్తున్న నర్సింగ్ స్టాఫ్‌కు జీతాలను ఇవ్వడం లేదు. గాంధీ ఆసుపత్రి, సికింద్రాబాదులో 4, 5 నెలల నుంచి అక్కడ పని చేస్తున్న నర్సులకు కాని, వాచ్ అండ్ వార్డ్, సెక్యూరిటీ సిబ్బందికి కాని జీతాలు ఇవ్వడం లేదు. మధ్య దళారీలే డబ్బులు కొట్టేస్తునారు. అందువల్ల ప్రభుత్వం ఇన్ని లోపాలు వున్న అవుట్ సోర్సింగ్ విధానానికి స్వస్తి పలకాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): అధ్యక్షా, అవుట్ సోర్సింగ్ అనే పదాన్ని ఎక్కడ నుంచి అరువు తెచ్చారో అర్థం కావడంలేదు. ఇది చాలా దుర్మార్గంగా వుంది. అసలు మనం మధ్య దళారీలను ఎందుకు పెట్టుకోవాలి ? ప్రభుత్వానికి చేత కాదా ? మనం ఉద్యోగాలు ఇవ్వలేమా ? ఒక ఏజన్సీని పెట్టుకుని, వారి ద్వారా ఎంపిక చేసుకుని పని చేయించుకునేటంత స్థాయికి దిగజారిపోయిన పరిస్థితులలో వున్నామా ? మంత్రి గారు చెబుతున్నారు, చాలా బ్రహ్మాండంగా అవుట్ సోర్సింగ్ ఏజన్సీలు పని చేస్తునాయని. ఎక్కడ పని చేస్తున్నాయి ? గాంధీ ఆసుపత్రిలో సెలక్షన్స్‌లో ఎన్ని అవకతవకలు జరిగాయి ? విధి విధానాలను నిర్ధారించడంలోనూ, ఎంపిక ప్రక్రియలోనూ, అస్పష్టత వుండగా, పి.ఎఫ్. వంటివి చెల్లించలేని పరిస్థితి వుంది. ఇంకా బకాయిలు వున్నాయి. నిన్న టూరిజమ్ మంత్రి గారి దగ్గరకు తీసుకెళ్లి మాట్లాడాము.

ఈ శాఖ మాత్రమే కాదు, ప్రతి డిపార్ట్‌మెంట్‌లో అవుట్ సోర్సింగ్ వుండడం వల్ల ప్రభుత్వానికి చాలా చెడ్డ పేరు వస్తోంది. ఈ ప్రభుత్వం ఈ విషయం మీద వెంటనే స్పందించి యాక్షన్ తీసుకుంటే బాగుంటుంది. జీతాలు ప్రతి నెలా సక్రమంగా ఇవ్వకపోవడమే కాకుండా సిబ్బందిని వేధింపులకు గురి చేస్తున్నారు. పని కూడా చాలా ఎక్కువగా వుంటోంది. మధ్య దళారీలను ప్రోత్సహించే విధానం వుంది కాబట్టి దీనిని వ్యతిరేకిస్తూ, సరియైన పద్ధతిలో ప్రభుత్వం నుంచి సానుకూలమైన స్పందన రావాలని కోరుతున్నాము.

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూల్): అధ్యక్షా, సరే ఇన్‌ప్రిన్సిపుల్ అవుట్ సోర్సింగ్‌కు మేము మొదటి నుంచీ వ్యతిరేకం. మా స్టాండ్ చాలా క్లియర్. అవుట్ సోర్సింగ్ సిస్టమ్ ద్వారా గతంలో కూడా చేసే వారు. కాని అప్పుడు లోకల్‌గా జనరల్ హాస్పిటల్స్‌కు రిసోర్సెస్ వుండేవి. ఇప్పుడు రెసోర్సెస్ కూడా తగ్గిపోయాయి. రిసోర్సుల కోసం డైరెక్టర్ వైపో, గవర్నమెంట్ వైపో ఎదురు చూడాలి. జీతాలు ఇక్కడ నుంచి వెళ్లాలి. బడ్జెట్ లేకపోవడం వల్ల డబ్బులు ఇవ్వడం లేదు. దాంతో కుదిస్తున్నారు. పారా మెడికల్ స్టాఫ్, నర్సెస్, ఈ రెండూ రోగులకు

సంబంధించిన సేవలను చేయడంలో చాలా ఇంపార్టెంట్ విభాగాలు. ఈ రెండు చోట్లా అవుట్ సోర్సింగ్ సిస్టమ్ పెట్టడం వల్ల డాక్టర్లు వున్నప్పటికీ, తగిన వైద్యం, తగిన సేవలు దొరకడం లేదు. అసలు ఎంతమంది అవసరం అనేది మీరేమైనా స్టడీ చేసారా ? ఆ విధంగా లోకల్‌గా వున్న ఆసుపత్రుల సూపరింటెండెంట్‌లను మీరు పర్మిట్ చేసారా ? ఎందుకంటే జీతాలను ఇస్తున్నామని అన్నారు. ఎందుకంటే కర్నూలు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో జీతాలు ఇవ్వడం లేదు. 3, 4 నెలలకు ఒకసారి డబ్బులు వస్తాయి. డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియదు. అంతకాలం పాటు వారు ఎట్లా బ్రతకాలి ?

రెగ్యులర్‌గా పేమెంట్ చేసే విధానం లేదు. అనంతపురంలో 5, 6 నెలల నుంచి జీతాలు లేవు. వారు అడుగుతున్నారు. సెలక్షన్స్‌లో కూడా చాలా అన్యాయం జరుగుతోంది. కడప రిమ్స్‌కు సంబంధించి పెద్దఎత్తున అడ్వర్‌టైజ్‌మెంట్ వచ్చింది. సెలక్షన్స్‌లో దళారీల జోక్యం వుందని ఆరోపణలు వచ్చాయి. అవుట్ సోర్సింగ్ సిస్టమ్ లేకుండా ప్రభుత్వమే నేరుగా ఎందుకు రిక్రూట్‌మెంట్స్ జరపకూడదో చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ జి.కిషన్‌రెడ్డి (ముషీరాబాదు): సర్, అవుట్ సోర్సింగ్ సిస్టమ్‌లో సిబ్బందిని తీసుకునేటపుడు క్వాలిటీ వున్న వారు రావడం లేదు. ఏ రకమైన నాలెడ్జ్ లేని వారిని, ఏ రకమైన శిక్షణా లేని సిబ్బందిని, పారా మెడికల్ కాని, టెక్నికల్ సిబ్బందిని కాని జస్ట్ ఇంటర్మీడియట్ పాస్ అయిన వారిని ఫెయిల్ అయిన వారిని నియమిస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చాలా ఖచ్చితంగా వ్యవహరించి అవుట్ సోర్సింగ్ సిస్టమ్‌లో వచ్చిన వారికి శిక్షణ వుందా, విద్యార్హతలు వున్నాయా ఎక్కడ శిక్షణ పొందారు అనే విషయాలను చూడవలసిన అవసరం వుంది. మనం అవుట్ సోర్సింగ్ సిస్టమ్‌కు వెళుతున్నాము అంటే, ఆ కాంట్రాక్టర్ దయాదాక్షిణ్యాల మీద ఆధారపడాల్సి వచ్చే పరిస్థితులలోకి వెళుతున్నట్లుగా వుంది. వారికి నేరుగా జీతాలు అందుతున్నాయా లేదా అనేది చూడాలి. ఎందుకంటే మనం జీతాలను ఇస్తున్నాము కాని కాంట్రాక్టర్లు ఇవ్వడం లేదు. చాలా కంప్లయింట్స్ వస్తున్నాయి. అందువల్ల సరియైన శిక్షణ లేని కారణంగా, ఏ ఫలితాలు రావాలో, నాణ్యత రావాలో, పారా మెడికల్ సిబ్బంది విషయంలో కాని, టెక్నికల్ సిబ్బంది విషయంలో కాని, సరియైన నాణ్యత వుండడం లేదు. ఆ విషయంలో కూడా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ అడిగిన వాటిని నేను అర్థం చేసుకున్నాను. ముఖ్యంగా గాంధీ మెడికల్ కాలేజ్/ఆసుపత్రిని నేను విజిట్ చేసాను, కొన్ని లోపాలు వున్న మాట నిజమే.. అవన్నీ రివ్యూ మీటింగ్ పెట్టి సెట్ చేయడం జరిగింది. విజయరామారావు గారు చెప్పినట్లుగా కొంచం పారిశుద్యం కొరవడిన మాట వాస్తవం, దానిని రివ్యూ మీటింగ్ పెట్టి సరిచేయడం జరిగింది. ఇంకా లిఫ్ట్‌లు కాని, క్లీనింగ్ కాని – ఇవన్నీ ఇప్పుడు సక్రమంగా పని చేస్తున్నాయి.

ఇక అవుట్ సోర్సింగ్ సిస్టమ్ అనేది ఎప్పటి నుంచో వస్తున్నది, ఈ ప్రభుత్వంలో మొదలు పెట్టింది కాదు. కాని దీనిని స్ట్రీమ్‌లైన్ చేసి ఎక్కడైతే జీతాలు సక్రమంగా ఇవ్వడం లేదో, ఇబ్బంది ఎక్కడ జరుగుతోందో చూసి, లోపాలను సరిచేసి, అందుకు కారకులైన వారిని తొలగించడం జరుగుతోంది. దీని గురించి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని, తప్పకుండా దీనిని సరియైన దారిలోకి తీసుకు వస్తామని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

## పలు నీటిపారుదల ప్రాజెక్టుల క్రింద నీటి కేటాయింపుల

ప్రశ్న నెం.64(7988)

సర్వశ్రీ టి.దేవేందర్ గౌడ్(మేడ్చెల్), నాగం జనార్ధన రెడ్డి(నాగర్‌కర్నూల్), పి.కేశవ్(ఉరవకొండ), ఎస్.మారుతి (చొప్పదండి), దేవినేని ఉమా మహేశ్వర రావు (నందిగామ), ఇ.దయాకర రావు (వర్ధన్నపేట) - గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

అ) రాష్ట్రంలో వివిధ సాగునీటి ప్రాజక్టుల క్రింద జలాలు, ఆయకట్టు ప్రాంతం కేటాయింపును పునఃసమీక్షిస్తూ, ఎం ఎస్ నెం 34 జి.ఒ.ను జారీ చేయడమయిందా ?

ఆ) అయితే, పైన పేర్కొన్న జి.ఒ. పరిధి క్రింద వచ్చే ప్రాజక్టులు, ప్రాంతాల వివరాలు ఏమిటి ?

ఇ) వివిధ జిల్లాలకు, వివిధ ప్రాజక్టుల క్రింద, వివిధ ప్రాంతాలు, ఆయకట్టులకు జలాల కేటాయింపు కోసం ఏదేని జల విధానంను ప్రభుత్వం రూపొందించిందా ?

**భారీ, మధ్య తరహా సాగునీటి శాఖా మంత్రి ( శ్రీ పొన్నాల లక్ష్మయ్య ):**

అ) లేదండీ.

ఆ) భారీ ఎత్తిపోతల సాగునీటి ప్రాజక్టులు అన్నింటి క్రింద అంతే కాక జి ఎన్ ఎస్ ఎస్ క్రింద మైక్రో సాగునీటి విధానాన్ని అమలు పరచడం కోసం 9-2-2007 తేదీ నాటి సాగునీరు ఆయకట్టు ప్రాంతాభివృద్ధి ( మేజర్ ఇరిగేషన్ - 10 ) శాఖ ఎం ఎస్ నెం 34లో మార్గదర్శక సూత్రాలను జారీ చేయడమైంది.

ఇ) లేదండీ, నీటి లభ్యత ఆధారంగా ప్రాజక్ట్‌కు ఆయకట్టును ఉద్దేశించడమవుతుంది.

ఉ.9.10

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమయిన ప్రశ్న. మాకు ప్రశ్నలు చాలా తక్కువగా ఉంటాయి. కాబట్టి కొంత మ్యాటర్ క్లబ్ చేస్తున్నాను. అదే డిపార్ట్‌మెంట్ కాబట్టి దయచేసి కొంత సమయం ఇవ్వాలని కోరుతున్నాను. (1) జీ.ఓ 34కి సంబంధించింది. (2) నీటి కేటాయింపులకు ఆయకట్టు నిర్ధారణగురించి ఈరెండూ అడిగాము. మంత్రిగారు ఇచ్చిన దానిలో సమాచారం లేదు. జీ.ఓ.34 మీద మొత్తం రాష్ట్రంలో ఒక ఆందోళన జరుగుతోంది. ప్రధానంగా లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద మొత్తం జీ.ఓ. నెం 34 క్రింద నూటికి నూరు శాతం మైక్రో ఇరిగేషన్ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్నది. ఒక ఆందోళన కలిగించే విధంగా ఉంది. ఇది పూర్తిగా ఒక క్లాస్‌రూమ్‌లో కూర్చుని థియరటికల్‌గా ఉన్నట్లు ఉందితప్ప ప్రాక్టికల్‌గా ఇందులో సమస్యలు, సాధ్యాసాధ్యాలను విశ్లేశించినట్లుగా లేదు. ఇది చాలా తొందరపాటు నిర్ణయం. ఒక ప్రాంతానికి తీరని అన్యాయం చేసే నిర్ణయం. తెలంగాణా ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఈ రోజు వస్తుందనేది

తమరికీ తెలియనిది కాదు. ఎస్.ఆర్.ఎస్.పి., జూరాల కొద్దిగా ఆయకట్టుతప్ప మిగతావి మేజర్ లిఫ్ట్ ద్వారా వస్తోంది. జీ.ఓ 34 వల్ల లిఫ్ట్ ద్వారా వచ్చే ప్రాంతాల్లో వీరు ఎవరూ ఫీల్డ్ ఛానల్స్ త్రవ్వకూడదని ఈపిసి., కాంట్రాక్టర్స్‌కి ఆదేశించింది. అది కరెక్ట్ కాదా, వాస్తవం కాదా? ఫీల్డ్ ఛానల్స్ వద్దు. డ్రిప్ ఇరిగేషన్‌కి కావలసిన ఛానల్స్ డిజైన్ చేయమని ఆర్డర్ ఇచ్చింది వాస్తవం అవునా, కాదా? ఇస్తే, ప్రతీ 10 లేక 15 ఎకరాలకు గుంతలు త్రవ్వుతారు, దానికి కావలసిన వాటిని కనెక్టివిటి వచ్చే మెయిన్ కెనాల్ అంతా కూడా ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ చేసిన తరువాత ఎవరు చూస్తారు? పెద్దగా అది మెన్షన్ చేయలేదు. ఆ తరువాత ఫీల్డ్‌లో ఉన్నవాటికి డెడికేటెడ్‌గా కరెంట్ లైన్స్ వేయాలి. ఆ విధంగా అన్నీ తీసుకుంటే, టోటల్‌గా ఇంతకుముందు చెప్పినట్లు థియరిటికల్‌గా చెప్పినట్లుంది. ప్రాక్టికల్‌గా లేదు. క్లాస్‌రూమ్‌లో కూర్చుని థియరీ చెప్పినట్లుంది. ప్రాక్టికల్‌గా లేదు. ఈ ప్రభుత్వం ఫంక్షనింగ్ ఈ విధంగా ఉంది. ప్రభుత్వం విషయాలను ఎంత సీరియస్‌గా తీసుకుంటుందో, ఫీల్డ్‌లో ఉన్న రియాలిటికి పొంతన లేకుండా ఉందో తెలియచేయడానికి ఇది ఒక నిదర్శనము. ఈ జీ.ఓ., ఒక నిదర్శనము. హోమ్ మినిస్టర్ ఒక లేఖ వ్రాశారు. పత్రికలలో చూశాము. సదరు లెటర్ కాపీని చూశాము. ముఖ్యమంత్రిగారు హుటాహుటిన తెల్లవారు మీటింగ్ పెట్టారని చూశాము. సవరణ దారా సవరిస్తున్నారని చూశాము. ప్రశ్నలో అటువంటి ప్రతిపాదనలు లేదని మంత్రిగారు చెబుతున్నారు. ఆ తరువాత కేటాయింపులు, ఆయకట్టు నిర్ధారణ చేయడంలో ఒక్కో ప్రాంతంలో దానికి తగ్గట్లు సాయిల్ కండీషన్స్ తీసుకోకుండా ప్రాంతాలవారీగా మొత్తం నిర్ధారణ చేస్తున్నారు. 15,000 ఎకరాలు అంటున్నారు. ఇంకొక దగ్గర 3,000, 4000 ఎకరాలకు ఒక టియంసి వస్తుందని అంటున్నారు. ఇదంతా మసి పూసి మారెడుకాయ చేసినట్లు, లక్షల ఎకరాలు చూపుతున్నా ఖచ్చితంగా జీ.ఓ.34ని రద్దు చేయాలి. ఇది తీరని అన్యాయం. పూర్తిగా అన్ ప్రాక్టికల్. ఈరోజు బావుల క్రింద, బోర్ల క్రింద ఇరిగేషన్ సక్సెస్‌ఫుల్ చేయండి. ఒక్కసారి మాడల్ చెబుతాము. ఎక్కడయినా ఫలితాలు వచ్చాయా?పెద్ద ఎత్తున నూటికి నూరు శాతం ప్రపంచంలో ఎక్కడయినా, సక్సెస్‌ఫుల్ చేశారా? ఇవన్నీ పరిగణనలో తీసుకోకుండా, ఆయకట్టు చూపించడానికి ఇన్ని లక్షల ఎకరాలకు ప్రాజెక్టులు చేశామని చెప్పడానికి చేసే ప్రయత్నం తప్ప మరొకటి కాదు. మొత్తం మ్యానుఫాక్చరర్స్‌కి మిగతా వారికి కమీషన్ ఇచ్చేసి ఈఅధికారులంతా దళారీ వ్యవస్థను పోషించడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప రైతులకు ఏ మాత్రమూ మంచి జరగడం లేదు. హార్టీ కల్చర్ గురించి చెబుతున్నారు. మంత్రిగారికి తమ ద్వారా ఒక ప్రశ్న వేస్తున్నాము. ఎస్ఆర్ఎస్‌పి క్రింద ఆరుతడి పంటలు వేయాలని అన్నారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద పంట సాధ్యం కావడం లేదు. ఇరిగేషన్ సిస్టంలో ఫీల్డ్ ఛానల్స్ ద్వారా డ్రిప్ ఇరిగేషన్‌లో ఎలా పెడతారు? నా వద్ద 15 సంవత్సరాల నుండి ఈ డ్రిప్ ఇరిగేషన్‌ని 15 ఎకరాల్లో పెట్టాము. అక్కడ 20, 25 సంవత్సరాల నుండి ద్రాక్ష పండిస్తున్నాము. అక్కడి బావుల,బోర్ల క్రింద ఉన్న డ్రిప్ ఇరిగేషన్‌కి ఎంతో కష్టమవుతోంది. మెయిన్‌టెనెన్స్ సమస్య ఉంది. అయినాకూడా అది పూర్తిగా పనికి రాదని అనడం లేదు. కాకపోతే, దీని క్రింద సాధ్యం కాదు. వారుచెప్పిన కండీషన్స్ అన్నీ కూడా కాగితం మీద పరిమితం అవుతాయి. ఎకరానికి రు.50,000, ఇక్కడ అయితే రు.15,000 అంటున్నారు. కనీసం బావి త్రవ్వడానికి వరలు వేయాలి. వేయకపోతే నిలబడదు. సిమెంట్ పోయాలి. పోయకపోతే అవి నిలబడవు.మొత్తానికి అన్‌ప్రాక్టికల్. జీ.ఓ., మొత్తం అన్‌ప్రాక్టికల్. కాబట్టి జీ.ఓ.34 రద్దు చేయాలి. ఆయకట్టు నిర్ధారణలో పక్షపాత ధోరణితో ప్రాంతీయ వివక్షతతో పని చేస్తున్నారు. వివరాలు చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు ఎన్నో సందర్భాల్లో చెప్పారు. నీటి విధానం, కేటాయింపులుప్రాంతాలవారీగా ఇస్తామన్నారు. అది సరిగ్గా ఇవ్వలేదు. కాబట్టి అన్నింటికీ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః క్వశ్చన్ అవర్‌ని షార్ట్ డిస్కషన్ క్రింద, డిబేట్ క్రింద చేయడానికి వీలు లేదు. Let the Government say its version. ఈ మెయిన్ ప్రశ్నకు సంబంధం ఉన్న ఉప ప్రశ్నకు రండి. సమాధానం ఉంటుంది.

( అంతరాయం )

దేవేందర్‌గౌడ్‌గారు వివరంగా అడిగారు. మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి. ఆ తరువాత ఉప ప్రశ్న కావాలంటే అడగండి.

( గౌరవ టి.ఆర్.ఎస్.పార్టీ నుండి అభ్యంతరాలు )

గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానం ఇస్తారు. తరువాత ఫర్‌దర్ సప్లిమెంటరీ కావాలంటే మీకు సమయం ఇస్తాను.

( అంతరాయం )

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, మీరంటే గౌరవం ఉంది. నా మాట విన్న తరువాత వారు మాట్లాడితే చెబుతాను. ఈ రోజే కాదు. ఏ రోజయినా, ఎప్పుడయినా సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః అందరికీ సభాపతి అంటే గౌరవమే. సభాపతి చెప్పింది ఒక 10 శాతం అయినా వినండి. అందరూ మీ మీద గౌరవం ఉంది అధ్యక్షాఅనే అంటారు....

( అంతరాయం )

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః కాదనడం లేదు అధ్యక్షా. ప్రశ్నలకు ' ప్రశ్నా సమయం'లో సమాధానం చెప్పడం భావ్యం. ప్రశ్నకు సమాధానం చెప్పకపోతే అనాలి. ప్రశ్నలనూ, సమాధానాలనూ రెండూ కలిపి చర్చిస్తే, మంచిది కాదు. నేను ఒక్కటే అడగదలచాను. ఇప్పుడు గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడ్‌గారు ప్రశ్నలు అడిగినట్లుందా, ఆరోపణలు చేసినట్లు ఉందా? తెలియకపోతే, ప్రశ్నలకు సమాధానాలు చెప్పడానికి తయారుగా ఉన్నాను. వారిలా ఆరోపణలు చేస్తూ ఉంటే, నేను పూర్తి సమాధానం సభకు ఇవ్వకపోతే, ప్రజలకు అన్యాయం చేసినవాడనుఅవుతాను. ఆరోపణలు మాత్రమే ప్రజలలో వెళతాయి. ఆ పాయింట్ తమ దృష్టికి తేవడానికి ఒక్క నిమిషం సమయాన్ని తీసుకున్నాను. వేరే ఉద్ధేశ్యం లేదు. కానీ నాకు సమయం మాత్రం ఇవ్వాలి.
ఉ.9.20

జి.ఓ. నెం.34 గురించి ప్రస్తావిస్తూ, వంద శాతం మైక్రో ఇరిగేషన్ చేపట్టాలనే అంశం ఉందని అన్నారు. జి.ఓ.34, తేదీ 9.2.2007న విడుదల చేయడం జరిగింది. దీంట్లో మూడు, నాలుగు అంశాలు చెపుతాను. ఈ జీ.ఓ. గురించి ఇక్కడ చెప్పడానికి నాకు ఎక్కువ సమయం ఇవ్వాలి. It is true that the instructions were given providing micro irrigation facilities under major lift irrigation projects and also under GNSS so as to bring more extent of land under irrigation. ఇది గ్రావిటీకి సంబంధించిన ప్రాజెక్టు. మైక్రో ఇరిగేషన్ ఫెసిలిటీలు తీసుకోవాలన్న ఐడియా మ్యాండేటరీగా ఉంటే బాగుంటుందని ఈ సెన్‌టెన్స్ ఉంది. If you go to the next para - micro irrigation dual proposing 15000 acres just for one TMC of water అనే మాట ప్రస్తావించబడింది. మూడవ అంశం, ఇది పెద్దఎత్తున తీసుకొనే సూక్ష్మసేద్యం క్రింద, మైక్రో ఇరిగేషన్, ఎ.ఎమ్.ఆర్. ప్రాజెక్టులో తీసుకోవాలని అంశం పొందుపరిచాము. పైలెట్ ప్రాజెక్టు తీసుకోవడం అంటే, మొత్తం ప్రాజెక్టులు తీసుకొనే ముందు, పైలెట్ ప్రాజెక్టుని పూర్తిగా అమలు చేసిన తరువాత, దాంట్లో

వచ్చే కష్టనష్టాలను తీసుకోవడానికి చేపట్టిన అంశంగా గుర్తు చేస్తున్నాను. దీని అమలుకి సంబంధించిన విషయంలో Item No. 4 C Farmrs' Associations will be formed for effective implementation of the project at APIMP ఇది నెం. 1 అంశం. 4 D Awareness should be reated in the minds of the farmers through different groups for better understanding of the micro irrigation system. మూడవ అంశం ఈ పేరాలో exposure visits and training programmes should be organised and better installation of micro irrigation systems in the fields ఇది మూడవ అంశం. నాల్గవ అంశం Training and capacity building programmes should be organised. ఇది రైతులకు సంబంధించిన విషయంలో, రైతులకు అవేర్‌నెస్ క్రియేట్ చేసే విషయంలో, రైతు మిత్ర గ్రూప్స్‌ని ఏర్పాటు చేయడంలో ఎక్స్‌పోజర్ విషయం, ట్రైనింగ్‌లు, పైలెట్ ప్రాజెక్టుల పై , మైక్రో ఇరిగేషన్ చేసే ముందు చేయాల్సిన అంశాలు పొందు పరచబడి ఉంది. నాల్గవ అంశం it was also proposed to be taken up two lakh acres for khariff in the year 2007 under micro irrigation project and approximately Rs. 300 crores are required. ఇది 5 వ అంశం. ఈ ప్రాసెస్‌లో తీసుకొన్న దాంట్లో, రాష్ట్రంలో, మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో సూక్ష్మ సేద్యం తీసుకొనే సందర్భంలో, మొట్ట మొదట ఎ. ఎమ్.ఆర్. మీద ఒక పైలెట్ ప్రాజెక్టు రైతులకు శిక్షణ, రైతుల్లో అవేర్‌నెస్ క్రియేట్ చేయడానికి, రైతు మిత్ర గ్రూపులను తయారు చేయడానికి, వారి సమ్మతి మేరకే వీలైనంత వరకు ఈ సంవత్సరమే ఎ.ఎమ్. ఆర్.పి.లో రెండు లక్షల ఎకరాలకు చేస్తే బాగుంటుందనే ఆలోచన పెట్టుకొన్నాము.

శ్రీమతి ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి :- తెలంగాణానే మీకు ప్రయోగశాల.

(అంతరాయం)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- ఈ విషయంలో ఇప్పటికే కౌన్సిల్‌లో స్టేట్‌మెంట్ ఇచ్చే నిమిత్తం ఛైర్మన్ గారు ఒప్పుకొన్నారు. నిన్న అక్కడ చర్చ రావడానికిఆస్కారం లేకుండా పోయింది. ఈ రోజు రావచ్చు. పూర్తి వివరాలు నేను ఇక్కడ చెప్పడానికి మీరు అవకాశం ఇస్తే చెపుతాను. లేకపోతే, దీనికి చర్చ ద్వారా సమయం ఇస్తే మరింత సమాధానం ఇస్తాను. చర్చలో ప్రతి ఒక్క సభ్యుని అనుమానాలకు, ఆరోపణలకు, సందేహాలకు తప్పక సమాధానం ఇస్తాను. ఈ విధంగా అడ్డు పడడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. జీ.ఓ.లోని చివరి విషయం పరిశీలిస్తే, ఇప్పుడు లేవనెత్తిన చాలా అంశాలకు సమాధానం తెలియజేస్తుంది. అందుకే ఈ జి.ఓ.లో పొందుపరచడం జరిగింది. 4 all the concerned engineers and EPC contractors are instructed not to take up the field channels. ఎక్కడెక్కడైతే సూక్ష్మ సేద్యం చేపట్ట బడుతుందో, ఎక్కడెక్కడైతే సంప్‌ల ద్వారా సూక్ష్మ సేద్యం అమలు చేస్తారో అక్కడ మాత్రమే ఈ జి.ఓ. ద్వారా ఫీల్డ్ ఛానల్ పద్ధతి ఉంది. మొట్టమొదటగా 5400 ఎకరాలకు సంబంధించిన పైలెట్ ప్రాజెక్టు ఇది. పైలెట్ ప్రాజెక్టు అని జి.ఓ.లో చాలా స్పష్టంగా ఉంది. ఇది సక్సెస్ అయ్యాక, ఎ.ఎమ్.ఆర్.పి.లో రెండు లక్షల ఎకరాలు చేయాలని లక్ష్యాన్ని పెట్టుకొన్నాము. ఈ పైలెట్ ప్రాజెక్టు విషయంలో చర్చలు జరుగుతున్నాయి..

(అంతరాయం)

ఆ సమాధానం చెపుతాను. గౌరవ సభ్యులు ఇది పీరియాడికల్‌గా ఉందని అన్నారు. నన్ను సమాధానం ఇవ్వమంటే ఇస్తాను. ప్రశ్నల ద్వారా ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తే బాగుండదు. థియరిటికల్‌గా ఉందని అన్నారు.

MR.SPEAKER : Let the Minister's reply be over.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- జి.ఓ. చదివి వినిపించాను. నాలుగు అంశాలు చెప్పాను. నా దగ్గర ఒక రిపోర్టు ఉంది. అది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా టాస్క్‌ఫోర్స్ వారు ఏర్పాటు చేసి, దేశంలో సూక్ష్మ సేద్యం గురించి అధ్యయనం చేసి, ఒక రిపోర్టు ఇచ్చి, దేశంలో నీటి వనరులు కాపాడుతూ, లభ్యంగా ఉన్న నీటిని వాడుకోవడమే కాకుండా, ఉత్పత్తిని పెంచడానికి.... ఇది మా ప్రభుత్వం చేసింది కాదు, గత ప్రభుత్వం, వారి కాలంలోనే ఏర్పాటు చేసిన టాస్క్‌ఫోర్సు రిపోర్టు ఇది. దీనికి కన్వీనర్‌గా ఉన్నది చంద్రబాబునాయుడు. ప్రశ్న అడిగిన చంద్రబాబునాయుడు గారే అని తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

టాస్క్‌ఫోర్సు ఒక సంవత్సర కాలంలో పూర్తి అధ్యయనం చేసి, దేశానికి ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన రిపోర్టు. ఈ రిపోర్టులో ఏమి ఉందో అది మీకు పంపిస్తాను. గౌరవ సభ్యులకు పంపించండి. నాకు అభ్యంతరం లేదు. ఎ.ఎమ్.ఆర్. పైలెట్ ప్రాజెక్టు తీసుకోవాల్సిన నిర్ణయం మేము చేశామని మీరు ఆరోపణ చేస్తారా. 2003వ సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం, ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి గారు చంద్రబాబునాయుడు, అప్పటి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయం ఎ.ఎమ్.ఆర్. పైలెట్ ప్రాజెక్టు కావాలని ఆసియా నుండి ఈ స్ప్రింక్లర్ సిస్టమ్ చేశారు.

శ్రీ నాయని నర్సింహారెడ్డి(ముషీరాబాదు) :- చంద్రబాబునాయుడు గారుచేసినా, మీరెందుకు యింప్లిమెంట్ చేస్తున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- ప్రశ్న అడిగింది మీరు కాదు. ప్రశ్న అడిగింది తెలుగుదేశం పార్టీ గౌరవ ఉప నాయకుడు అందుకు చెపుతున్నాను.

ఉ.9.30

ఏదో ప్రాంతానికి అన్యాయం చేస్తున్నామనే మాటలు మాట్లాడుతున్నారు. ఇదెక్కడి అన్యాయం అధ్యక్షా? మొదలు పెట్టింది వాళ్లు, టాస్క్ ఫోర్సుకు సూచనలు ఇచ్చింది వారు.. మేమేదో ఆ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నాం అన్నారు. ఒక పైలెట్ ప్రాజెక్టు మొదలు పెడితే ఇంత రాద్ధాంతం చేస్తున్నారు. ఇది క్లాసు రూం లో కూర్చుని థియరిటికల్‌గా చేసినట్లు మాట్లాడుతున్నారు. చాలా సంతోషం, ఏదైనా థియరీ ప్రాక్టికల్‌గా వచ్చే విధానమే. ఆ విషయం వారికి తెలుసు. ఆ థియరీ విధానాన్ని నేను మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ టాస్క్‌ఫోర్స్ రిపోర్టు ఏదైతే ఉందో అది ఒక ప్రాంతానికి అన్యాయం చేయడం లేదు. ఈ జీవోలో అన్ని లిఫ్ట్ ఇరిగేషన్సు కింద ఎక్కడెక్కడైతే ఎక్కువ పెట్టుబడి పెట్టి తీసుకు రావడం జరిగిందో , కేటాయించిన దాని గురించి మాట్లాడారు.

నీటి కేటాయింపుల విషయంలో ఎక్క..డా పొరపాటు జరగలేదు. గతంలో ప్రాజెక్టుల కోసం నిర్దేశించిన ప్రాజెక్టు రిపోర్టుల ఆధారంగా నీటి కేటాయింపులు ఎంత కావాలని అనుకున్నామో, ఆ నీటిని మాత్రమే ఈ ప్రాజెక్టులో వాడుకోవడానికి ఉపయోగించాము. నీటి కేటాయింపులు తగ్గించామనే మాట వాస్తవం కాదు. ఈ విధంగా ఏదో ఎంతో అన్యాయం జరుగుతున్నదని ప్రచారం చేయడం అన్యాయం అధ్యక్షా. ఎక్కడా లేని నీటి గురించి వారు మాట్లాడుతున్నారు. దురదృష్టం ఏమంటే, గత 3 సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో ఎపిఎమ్

కింద 6 లక్షల 25 వేల ఎకరాలకు ఈ దేశంలోనే అత్యంత ఎక్కువ భాగాన్ని మైక్రో ఇరిగేషన్ కిందకు తీసుకు రావడం జరిగిందన్న మాట వారు మరచిపోతున్నారు. ఆ విషయాలను వారు తెలుసుకోకుండా ప్రశ్నలు వేస్తున్నారు. ఈ 3 సంవత్సరాలలో దేశంలో 42 లక్షల ఎకరాల భూమిలో ఈ పథకం తీసుకోవడం జరిగింది.

అదే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ విషయంపై దృష్టిని సారించి, నిధులు ఇచ్చి దానిని ప్రోత్సహించే కార్యక్రమం జరుపుతున్న నేపథ్యంలో , రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడా కూడా కేటాయింపుల విషయంలో గానీ, లేదా అమలు విషయంలో గానీ రైతులను దృష్టిలో పెట్టుకుని రైతుల సమ్మతి మేరకే చేస్తున్నది తప్ప మరొకటి కాదు. రైతులకు శిక్షణ ఇచ్చిన తర్వాతనే పైలట్ ప్రాజెక్టును తీసుకు రావలసిన అవసరర ఉందనే విషయాన్ని గుర్తించి ఈ జీవోను తీసుకురావడం జరిగింది. ఏదో ఓ ప్రాంతానికి అన్యాయం చేసి, ఇంకో ప్రాంతానికి పెద్ద పీట వేయడం కానీ ఈ ప్రభుత్వంలో లేనే లేదని తెలియజేస్తున్నాను. ఈ విషయాన్ని సభ్యులు అర్థం చేసుకో వలసిన అవసరం ఉంది.

దేవాదుల ప్రాజెక్టు విషయంలో గత ప్రభుత్వ కాలంలో పునాది రాళ్లకు ప్రాజెక్టు రిపోర్టు ఇస్తే వారు దానికి ఎంత ఖర్చు పెట్టారు? ఒక టిఎమ్‌సి నీటికి 23 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నామని ప్రాజెక్టు రిపోర్టు తయారు చేసి పునాదులు వేసి, టెండర్సు పేశారు. ఆ పథకానికి ఒక టిఎమ్‌సి నీటికి 23 వేల ఎకరాల భూమికి నీరు ఇవ్వడం సాధ్యం అవుతుందని ఎవరనుకుంటారు? అది ఎవరివల్లా సాధ్యం కాదు. అది పొరపాటని గ్రహించి , దానిని సవరించివలసిన బాధ్యత మాకుంది అన్న అభిప్రాయంతో మము ఉన్నాము. ఎవరిని మభ్య పెట్టడానికి కాదు దానిని సంస్కరించాలనే మేం ప్రయత్నం చేశాము. సమీక్ష చేశాము. సంస్కరించాము, సవరణ చేశాము.

రాష్ట్రంలోని ఎత్తిపోతల పథకాలు, మెట్ట ప్రాంతాలు, భూగర్భ జలాలు , తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతాలలో, కరువు ఉన్న ప్రాంతాలలో ఈ పథకాల ద్వారా ఎక్కువ సేద్యం చేయడానికి, ఎక్కువ మంది జనాలకు మంచి నీరు ఇవ్వడానికి మేము ఈ పథకాలను సవరించాము తప్ప మరొకటి కాదు. రైతులను దృష్టిలో పెట్టుకుని , రైతు ప్రయోజనాలను కాపాడే విధంగా అధిక ఉత్పత్తి సాధించేందుకు తగు విధంగా ప్రయత్నించాము. నీటి వనరులను సద్వినియోగం చేసుకోవడానికి కష్టపడి ఈ ప్రణాళికను చేయడం జరిగింది. దానిని అభాసుపాలు చేయకండి. ఇందులోని సాధ్యాసాధ్యాలను పరిశీలించి, విచారించి కష్టాలను తీర్చే విధంగా రైతుల కోసం, ఈ కార్యక్రమం చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమ ద్వారా సభ్యుల దృష్టికి తెస్తున్నాను.

సభ్యులు కొందరు ఎస్ఆర్ఎస్‌పి గురించి మాట్లాడారు. నాకు సమయం ఇస్తే తప్పనిసరిగా దాని గురించి వివరణ ఇస్తాను. ఈ ప్రశ్నకే కాదు, ఏ ప్రశ్నకైనా నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను.

MR.SPEAKER: I will come to you. Janardhana Reddy Garu, yes, definitely it is your question.

(INTERRUPTIONS)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా!

మిస్టర్ స్పీకర్ : నర్సింహయ్య గారూ మీరు కూర్చోండి. All of you please sit down. After you sit, you will be asked .........: Ample opportunities will be given to the Hon'ble Members. But kindly keep in view that the first supplementary itself queried the Government on many issues. To the extent possible, the Government has replied to that. అంతేగాని మరొకటి కాదు. After that, if there is anything specific అడగండి చెబుతాము. if there is anything specific, you please ask. Again, do not convert it into speeches.

డా. ఎన్. జనార్ధన రెడ్డి : సార్, ఇక్కడ జీవోలో ఆయన మార్పులు అంటూ పైలట్ ప్రాజెక్టు కింద చెబుతున్నారు. జీవోలో The Hon'ble Chief Minister during the review meeting held on 25-7-2006 and on 8-12-2006 desired to issue certain instructions for providing micro irrigation under major lift irrigation projects and also under GNSS so that more extent of land can be brought under irrigation.

The Government after careful consideration hereby issue the following guidelines on micro irrigation system under major lift irrigation projects and also under GNSS so that more extent of land can be brought under irrigation.

New major lift irrigation projects under all major lift irrigation projects,100% ayacut is to be proposed for micro irrigation duly proposing 15,000 Ac. for more tmc of water. The canal systems are to be designed to suit the micro irrigation.

If the channels and feeder channels సార్, ఇప్పుడు మంత్రి గారు వారు చెప్పిన మాటలను వాపస్ తీసుకోవాలని తమ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. రెండవ విషయం మంత్రి గారిని సూటిగా అడుగుతున్నాను. ఇపిసి కింద టెండర్సు పిలిచారా? అత్యంత ముఖ్యమైన పార్ట్ ఫీల్డ్ ఛానెల్సు కాదు, ఫీడర్ ఛానెల్సు. వాటిని కాంట్రాక్టర్సు మనుషులను పెట్టి ఫీడర్ ఛానెల్సును చేయించాలి. అందులో నష్టం వస్తుంది. మనుషులతో పని చేయిస్తున్నారు. కాంట్రాక్టర్సు కుమ్మక్కై అక్కడ పని చేయిస్తున్నారు. దేనికైనా విధి విధానం ఉండాలి. ఫీల్డు ఛానెల్సు తీసి వేసి ఎంత శాతం కట్టిస్తున్నారు? అది ఏ విధంగా సాధ్యం? మరో విషయం ఈ ప్రభుత్వం చెప్పాలి . రైతులకు మీరు ఎలక్ట్రిసిటీ 7 గంటలు ఇస్తామని చెప్పారు. ఇచ్చారా? 5 గంటలు కూడా ఇవ్వడం లేదు. మొత్తం చేలు ఎండిపోతున్నాయి. మొత్తం లిఫ్ట్ ఇరిగేషన్‌కు కావలసిన కరెంటు ఎంత? ఈ ప్రాజెక్టుకు కావలసిన కరెంటు ఎంత? దీనికి ఈ రోజు మైక్రో సిస్టం పెట్టి ఒకొక్క 10 ఎకరాలకు మోటార్స్ పెట్టి, స్ప్రింక్లర్స్‌కు, డ్రిప్ కు కరెంటు స్పెషలైజ్ చేసి కరెంటు ప్రత్యేకంగా ఇవ్వాల్సి ఉంది. దానికి కావలసిన కరెంటు ఎంత? ఈ 3 సంవత్సరాల లో ఉత్పత్తి ఎంత పెంచారు? ఎన్ని మెగావాట్సు ఉత్పత్తి పెంచారు. దానికి గాను ఏమైనా ప్లాన్ ఉందా?

MR.SPEAKER: He said, it is a pilot project.

(INTERRUPTIONS)

My intervention is only to facilitate you to put the question. On the main question Mr.Devender Goud Beyond that if there is anything, the Hon'ble Minister has said that this is a pilot project being taken up. On that basis, you please come to the point. Let us not generalize the whole thing and convert it into a Debate.

ఉ.9.40

డా.ఎన్.జనార్థన రెడ్డిః సార్ ఇప్పుడు మంత్రి గారు ఏదైతే చెప్పారో ఆ ఫీల్డ్ ఛానల్స్‌కు సంబంధించి కాంట్రాక్టర్ దగ్గర నుండి మొత్తం కట్ చేస్తారా? ఎందుకంటే ఈ మైక్రో ఇరిగేషన్ సేద్యానికి సంబంధించి గతంలో ఫెయిల్యూర్ అయ్యారు. దాని వల్ల ఒక్క ఎకరా కూడా పండని పరిస్థితి వస్తుంది. దాని కోసం పెట్టే ఎలక్ట్రిసిటీ ఛార్జెస్ ఎవరు కడతారు?

మిస్టర్ స్పీకర్ః మీరు అడిగిందే అడుగుతున్నారు. ఎంత ఉత్పత్తి చేశారు ఇంతవరకు అని నాలుగు సార్లు అడిగారు. Now let us leave it here . మీరు అడిగే ప్రశ్నలు రిపీట్ కాకుండా అడగండి. అడిగిన ప్రశ్నలే అడగాలని మీ ఉద్దేశం లాగా వుంది. ఇది అల్లరి చేయాలన్న ఉద్దేశం తప్ప మరొకటి కాదు. నేను మొదలేచెప్పాను. పది గంటలకు క్వశ్చనవర్ క్లోజ్ చేస్తానని చెప్పాను. The entire intervention is మీరు అడిగిందే అడగటం వల్ల లేట్ అవుతోంది. I have already stated. At 10.00 a.m., we have to close the question hour. I said we will close it at 10.00 a.m. రిపిటీషన్ లేకుండా ప్రశ్నలు అడగమని చెబుతున్నాను.

డా.ఎన్.జనార్థన రెడ్డిః సార్, నెక్స్ట్…….. జానారెడ్డి గారు ఉత్తరంలో ఏమి రాశారు? జానా రెడ్డి గారు రాసిన కంటెంట్స్ ఏమిటి? జానారెడ్డి గారు రాసిన లెటర్‌ను సభ ముందుంచుతారా? ఇక ఈ మైక్రో ఇరిగేషన్ చేపడుతున్న ప్రాంతంలో పొన్నాల గారిని వెళ్లి రైతులతో మాట్లాడమని చెప్పండి. ఆ రైతులే తేల్చుకుంటారు పొన్నాల సంగతి.

(INTERRUPTIONS)

MR.SPEAKER: On behalf of the TRS Party Nagesh Garu, anything specific.

డా. కె.నగేష్(ఆలేర్)ః సార్, నేను ఆ జీవోలోని విషయాల గురించే స్పెసిఫిక్‌గా అడుగుతాను. ఈ జీవోను రద్దు చేయాలని వాయిదా తీర్మానం ఇచ్చి మేం సస్పెండ్‌కూడా అయ్యాము. అయినా దాని గురించి మాకు సరియైన సమాధానం రాలేదు. కాబట్టి మీరు మాకు ఎక్కువ సమయం ఇవ్వాలి. ఈ జీవోని రెవ్యూ చేయకుండా ఇష్యూ చేశారని అంటే లేదని చెప్పారు. రాష్ట్రంలో ఆయకట్టు ఏమీలేదని చెప్పడం తప్పు. ఇదే తేదీన అంటే జూలై 25, 2006వ సంవత్సరంలో మరియు 8వ తేది డిసెంబర్, 2006న ముఖ్యమంత్రి గారి సమక్షంలో రెవ్యూ మీటింగ్ పెట్టి పోతిరెడ్డిపాడు, పోలవరం ప్రాజెక్టుల ఆయకట్టును ఏవిధంగా ఉపయోగించుకోవాలని డిస్కస్ చేసుకొని ఈ జీవోని రిలీజ్ చేశారు. కాని లేదని మంత్రి గారు సమాధానమిచ్చారు. ఆ విధంగా తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారుల మీద ఏమి యాక్షన్ తీసుకుంటారు? రెండవది చాలా వాటికి హండ్రెడ్ పర్సెంట్ మైక్రో ఇరిగేషన్ అని ఇచ్చారు. ఎ.ఎం.ఆర్‌పిని రిపోర్ట్ రాకముందే పైలట్ ప్రాజెక్టు గా టేకప్ చేయాలని ఏ రకంగా నిర్ణయం తీసుకున్నారు? ఆ విధంగా చేయడంలో తప్పు వుందని మా కేసీఆర్‌గారు నిరాహార దీక్షలో కూర్చున్నప్పుడు ఆయనను మీ ముక్కు పొడవుగా వుందని హేళనగా మాట్లాడారు. ముఖ్యమంత్రి గారు నల్గొండ వచ్చినప్పుడు ఈ ఫీల్డ్ ఛానల్స్ త్రవ్వమని చెప్పారు. దాని వల్ల రైతులకు ఏమి చేయాలో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడింది. అసలు ముఖ్యమంత్రి గారు రెవ్యూ మీటింగ్ రోజున ఏ రిపోర్ట్స్‌ను బట్టి రెవ్యూ చేశారు? రెవ్యూ చేసినప్పుడు లోకల్ స్టేటస్‌ను మీరు తీసుకున్నారా లేకపోతే నేషనల్ కాని ఇంటర్నేషనల్ కాని వాటర్ స్టాండర్డ్ పాలసీని మీరు పరిగణనలోకి తీసుకున్నారా? 2002 మరియు 2006 నేషనల్ వాటర్ స్టాండర్డ్ పాలసీలో వాళ్లేమిచ్చారంటే

This sprinkler and drip irrigation system of the irrigation should be adopted wherever feasible. ఆ విధంగా ఫీజిబిలిటి వుంటేనే తీసుకోవాలని వుంది. అదే పుస్తకంలో ఇంకొక చోట New techniques like drip and sprinkler may be promoted wherever feasible. ఆ విధంగా మీరు ఫీజిబిలిటీని తీసుకోగలిగారా? మీరు ఫీజిబిలిటి తీసుకున్న దాఖలాలున్నాయా? క్రిష్ణా డెల్టా లేక గోదావరి డెల్టా లేకపోతే తెలుగుగంగ ఆయకట్టు ప్రాంతంలో కాని ఎక్కడైనా తీసుకున్నారా? నిజానికి డ్రిప్ ఇరిగేషన్ ఎక్కడ అమలు చేయాలనేది, ఎక్కడ అమలు చేస్తే సక్సెస్ అవుతుందనేది రిపోర్ట్స్ తీసుకోవాల్సిన అవసరమున్నది. అసలు దీనిని శాండ్ ఏరియాలో ముందుగా తీసుకోవాల్సిన అవసరమున్నది. అందువల్ల సముద్ర తీర ప్రాంతమైన కోస్టల్ ఏరియాస్‌లో ముందుగా తీసుకోవాలి కాని గుట్ట ప్రాంతమైన తెలంగాణాలో మీరు ఏ విధంగా ఫీజిబిలిటి రిపోర్ట్ తీసుకున్నారు? ఐయాం ఫైండింగ్ ఫాల్ట్ విత్ ది .........(మైక్‌కట్ అయింది)

(INTERRUPTIONS)

Yes, Nomula Narasimhaiah Garu, I will come to you. One minute. What is this? Why you are screaming like that? సప్లిమెంటరీస్ అడుగుతున్నారా లేక చర్చ చేస్తున్నారా? ఒక్కొక్కరు అన్నన్ని ప్రశ్నలు వేస్తున్నారు. వాటికి మళ్లీ సమాధానం కావాలంటారు. The Minister has to reply also. ఒక్కొక్కరు ఇన్నిన్ని ప్రశ్నలు వేస్తే మినిస్టర్ గారు ఎట్లా సమాధానం చెబుతారు? How is it possible? ఒకేసారి ఇన్ని ప్రశ్నలు, ఉప ప్రశ్నలు వేస్తే ఆయన చెప్పలేకపోతే మళ్లీ సమాధానం రాలేదని మీరే అంటారు. Let the Minister reply. If need be further, we will look into it. Nomula Narasimhaiah Garu, you also have to understand. You should understand, after all, is it humanly possible, if each person puts in 10 supplementaries? How do you get the reply? How is it possible? ఇలా అందరూ ఒకేసారి అడిగేందుకు ప్రయత్నం చేస్తే ఎలా? Vijaya Rama Rao Garu, let the Minister reply. మినిస్టర్‌గారి రిప్లై వచ్చిన తరువాత అడగండి. if there is anything further, you can ask. There are Floor Leaders who want to speak. Let the Floor Leaders put in their supplementaries. సప్లిమెంటరీస్‌లో అడగండి.

(INTERRUPTIONS FROM DR.K. NAGESH)

Nagesh Garu, do not exhaust yourself totally. Let the Minister reply. If you are not satisfied, you will be permitted again. Otherwise, you won't be. It should be possible even for the Minister to reply. Yes, Nomula Narasimhaiah Garu.

(INTERRUPTIONS FROM DR.K.NAGESH CONTINUED)

Nagesh Garu, will you please listen to what I have to say? Vijaya Rama Rao Garu, you are a Senior Member. What I am only trying to say is Nagesh Garu, Let the Minister reply. దయచేసి కూర్చోండి.That is enough. It is not a good practice. దయచేసి కూర్చోండి. We will end it here.

డా. కె.నగేష్: స్పీకర్ సర్, ............. థాంక్యూ సర్ ....... ఆన్సర్ సి లో నీటి లభ్యత ఆధారంగా ప్రాజెక్టుకు ఆయకట్టు ఉద్దేశించడమవుతుంది అన్నారు. ఈ ఎ.ఎమ్.ఆర్.పి విషయంలో తెలంగాణాలో రెండు జీవనదులు ప్రవహిస్తున్నాయి. వాటి నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతున్నవి కాబట్టి వాటి నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకొని డ్రిప్ ఇరిగేషన్ కాని లిఫ్ట్ ఇరిగేషన్ కాని ఏవిధంగా చేపడతారు?

If that is the case, O.K. fine. Then, you continue. At 10.00 a.m., I will close the question hour.

ఉ. 9.50

ఇది తప్పుడు జీ.ఓ., ప్రభుత్వం ఇచ్చిన నివేదిక తప్పు కాబట్టి , ముఖ్యమంత్రిగారిని అధికారులు తప్పుదారి పట్టిస్తున్నారా లేక మంత్రిగారు తప్పుదారి పట్టిస్తున్నారా అనేది నాకు అర్థం కావడం లేదు. ఫండమెంటల్‌గా జీఓలో తప్పులున్నాయి కాబట్టి ఈ జీఓ ను రద్దు చేయాలని కోరుతున్నాను. పదివేల ఎకరాలకు ఒక టిఎంసి నీటిని ఇచ్చిన జీఓలున్నాయి. ఇప్పుడు పదిహేను వేల ఎకరాలకు ఇచ్చారు కాబట్టి, ఇప్పుడు ఫీల్డ్ ఛానల్స్ ఆపేశారు కాబట్టి, తెలంగాణా జిల్లాలలో ఎత్తిపోతలని చెప్పి దాదాపు 30 నుంచి 50 టిఎంసి ల జల దోపిడీ జరిగే అవకాశం వుంది . తెలంగాణా విద్యార్థులు, తెలంగాణా మేధావులు, తెలంగాణా విద్యావేత్తలు అందరూ కూడా ఒకటే ఘోషిస్తున్నారు, ఈ కృష్ణా జలాలను పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు తీసుకెళ్లడం కోసం, గోదావరి నదీ జలాలను దుమ్ముగూడెం ద్వారా కృష్ణా డెల్టాకు తీసుకపోవడానికి కుట్రలు పన్నుతున్నారని .

(అంతరాయం)

సార్, ఇది మా ఆవేదన, తరతరాల ఆవేదన, ఒక్కరోజుది కాదు సార్ ఇది. ఈ జల దోపిడీకి, ఈ జలయజ్ఞంలో మాకు ఇచ్చే 50 లక్షల ఎకరాలకు ........

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్‌గారూ, ఈ క్వశ్చన్‌కు సంబంధం వున్న అన్ని ఉపప్రశ్నలకు డైరెక్ట్‌గా మీరు సమాధానం చెప్పండి. మీరు వేరే అంశాలకు సమాధానం ఇచ్చి, మళ్లీ వాళ్లు దానిపై మాట్లాడతామంటూ దీన్ని ఫర్‌దర్‌గా డిబేట్ చేయడానికి వీలులేదు. Only the main question and related supplementaries, because we are in Question Hour.

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, నేను ఈ జీఓ 34 కు సంబంధించిన విషయంపైనే అడుగుతాను, మంత్రిగారు సూటిగా, స్పష్టంగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. మంత్రిగారు ఇచ్చినటువంటి సమాధానంలోనే – భారీ ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల క్రింద , అంతేగాక జియన్‌యస్‌యస్ మైక్రో సాగు విధానం అని అంటున్నారు. లక్ష్మయ్య గారిని నిర్వచించమని అడుగుతున్నది ఒక్కటే. ఎఎంఆర్‌పి కి సంబంధించి, సొరంగానికి సంబంధించిన పనులకు రూ. 2వేల కోట్లు మంజూరు చేసి, పనులు నవంబర్, డిసెంబర్, జనవరి, ఫిబ్రవరిలో చేపడతారో లేదో మనకు తెలియదు, దాన్ని ప్రక్కన పెట్టండి. ఆ సొరంగం పూర్తయిన తర్వాత అది గ్రావిటీతో వచ్చే ప్రాజెక్టు అవుతుందా లేక ఎత్తిపోతల ప్రాజెక్టు అవుతుందా? రూ. 2వేల కోట్లు పెట్టారు, అది మాటలా? లక్ష్మయ్యగారు చెప్పింది విని చాలా బాధ కలిగింది. ఆయన చాలా మంచి మిత్రుడు, మంచి స్వభావం వున్నవాడు అని అనుకున్నాను. బాగా ఇరిటేట్ అవుతున్నాడు సార్. ఎద్దుకు లేని బాధ గోమారికి ఎందుకండీ? అసలు నా నియోజకవర్గం అల్లాడిపోయే పరిస్థితి వచ్చింది. రెండు సంవత్సరాలలో 90 చెరువులు నింపాం సార్, భూగర్భ జలాలు పెరిగాయి. మీ తుంపర సేద్యంతో తుప్‌తుప్పే అవుతుంది, భూమిలో ఒక్క చుక్క నీరు కూడా ఇంకదు. సొరంగంతో వచ్చే 30 టిఎంసిల వరద నీరు ఈరోజు పోతిరెడ్డిపాడు ప్రాజెక్టుకు తీసుకెళ్లడానికి బదులు ఆ నీటిని నల్గొండ జిల్లాకు ఇవ్వవలసిందే. అది గ్రావిటీ అవుతుంది. తుంపర్లతో తుప్‌తుప్ అవుతుంది, మీరు నిర్వచనం చెప్పండి. తుంపర సేద్యం ఈరోజు నల్గొండ జిల్లాకు ఉపయోగపడదు . ఆరోజు ఉన్నటువంటి నిజాం ఆసుపత్రికి చెందిన ఒక ప్రధాన వైద్య బృందం – పంటల ద్వారా ఫ్లోరైడ్ వస్తోందని ప్రజలలో చాలా ఆందోళన వుంది, నల్గొండ జిల్లాలో 200 టిఎంసి ల వరద నీరు పారించడం వల్ల పంటలలో ఫ్లోరైడ్ కంటెంట్ తగ్గుతుందని చాలా కేటగారికల్‌గా చెప్పారు. ఇది మీ గమనంలో వుందా? లేదా? ఆ రకంగా చేయగలుగుతున్నారా లేదా? చెప్పండి. లక్ష్మయ్యగారు చెబుతున్నది

సిగ్గుపడవలసిన అంశం . చంద్రబాబు తెచ్చిండని అంటున్నారు. చంద్రబాబు ప్రపంచబ్యాంకు జీతగాడంటే మీరేమన్నారండీ ఆరోజు? మీరేమి చేస్తున్నారండీ ఈరోజు? ఇది ప్రపంచ బ్యాంకు కనుసన్నలలో వున్న స్కీము కాదని లక్ష్మయ్యగారు చెప్పగలరా? డ్రిప్ అంటున్నారు, పాపం లక్ష్మయ్యగారు స్వయంగా రైతు కాదు. ముఖ్యమంత్రిగారు రైతు . నేను డ్రిప్‌తో ఏగి దాన్ని ప్రక్కకు పారేసిన రైతును సార్ .

MR. SPEAKER : Laxmaiah garu is a very good poultry farmer. ఇక్కడ సగం ఎనర్జీ వారు పంపించే గుడ్లతో వస్తోంది.

శ్రీ నోముల నర్సింహయ్య : అయ్యా, అరచేతిలో బెల్లం పెట్టి మోచేతితో నాకించడానికి మా నల్గొండ జిల్లా తప్ప మరొకటి దొరకలేదా? దోపిడీ పని చేసే ఈ డ్రిప్ ను పైలట్ ప్రాజెక్టు గా ఎఎంఆర్‌పి క్రింద పెడతారా? ఏమాత్రం విజ్ఞత వున్న వారు ఆవిధంగా పెట్టరు. ఇది నల్గొండ జిల్లా మీద దగాపడ్డ ప్రేమా? ఒలకబోసే ప్రేమా? ముఖ్యమంత్రిగారు ఈ మూడు సంవత్సరాలలో 30 సార్లు వచ్చారు జిల్లాకు . ఎఎంఆర్‌పి క్రింద డ్రిప్ పెడతున్నారు, స్వయంగా జానారెడ్డిగారి సమక్షంలో అధికారులతో మీటింగు పెట్టాం . జానారెడ్డిగారూ, మాముందు అడగడానికి నామోషీ అయితే మీ కేబినెట్ లో అడగండి. నల్గొండ జిల్లాను నాశనం చేయడానికి చూస్తున్నారే తప్ప మరొకటి కాదు. కోదండాపురంలో పాపం ఆరోజు విజయభాస్కర్ రెడ్డిగారికి జరిగిన సన్మానం మీకూ జరుగుతుంది ఇలాగే కొనసాగిస్తే. అర కేజీ మాంసం కోసం ఆవును కోసే కసాయి ప్రభుత్వమా ఇది? నల్గొండ జిల్లాను నాశనం చేయాలనుకుంటే కుదరదు. ప్రతాపరెడ్డిగారేమో కర్నూలు గురించి, నెహ్రూగారేమో విజయవాడ గురించి మాట్లాడతారు, మీకు మాకు వరద నీరే. కాకపోతే మీ ఎంపి రెడ్డిగారు పైకి లేస్తారు. మీ జోలికి మేము రావడం లేదు. మా జిల్లా గురించి మాట్లాడుతున్నాం . దయచేసి ఈ జీఓ ను రద్దు చేయండి. అనేక పోరాటాలతో తెచ్చుకున్నది నాగార్జునసాగర్ ప్రాజెక్టు . మేము ఆ ప్రాజెక్టుకు అర్హులం . మమ్మిలను నాశనం చేసి క్రిందకు పోతున్నాయి నీళ్లు . ఈ సొరంగం ద్వారా వచ్చే నీటికి సంబంధించి మీరు అనుచితంగా చేయకండి. రూ. 43 కోట్లతో మీరు కాలువలు తవ్వమని చెప్పి, మళ్లీ ఆపమని మేము చెప్పామని, ఎంత అజ్ఞానంగా చెబుతున్నారు మీరు? ఇదెలా కరెక్ట్? జీఓ-34 లో మీరు చెప్పిన సారాంశం కాదు, దాన్ని మిస్‌ఇంటర్‌ప్రిట్ చేస్తున్నారు, జీఓ. 34 ను రద్దు చేయవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాప్‌రెడ్డి(ఆత్మకూరు) : అధ్యక్షా, మీద్వారా మినిస్టర్‌గారిని మూడు కార్లిఫికేషన్స్ అడుగుతున్నాను. ఒకటి – భారీ ఎత్తిపోతల ప్రాజెక్టు చేపట్టడానికి ఎకరానికి ఇనీషియల్‌గా రూ. 30 నుంచి 35వేలు ఖర్చవుతున్న విషయం వాస్తవమేనా? రెండు – లిఫ్ట్ ఇరిగేషన్‌తో ఇరిగేట్ చేయడం వల్ల ఒక్క ఎకరానికి, ఒక్క సంవత్సరానికి రూ. 8వేల నుంచి రూ. 10వేలు ప్రభుత్వానికి ఖర్చు అవుతున్న విషయం వాస్తవమేనా? మూడు – ఎక్కడైతే గ్రావిటీ ద్వారా ఇరిగేషన్ చేపట్టడానికి అవకాశం వుందో అక్కడ కూడా మీరు బిందు సేద్యం ఇస్తున్నారా? అధ్యక్షా, మేము స్పీచ్‌లు ఇవ్వడం లేదు, వాస్తవాలు అడుగుతున్నాం . పర్ ఏకర్, పర్ ఇయర్ ఎంత ఖర్చవుతుంది? ఇనీషియల్‌గా ప్రభుత్వానికి ఎంత ఖర్చు అవుతుంది? మీరు గ్రావిటీ క్రింద కొన్ని చోట్ల డ్రిప్ ఇరిగేషన్ ఇస్తున్నారా? లేకపోతే ఆవిధంగా ఇవ్వడానికి వీలుగాక ఇస్తున్నారా?

మిస్టర్ స్పీకర్ : ప్రతాపరెడ్డిగారూ, మీరు అడిగిన ప్రశ్నలకు మినిస్టర్‌గారు సమాధానం ఇస్తారు. But you have set a very good example. ప్రశ్నోత్తరాల సమయంలో సప్లిమెంటరీస్ ఎలా వుండాలో

అందరికీ చెప్పడానికి ప్రయత్నం చేశారు, that will facilitate more and more questions. It is a fact, మీరందరూ కూడా ఆవిధంగా అడగండి, మీకూ కాంప్లిమెంట్స్ వస్తాయి.

శ్రీ చాడ వెంకటరెడ్డి : అధ్యక్షా, భారీ నీటిపారుదల శాఖా మంత్రిగారు భారీగా సమాధానం చెప్పారు. ఆవేశంలో జవాబు చెప్పారు. ఎప్పుడూ వారి ఆవేశం చూడలేదు. ఈరోజు వారి ఆవేశాన్ని చూశాం . భారీ ఎత్తిపోతల నీటి ప్రాజెక్టుల క్రింద, జియస్‌యస్‌యస్ క్రింద మైక్రో ఇరిగేషన్ విధానం అమలు పరచడం కోసం జీఓ.34 ను విడుదల చేశారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాల విషయంలో చాలా అభ్యంతరాలున్నాయి. ఎఎంఆర్ ప్రాజెక్టు క్రింద దీన్ని అమలుపరచడమన్నది ఆ ప్రాంతం రైతాంగానికి ఒక యమపాశంగా మారింది, ఆ ప్రాంత రైతాంగమంతా పూర్తిగా దీన్ని వ్యతిరేకిస్తున్నారు. మొదలే ఎడారిగా వున్న ప్రాంతం అది, పూర్తిగా కరువుకు గురైన ప్రాంతం .
ఉ.10.00

ఎన్నో పోరాటాల తరువాత ప్రాజెక్టు వస్తుంటే వాటి క్రింద బిందు సేద్యం తుంపర్ల సేద్యం అని జిఒ.నెం .34 ఇష్యూ చేసి దాని ద్వారా రైతులను వేదింపులకు గురి చేస్తున్నారు. తెలుగుదేశం హయాంలో దీనికి రూపకల్పన చేశారని మంత్రిగారు అన్నారు. వారు చేస్తే , మీరు దానిని ఎందుకు అంగీకరించాలి? దీని వల్ల ప్రాంతాల మధ్య విద్వేషాలు కొనసాగే పద్ధతి కనపడుతుంది. తుంపర్ల సేద్యం వల్ల ఒక టిఎమ్‌సికి 20 వేల ఎకరాలకు నీళ్లు అందించగలిగితే, వేరే చోట 10 వేల ఎకరాలకు అందిస్తామంటే ప్రజలలో తప్పనిసరిగా వ్యతిరేక భావన వస్తుంది. ఈ జిఒకి సంబంధించి ఎఎమ్‌ఆర్ ప్రాజెక్ట్ తగ్గిస్తే అన్యాయం అయింది. మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. 34 జిఒను తక్షణమే రద్దు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎన్ని భారీ ఎత్తిపోతలకు దీనిని అమలు చేస్తున్నారు? వీటి మీద ఈ జిఒకి సంబంధించిన విషయాలు ఏమి అమలు చేయాలనుకుంటున్నారో చెప్పాలి. తెలంగాణా రైతాంగం కరువులో ఉన్న రైతాంగం అనేక సమస్యలలో ఉన్నారు. బిందు సేద్యం పెడితే పొలమంతా పూర్తిగా పారదు. కరంటు విషయం కూడా కష్టాలలో ఉన్నారు. దీనికి సంబంధించి జిఒ 34ను రద్దు చేయాలని కోరుతున్నాను.

MR. SPEAKER : The issue will close after the reply. After that you have your options. You can exhaust your options.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలని అన్నారు. ప్రశ్నలు ఏమిటో నాకు అర్థం అయిన వాటిని సమాధానం చెబుతాను. ప్రశ్నలు క్లియర్‌గా ఉంటే సమాధానం చెప్పే వాడిని. జనార్థన్ రెడ్డిగారు, నర్సింహయ్యగారు, నగేష్‌గారు, ప్రతాపరెడ్డిగారు, వెంకటరెడ్డిగారు అడిగారు. జనార్థన్ రెడ్డిగారు చదివి వినిపించారు. అదే జిఒను వారి కంటే ముందు నేను చదివాను. కాంట్రాక్టర్సుకు నష్టం వచ్చేది ఫీల్డ్ ఛానల్స్ అని అన్నారు. నష్టం ఏమిటో, లాభం ఏమిటో వారికి బాగా తెలిసినట్టు ఉంది. ఫీల్డ్ ఛానల్స్ తీసి వేయాలని ఆదేశాలు ఇవ్వకముందే ఫీల్డ్ ఛానల్స్‌కు ఎంత తీస్తారని అంటే ఏమి చెప్పాలి. జిఒలో క్లియర్‌గా చెప్పాము. ఎక్కడెక్కడ సూక్ష్మ సేద్యం చేస్తున్నారో భారీ ప్రాజెక్టు తరువాత అక్కడ ఫీల్డ్ ఛానల్సు తీసివేయాలని అందించాలి. ఫీల్డ్ ఛానల్సు తీయకముందే ఒప్పందాలు సవరించకముందే ఎంత చేస్తారని అంటే ఏమి సమాధానం చెప్పాలి. ఇంకా దానికి ఆదేశాలు ఇవ్వలేదు. ఇంకా స్కోప్ ఆఫ్ వర్క్ తీసుకోవాలి. దానిని పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుంటామంటే ఇంత ముందుగా లాభనష్టాలు బేరీజు వేసి ఎంత తీస్తున్నారు అని అంటే ఆరోపణ చేయడానికి తప్ప ఇంకొకటి కాదు. లిఫ్ట్ ఇరిగేషన్‌లో పవర్ గురించి అడిగారు.

| ప్రాజెక్ట్ | ప్రాజెక్ట్ కాస్ట్ (ఎకరానికి) రూపాయలలో | కరెంటు ఛార్జీలు (ఎకరానికి) రూపాయలలో |
|---|---|---|
| ఎఎమ్ఆర్ ప్రాజెక్ట్ | 45,910 | 1652 |
| లో లెవెల్ కెనాల్ | 50,000 | 130 |
| మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ | 85,940 | 5534 |
| రాజీవ్ భీమా  ప్రాజెక్ట్ కాస్ట్ | 70,000 | 2470 |
| నెట్టెంపాడు | 71,000 | 3110 |
| హంద్రీనీవా సుజల స్రవంతి | 1,13,750 | 6041 |
| దేవాదులలోని చొక్కారావు ప్రాజెక్ట్ | 96,876 | 5954 |
| గండికోట ప్రాజెక్ట్ | 1,76,000 | 2954 |
| తాడిపూడి | 18,246 | 1165 |
| పుష్కర ప్రాజెక్ట్ | 15989 | 645 |

(అంతరాయం)

ఈ విధంగా అవుతుంది.  అది కూడా చెబుతాను.  నేను రెండు మాటలు చెప్పగానే  మూడవ మాటకు అవకాశం ఇవ్వకుంటే ఎలా?  అలీసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు 28.48 మెగావాట్సు, గుప్తకు 18 మెగావాట్సు ,  భీమా 96 మెగావాట్సు ,  ఎఎమ్ఆర్‌పి హెచ్ ఎల్ఎస్‌సి 72 మెగావాట్సు ,  ఎఎమ్ఆర్‌పి  ఎల్ఎల్‌సి 12 మెగావాట్సు ,

నెట్టెంపాడు 139 మెగావాట్సు , మహాత్మాగాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ కల్వకుర్తి 450 మెగావాట్సు , చొక్కారావు లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి దశకు 52 మెగావాట్సు , రెండవ దశకు 120 మెగావాట్సు, మూడవ దశకు 212 మెగావాట్సు , రాజీవ్ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు 119 మెగావాట్సు , ఇందిరాసాగర్‌కు 153 మెగావాట్సు , శ్రీపాద సాగర్ ఎన్‌టిసిపికి 9 మెగావాట్సు , శ్రీపాదసాగర్ ఫేజ్1కు 137 మెగావాట్సు , ఫేజ్2కు 140 మెగావాట్సు, హంద్రీనీవా సుజల స్రవంతి 146 మెగావాట్స్, ఫేజ్2– 354 మెగావాట్స్, గురు రాఘవేంద్ర 2.72 మెగావాట్స్ , రైట్ కెనాల్ 1.40 మెగావాట్స్, గండికోట లిఫ్ట్ ఇరిగేషన్ 11.12 మెగావాట్స్ , తాడిపూడి 23 మెగావాట్స్ , పుష్కర 30 మెగావాట్స్ , మొత్తం 2350 మెగావాట్స్ అవసరము ఉంది. ఇది కాకుండా ఇదెంత ఎత్తు పోవాలో ఒకసారి ఆలోచించాలి. ఎఎమ్ఆర్‌పి లో లెవెల్ కెనాల్ 93 మీటర్లు అంటే 279 అడుగులు, లోలెవెల్ కెనాల్ 26 మీటర్లు అంటే 78 అడుగులు, కల్వకుర్తి మూడు దశలు కలిపి 298 మీటర్లు అంటే 900 అడుగులు, రాజీవ్ భీమా ఫేజ్1, 2– 68, 61 మీటర్లు దాదాపు 130 అడుగులు.

ఉ.10-10

మీటర్లలో చెప్పమంటారా?

(శ్రీ నోముల నర్సింహ్మయ్యనుంచి అంతరాయం)

అధ్యక్షా, ఏమి చెప్పాలో వారు రాసిస్తే సరిపోతుంది. వారు ప్రశ్న అడిగినపుడు సమాధానం చెబితే రుచించక పోతే ఎలా? అయ్యా, వచ్చిన ప్రశ్నలకు సమాధానం చెబుతున్నాను. తరువాత రైతులతో మీటింగ్ పెట్టించండి చూద్దాం అని నాగం జనార్ధనరెడ్డిగారు సవాలు విసిరారు. మేం ఎప్పుడూ కూడా రైతులంటే భయపడలేదు. రైతులతో మీటింగులు పెడుతున్నాం.

(శ్రీ నోముల నర్సింహ్మయ్య, శ్రీ నాగం జనార్ధనరెడ్డి నుంచి అంతరాయం)

ఆగవయ్యా, ఆగు. రైతుల కోసం, రైతుల శ్రేయస్సుకోసం రైతుల ప్రయోజనాలు కాపాడేందుకు, ఉత్పత్తి పెంచేందుకు రైతుల దగ్గరకు వెళ్లి ఇప్పటివరకు రెండు పైలట్ ప్రాజెక్టులు చేశాం. మూడవ దానికి కూడా రైతులు ఒప్పుకున్నారు. మీరు అక్కడికెళ్లి రచ్చపెడితే ఏమతుందో నాకు తెలియదు కానీ మేం మాత్రం రైతులతో మాట్లాడినాము. ప్రభుత్వ ఉత్తర్వుల్లో చాలా స్పష్టంగా రైతు సంఘాలను ఏర్పాటు చేసి, వారికి శిక్షణ ఇప్పించి, అవగాహన కల్పించుచున్నాం. కానీ మీరు అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయం శుద్ధ దండగ అన్నారు. మీరు రైతులకు ఏమి చేస్తారో నాకు తెలియదు. మేం నీరు ఇస్తున్నాం, ఉత్పత్తి పెంచుతామని మంచి మాటలు చెప్పి రైతుల దగ్గరకు వెళ్లి చెప్పడానికి మేం ఎప్పుడూ వెనుకాడబోమని చెబుతున్నాను. తరువాత డా.నగేష్‌గారు జీవో నంబరు 34 విత్‌డ్రా చేయమన్నారు. నేను నా సమాధానంలో చాలా స్పష్టంగా చెప్పాను. ఏ ప్రశ్నకు సమాధానం నేను తప్పు చెప్పానని అంటున్నారు. Answer to a),Whether G.O.M.s.no. 34 has been issued reviewing the allocation of water and ayacut area under various irrigation projects,,,,,,,,,,,,,,,,,,,,,,, జీవో నంబరు 34 నీటి కేటాయింపులతో నిమిత్తం లేకుండా, సమీక్షించకుండానే, వాటిని గుర్తించకుండానే ఉన్న నీటితో వీలైనంతవరకు ఎక్కువ భూమిలో సేద్యం చేసే అవకాశాలను పరిశీలించడానికి పైలట్ ప్రాజెక్టుగా చేపట్టింది కానీ ఇది సమీక్షించడానికి చేసిన పని కాదని నేను నా సమాధానంలో చాలా స్పష్టంగా చెప్పాను.

(డా.కె.నగేష్ నుంచి అంతరాయం)

ఎక్కడెక్కడ ఫీజిబులిటీ ఉందని వారు అడిగారు. కేంద్ర టాస్క్‌ఫోర్స్ దేశంలో పదవ ప్లాన్‌లో 35 లక్షల హెక్టారు అంటే 75 లక్షల ఎకరాలకు, 11వ ప్లాన్‌లో 14 మిలియన్ల హెక్టార్లు అంటే దాదాపు 140 లక్షల హెక్టార్లకు ఈ సూక్ష్మ, బిందు సేద్యం పరిమితం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ టాస్క్‌ఫోర్స్ సూచన మేరకు అవకాశం ఉన్నంత మేరకు రైతుల ఒప్పందం మేరకే మొదట పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని చేశామే తప్ప వారి మీద రుద్దాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. అదే విధంగా సీ ప్రశ్నకు సమాధానం చెబితే తప్పని చెప్పారు. నేను చాలా స్పష్టంగా చెప్పాను. లిఫ్టు ఇరిగేషన్‌లకు, గాలేరు, నగరి సుజల స్రవంతిలో రాయలసీమ ప్రాంతానికి గురుత్వాకర్షణతో వరద జలాలను తీసుకువెళ్లేదానికి కూడా వీలైనంతవరకు ఎక్కువ ఎకరాలకు నీరిచ్చే విధంగా ప్రతిపాదించడమైనది. తదుపరి చర్యలు పైలట్ ప్రాజెక్టు తరువాత తీసుకోబడతాయని మీద్వారా గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మిత్రులు నర్సింహ్మయ్యగారు రెండు వందల టీఎంసీల నీటిని నల్గొండ జిల్లాకు పారిస్తే ఫ్లోరైడ్ పోతుందని డాక్టర్లు, నిపుణులు చెప్పారని చెబుతున్నారు. ఈ రిపోర్టు రాక ముందే ఉన్న ప్రాజెక్టులకు తోడు, తరువాత చేపడుతున్న ప్రాజెక్టులలో, కాంటెంప్లేటెడ్ ప్రాజెక్టులలో ఫ్లోరైడ్ నుంచి విముక్తులౌతారని నల్గొండ జిల్లాకు మాత్రమే 195 టీఎంసీల నీటిని వాడుకొనే విధంగా ప్రభుత్వం పథకాలు రూపకల్పన చేసిందని గత అసెంబ్లీ సమావేశాల్లో ఒక ప్రశ్నకు సమాధానంగా వారు డిమాండ్ చేయక ముందే కేటాయింపు చేసింది వాస్తవమని వారి దృష్టికి తెస్తున్నాను. టన్నెల్ మరియు ఏఎంఆర్‌పీ లిఫ్టు గురించి అడిగారు. నేను దానికి చాలా స్పష్టంగా సమాధానం చెప్పాను.

నేను రైతును కాదని, పొలిట్రీ రైతునని గౌరవసభ్యులు అన్నారు. కానీ నేను రైతుగా సేద్యం చేయకపోయినా స్వయంగా చిన్నప్పుడు బాల వ్యవసాయ కార్మికుడిగా బురద నాగలి దున్నాను. నారు పోశాను, మోట కొట్టాను. వేరుశనగ పీకి కుప్ప పెడితే చేలో ఎర్ర తేలు కూడా కుట్టింది. వ్యవసాయం గురించి తెలియదని వారు అనుకుంటే పొరపాటని చెబుతున్నాను. అట్లాగే ఈవిధంగా శాపనార్థాలు పెట్టడం ఆపి ఇది అవసరమా, అయితే ఏమేరకు లాభదాయకమని, రైతుల ప్రయోజనాలకోసం ఇదమిద్ధంగా చేయాలనే ఆలోచన చేసి ఉంటే బాగుంటుందని నా సమాధానం .

తరువాత మిత్రులు ప్రతాపరెడ్డిగారు ప్రాజెక్టు ఖర్చు ఒక్కో ఎకరాకు ఎంతయిందని అడుగుతూ, ఇదే విధానం గురుత్వాకర్షణ ద్వారా వచ్చే ప్రాజెక్టుల విషయంలో కూడా చేస్తారా అని అడిగారు. ఇప్పటికే గౌరవ ముఖ్యమంత్రిగారు రాయలసీమ ప్రాంతంలోని గాలేరు నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులో గురుత్వాకర్షణ ద్వారా వరద జలాలను తరలించే ప్రాజెక్టులలో అవసరమైనంతవరకు చేస్తూ ఎక్కువ విస్తీర్ణానికి నీరు ఇవ్వడానికి వీలవుతుందని చెప్పారు.

శ్రీ చాడ వెంకటరెడ్డిగారు రైతుల వేధింపుల గురించి, నా ఆవేశం గురించి అన్నారు. నాకు ఆవేశం ఎప్పుడొస్తుందంటే అవాస్తవాలను వాస్తవాలుగా ఈ సభ ముందుంచి ప్రజలకు తప్పుడు సందేశాలు పంపించడానికి ప్రయత్నిస్తున్నప్పుడే నాకు ఆవేశం వస్తుంది గానీ నేను చాలా సౌమ్యుడిని, ఎప్పుడూ నవ్వుతూ, నవ్వించేవాడినని చెబుతున్నాను. నాకు ఆవేశం తప్పుడు సమాచారంతో వస్తుంది. కానీ రైతుల వేధింపుల సమస్య అసలు లేదు. రైతుల ఒప్పందంమేరకే ఈ ప్రాజెక్టులు చేపడుతున్నాం. అదే విధంగా కొందరు ఏమంటున్నారంటే వారు అనగా అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం మొదలుపెట్టిన వాటిని మీరెందుకు పూర్తిచేస్తున్నారని అడిగారు. ఈ ప్రశ్నను మిగతా పక్షాలవారు అడిగినందుకు చాలా ధన్యవాదాలు. కానీ వారు ప్రశ్నలో భాగస్వాములైనారు. ప్రశ్న ఎవరు వేశారంటే శ్రీ దేవేందర్‌గౌడ్, శ్రీ జనార్థనరెడ్డి, కేశవ్, సానా మారుతిగారు అడిగారు. మారుతిగారు సలహాదారుగా కూడా ఉన్నారు, నీటిపారుదల శాఖలో ఇంజనీర్‌గా

పనిచేశారు. శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుగారు, చివరగా మా మిత్రుడు మా జిల్లాకు చెందిన గౌరవసభ్యులు శ్రీ దయాకరరావుగారు. ఈ మధ్య దయాకరరావుగారు నీటిపారుదల విషయంలో ఉధృతంగా పనిచేస్తున్నారు. ఈ ప్రశ్న అడగినవారంతా తెలుగుదేశంవారు. వారు అధికారంలో ఉన్నప్పుడు వారేం చేశారు?

(శ్రీ నాగం జనార్థనరెడ్డి నుంచి అంతరాయం)

గౌరవమిత్రులు శ్రీ చాడ వెంకటరెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను. వారు అడిగినందుకు నాకు అభ్యంతరం లేదు. కానీ ఈ ప్రశ్న ఎక్కడినుంచి వచ్చింది. వారి నుంచి వచ్చింది. కానీ రావలసిన అవసరంలేని నేపథ్యంలో అటువంటి ప్రశ్న వేసి మీకు అవకాశం ఇచ్చాం తప్ప వారి అడిగిన దానికి సమాధానం చెబుతున్నాను.

(అంతరాయం)

MR.SPEAKER: For this question, you have taken 1.hour 15 minutes. I said the question hour will be closed by 10.00 a.m. ........

( తెరాస సభ్యుల నుంచి అంతరాయం)

ఒక్క నిమిషం మీరు వినండి. మీకు ఇంత తొందర ఎందుకు? You please wait one minute.. I will come to all of you...

(తెలంగాణ వ్యవసాయాన్ని హరించే జీవో 34 వెంటనే రద్దుచేయాలని రాసి ఉన్న ప్లకార్డులు చేబూని తెరాస సభ్యులు నినాదాలు చేశారు)

............................ మీరు అనేక అనుబంధ ప్రశ్నలు అడిగారు. మీరు ఒక్క నిమిషం వినండి. Minister has replied and the subject is closed...............

(తెరాస సభ్యులు జీవో నంబరు 34 రద్దు చేయాలంటూ వెల్‌నుంచి పోడియం వద్దకు వస్తూ నినాదాలు చేశారు)

దేవేందర్‌గౌడ్‌గారూ, విజయరామారావుగారూ, మీకు అవకాశం వస్తుంది. ఈ విధంగా చేయడం బాగుండదు. You have given,,,,enough time. ,,,,,,,,,,,,,,,,,,,, మీకు నిరసన తెలిపే అవకాశము వస్తుంది. మీరు దానిని ఉపయోగించుకోండి. My appeal to you..all is you can register your protest. You have that option. .No more supplimentaries. The Government has replied and the matter is closed.............................. దయచేసి మీరు మీ సీట్లకు వెళ్లండి.

(శ్రీ టి.దేవేందర్ గౌడ్ మైక్ ఇవ్వాలని కోరసాగారు)

(తెరాస సభ్యులు జీవో నంబరు 34 రద్దు చేయాలని పోడియం వద్ద నినాదాలు చేయసాగారు)

ఉ.10.20

(టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు పోడియం దగ్గర నిలబడి, జి.ఓ.34ను వెంటనే రద్దు చేయాలంటూ నినాదాలివ్వసాగారు)

Mr.Speaker : Yes, Devender Goud Garu, you can register your protest.

(టిఆర్ఎస్ పక్షం నుండి అంతరాయం కొనసాగింపు)

మీరు ప్రొటెస్టు చెప్పడానికి అవకాశం ఉంటుంది. అయితే మొదట, you please go to your seats.

(జి.ఓ. నంబరు 34 ను వెంటనే రద్దు చేయాలని తిరిగి నినాదాల కొనసాగింపు)

ప్రొటెస్టు తెలిపే సమయంలో మీకు అవకాశం వస్తుంది. మీరు మీ సీట్ల వద్దకు వెళ్లండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్ ......

(అంతరాయం)

(తమ ప్రొటెస్టును తెలిపేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా శ్రీ నోముల నర్సింహయ్య మరియు శ్రీ చాడా వెంకటరెడ్డిలు తమ తమ స్థానాల వద్ద నిలబడ్డారు)

Mr.Speaker : You would be given opportunity to register your protest.

(అంతరాయం)

మీ నిరశన తెలిపేది తెల్పండి. కాని ముందు మీ సీట్ల వద్దకు వెళ్లండి.

(జి.ఓ. 34ను వెంటనే రద్దు చేయాలి అంటూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి నినాదాలు)

మీరు ఇక్కడకు వచ్చి తెల్పవద్దు. అక్కడకు వెళ్లి చెప్పండి. ఇం ..ఐ యామ్ అపీలింగ్ ......

I am appealing to you all Please go back to your seats. and you will be gioven a chance. The rest of the questions are deemed to have been answered. All thepostponed questions are deemed to have been answered.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము -1)

The matter is closed. You have asked enough questions. The Governmenthas answered to all the questions.

(అంతరాయం)

(జి.ఓ. 34 వెంటనే రద్దు చేయాలంటూ తిరిగి నినాదాలు)

మీ నిరశన తెలుపుతామంటే, తెల్పండి కాని మీ సీట్ల దగ్గరకు వెళ్లండి.

Now t he house is adjourned for 15 minutes.

(అంతరాయం కొనసాగింపు)

(The House then adjourned at 10.22 AM )

( టీ విరామానంతరం శాసనసభ తిరిగి ఉ . 10 . 55 లకు ప్రారంభమయింది )
( గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

( టిఆర్ ఎస్ గౌరవసభ్యులు పోడియం వద్దకు వచ్చి జివో నెం . 34 ను వెంటనేరద్దు చేయాలి అని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేయసాగారు )

## ప్రకటన
## (శ్రీ టి. దేవేందర్ గౌడ్ మరియు ఇతర టి.డి.పి. సభ్యుల అరెస్టు మరియు విడుదల)

MR. SPEAKER: I am to announce to the House that Sri T. Devender Goud, Sri K. Harishwar Reddy, Smt. A. Uma Madhava Reddy, Sri Karanam Balaram, Sri V. Narender Reddy, Sri K. Jogulu, Smt A. Sridevi, Sri K. Atchannaidu, Sri Y. Ramakrishnudu, Sri N. Amarnath Reddy, Sri G. Sayanna, Sri D. Umamaheshwar Rao, Sri K. Subbarayudu, Sri E. Dayakar Rao, Smt. P. Aruna, Smt. P. Sujatha, Sri P. Ranganayakulu, Sri Kala Venkat Rao, Sri Ch. Ayyanna Patrudu, Sri M. Govinda Reddy, Sri G.S.S. Sivaji, Sri G. Srinivasa Rao, Sri Ch. Babu Ramesh, Sri A.S. Manohar, Sri D. Ramesh and Sri Ch. Satayanarayana Murthy along with others were arrested at 12 noon on 24th July, 2007 in Crime No.493/2007 under Section 151 of Cr. P.C. by Saifabad Police while staging dharna and obstructing free flow of traffic in front of Legislative Assembly. Later they were released on personal bond at 2.00 p.m., on the same day.

All the Papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 34th Annual Report of the Andhra Pradesh State Trading Corporation Limited for the year 2003-2204, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

మిస్టర్ స్పీకర్ : డెప్యూటీ స్పీకరు గారి ఎన్నిక జరిగింది. We need to felicitate her. మినిస్టరుగారు జవాబు చెప్పారు . దానిపై ప్రొటెస్ట్ చేసే అవకాశం కూడా ఇవ్వడం జరిగింది . ఈ రోజు 25 వ తేదీ . కృష్ణార్జున చౌదరి గారూ, మీకు జన్మదిన శుభాకాంక్షలు . గౌరవసభ్యులందరికీ తెలుసు . డెప్యూటి స్పీకరుగా శ్రీమతి కుతూహలమ్మగారు ఎన్నిక అయ్యారు . ఆ ఎన్నికను ప్రకటించడం జరిగింది . వారిని అభినందిస్తూ I request her to come and occupy the Chair.

(At that juncture, the Hon'ble Members belonging to T.R.S. Party cleared the podium and resumed their seats.)

ఉ. 11 .00

## గౌరవ ఉపసభాపతిగా ఎన్నికైన డాక్టర్ (శ్రీమతి జి. కుతూహలమ్మ గారికి అభినందనలు తెలిపే కార్యక్రమం)

( డా . జి . కుతూహలమ్మ అధ్యక్షస్థానం వద్దకు వెళ్లగా గౌరవ శాసనసభాపతి వారిని అభినందించుతూ అధ్యక్షస్థానంలో అధివసింపజేశారు )

( అభినందనపూర్వకంగా చప్పట్లు )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతారు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : మొట్టమొదటి మహిళా డెప్యూటీ స్పీకరుగా ఎన్నిక కాబడిన మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానమ్మా .

(చప్పట్లు )

మీరు డెప్యూటీ స్పీకరుగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో పదవీ బాధ్యతలు చేపట్టడం, శాసనసభ తరఫున శాసనసభలో ప్రతి సభ్యుడికి సంపూర్ణమైన అంగీకారంతో ఏకగ్రీవంగా అందరియొక్క మన్ననలు పొంది , అన్నిపార్టీల యొక్క ఆదరాభిమానాలతో మీరు డెప్యూటీ స్పీకరుగా ఎన్నిక కావడం మాకందరికీ చాలా హర్షణీయం . మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను . 56 సంవత్సరాల వయస్సులో మీరు ఈ రోజు ఈ ఉన్నతమైన పదవి అధిష్టించారు . చిత్తూరుజిల్లా వాసిగా మీరు ప్రత్యేకతను సంపాదించుకున్నారు . మీరు ముఖ్యంగా వృత్తిరీత్యా డాక్టరయినా, చాలా ఇతర రంగాలలో ప్రవేశాలు మీకు ఉన్నాయి . ప్రవృత్తి రీత్యా ప్రత్యేకత ఉంది . శాసనసభకు నాలుగుసార్లు ఎన్నికయిన మీకు సభలో ప్రత్యేకత ఉంది . 1980 సంవత్సరంలో చాలా చిన్న వయసులోనే చిత్తూరు జడ్పి ఛైర్మన్‌గా ఎన్నికయ్యారు . తరువాత అంచెలంచెలుగా 1985వ సంవత్సరంలో ఒకసారి, 1989లో రెండవ సారి, 1999 లో మూడవసారి, 2004 లో నాలుగవసారి శాసనసభకు ఎన్నికయిన ఘనత మీకుంది . 1991-92 సంవత్సరంలో మెడికల్ అండ్ హెల్త్ మినిస్టరుగా మీరు పనిచేశారు . 1992-93 సంవత్సరంలో వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ మినిస్టరుగా పనిచేశారు . ఎ ఐసిసి సభ్యురాలిగా 1992 సంవత్సరం నుండి కాంగ్రెస్‌పార్టీలో మంచి సీనియర్ నాయకురాలిగా గుర్తింపు ఉంది . రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఎలక్షన్ కమీషన్‌లో కూడా మెంబరుగా ఉన్నారు . చిత్తూరు జిల్లా వేపంజేరి నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధిలో ప్రత్యేకమైన శ్రద్ధ వహించారు . సాంఘికసంక్షేమానికి, పేద వర్గాలయొక్క అభ్యున్నతికి ప్రత్యేకకృషి చేయడమే కాకుండా ఒక ఆర్టిస్ట్‌గా ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్‌లో

ప్రత్యేకమైన గుర్తింపు మీకు ఉంది . శాసనసభకు సంబంధించి ప్రతి సంవత్సరం జరిగే సాంస్కృతిక పోటీలలో మీరు నిర్వహించిన భూమిక ఏ ఒక్కరు మర్చిపోలేనిది . మోనోయాక్షన్, ఫాన్సీ డ్రెస్ వీటన్నింటిపై మీకున్న శ్రద్ధ, ప్రత్యేకమైన రాణింపు మా అందరికీ చిరస్మణీయంగా గుర్తు ఉంటుంది . అలాగే స్పోర్ట్స్‌లో కూడా మీకు ప్రత్యేకమయిన గుర్తింపు ఉంది . దీనజనులకు ఎన్నోసేవలు అందించారు . పర్యావరణ పరిరంక్షణలో కూడా ప్రత్యేకమైన శ్రద్ధ వహించారు . తొలి నుండి పుస్తకాలు చదవడం, పద్యాలు రాయడం మంచి రచయిత్రిగా గుర్తింపు లభించింది . నిరక్షరాస్యులను ప్రాథమిక విద్యవరకు చదువుకునే విధంగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో చాలా కార్యక్రమాలు అమలుచేశారు . మహిళల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధతో కృషిచేశారు . డాక్టరుగా మీకున్న ప్రత్యేకమైన అవగాహన వలన కుటుంబ సంక్షేమ కార్యక్రమాలగురించి అన్ని వర్గాల ప్రజలలో విస్తృతంగా అవగాహన పెంచేందుకు పాటుపడ్డారు . రచయిత్రిగా గీత, సాయి చరిత అనే రెండు గ్రంధాలు కూడా ప్రచురించారు . ప్రపంచ పర్యటన కూడా మీరు చాలాసార్లు జరిపారు . సింగపూర్, మలేషియా, థాయిలాండ్ , చైనా , హాంగ్‌కాంగ్ , దక్షిణ కొరియా మొదలైన వివిధ దేశాలు పర్యటించారు . డాక్టరుగా జీవితం ప్రారంభించి గవర్నమెంట్ డాక్టరుగా కొంతకాలం పనిచేసి ప్రజాజీవితంలోకి తరువాత వచ్చి ఎస్‌సిలకు సంబంధించి ప్రత్యేకమైన శ్రద్ధతో షెడ్యూల్డు కులాలయొక్క అభివృద్ధి, వారి అభ్యున్నతికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటూ వెనుకబడిన చిత్తూరుజిల్లాకు సంబంధించిన నాయకురాలిగా ప్రత్యేకమైన కృషిచేసి శాసనసభ చరిత్రలో మీకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని నిలబెట్టుకునే కార్యక్రమంలో ఏ మాత్రం వెనుకాడరని ఆశిస్తున్నాను . మీరు ఎక్కడ వున్నా నిష్పక్షపాతంగా మాట్లాడడంలో, ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడడంలో మీకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు, రాణింపు ఉంది . నిజాన్ని నిర్భయంగా చెప్పే విషయంలో మీరు ఏ ఒక్కరోజు వెనుకాడలేదు . మీకు శాసనసభలో ఉపసభాపతిగా ప్రత్యేకమైన గుర్తింపు రాణింపు ఇంకా ఎక్కువ రావాలని మీరు ఇక్కడ ఉండడం శాసనసభకు ప్రత్యేకమైన గుర్తింపు, మంచి జరగాలని భగవంతుడు మీకు సదా మేలు చేస్తూ ఆయురారోగ్యాలు అనుగ్రహించి, చాలా చక్కగా శాసనసభా కార్యక్రమాలు నిర్వహించడంలో కృషిచేసి రాణింపు పొందుతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ టి . దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, చాలా సంతోషం . ఈ రోజు ఒక అనుభవం ఉన్న వ్యక్తిగా మీరు డెప్యూటీ స్పీకరుగా రావడం మా అందరికీ సంతోషం కలుగుతుంది . 12వ శాసనసభలో కనీసం ఇప్పుడయినా డెప్యూటీ స్పీకరుగారు రావడం ప్రత్యేకంగా ఆనందంగా ఉంది . ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత రికార్డు చేస్తారని అనుకున్నాను . ఇప్పటికి నాలుగవ సంవత్సరం నడుస్తుంది ఇప్పుడయినా డెప్యూటి స్పీకరు రావడం స్పీకరుగారికి కొంచెం వెసులుబాటుగా ఉంటుంది . కొంత రిలీఫ్ ఉంటుంది . ఈ రోజు ముఖ్యంగా తమరు జడ్‌పి ఛైర్‌పర్సన్‌గా అనుభవంతో రాజకీయాలలోకి వచ్చిన వ్యక్తి . బహుశా ఈ హౌస్‌లో జడ్‌పి ఛైర్మన్‌గా చేసినవారు నాకు తెలిసి ఎవరూ కనిపించడంలేదు . నేను జడ్‌పి ఛైర్మన్‌గా 88 లో చేశాను . ఆ విధంగా స్థానిక సంస్థల నుండి వచ్చిన వ్యక్తికి అక్కడి పరిస్థితులపై చాలా అనుభవం ఉంటుంది . ఆ విధంగా అనుభవం ఉన్నవారు ఉండడం నాలుగుసార్లు శాసనసభకు రావడమే కాకుండా రెండుసార్లు మంత్రిగా చేసే అవకాశం మీకు కలిగింది . అపారమైన అనుభవం ఉన్న వ్యక్తిగా శాసనసభను సజావుగా, సమర్థవంతంగా నిర్వహించి, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారని ఆశిస్తున్నాను. మీకు తెలియంది కాదు . ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర చాలా సున్నితమైనదిగా ఉంటుంది . సభలో ప్రజా సమస్యలు ప్రస్తావనకు వచ్చినపుడు వాటికి సరైన అవకాశం ఇవ్వడమే కాకుండా సరైన విధంగా చెప్పలేకు న్నా వారిని ప్రోత్సహించే విధంగా

తమరు ఉండాలని నేను మిమ్ములను కోరుతున్నాను . ఎక్కువ ప్రజా సమస్యలు ఇక్కడ చర్చకు రావాలి . వాటికి సరైన జవాబు ప్రభుత్వం నుండి ఇప్పించే విషయంలో మీరు సఫలీకృతమై సెక్సెస్‌ఫుల్ డెప్యూటీ స్పీకరుగా ఉండాలని , బలహీనవర్గాల నుండి వచ్చినమీరు ప్రత్యేకంగా బలహీనవర్గాలకు సంబంధించి సబ్జక్టు వచ్చినపుడు ఎక్కువ సమయం ఇచ్చి ప్రజల సమస్యలు వాళ్లు పడుతున్న బాధలకు ఇక్కడ పరిష్కారమార్గం దొరికేవరకు , మాకు సహకరిస్తారని కోరుకుంటున్నాము . ఈరోజు మంచి అనుభవం ఉన్న వ్యకి రాజకీయాలలో కాకుండా మీ బయోడేటా చూశాను . చాలా రంగాలలో అపారమైన అనుభవం ఉంది కనుక మీ అనుభవాన్ని ఈ శాసనసభలో చక్కగా వివరించడానికి ఉపయోగపడుతుందని ఆశిస్తూ, మీ యొక్క ఎన్నిక తెలుగుదేశం పార్టీ తరపున మాకు ఎంతో సంతోషంగా ఉంది . మాకందరికీ చక్కగా అవకాశం ఇచ్చి మమ్ములను అందరినీ ప్రోత్సహించి ఒక మంచి శాసనకర్తలుగా, సభ్యులుగా ముందుకు నడవడానికి సహకరిస్తారని మేము ఇన్నిరోజుల నుండి పడుతున్న బాధ కొంత పూరట మీద్వారా దొరకాలని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

డా . జి . విజయ రామారావు : మేడమ్ డెప్యూటీ స్పీకర్, డెప్యూటీ స్పీకర్ ఆ స్థానాన్ని అలంకరించడానికి మూడు సంవత్సరాల కాల పరిమితి ఈ శాసనసభ తీసుకుంది . చిట్టచివరకు ఈనాటికయినా ఒక మహిళను అందులో ప్రత్యేకంగా దళిత వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న , అనేక సంవత్సరాల ప్రజా ప్రాతినిధ్య అనుభవం ఉన్న మిమ్ములను ఉప శాసనసభాపతి గా ఈ రోజు ఈ శాసనసభ ఏగ్రగ్రీవంగా ఎన్నుకున్నందుకు టిఆర్ఎస్ పక్షాన మేము హృదయపూర్వకంగా విమ్ములను అభినందిస్తున్నాను . మా పార్టీ మేమందరం చాలా సంతోషపడుతున్నాము . మీరు శాసనసభకే కాకుండా స్థానిక సంస్థలలో కూడా అనేక సంవత్సరాలు అపారమైన అనుభవం కలిగిన వ్యక్తిగా ప్రజా సమస్యలను క్షుణ్ణంగా అవగాహన చేసుకున్నవారు మీరు . అలాగే సమాజంలో ఉన్న పేద వర్గాల బడుగు, దళిత, బలహీన వర్గాల సమస్యలను కూడా ప్రజా ప్రతినిధుగా అనేక సంవత్సరాలు కొనసాగుతున్న సందర్భంగా మీరు బాగా చూడగలరు . ఇవన్నీ అర్థం చేసుకోగలరు . మీరు ఉపసభాపతిగా ఈ సభలో ఆ వర్గాలకు సంబంధించి సమస్యలు వచ్చినపుడు ఎక్కువ సమయం కేటాయించడంలో గానీ లేదా సమస్యలకు చక్కని అవగాహనతో పరిష్కార మార్గాన్ని అందించడానికి మీయొక్క సహకారం, గైడెన్స్ ఈ సభకు అవసరం ఉంటుంది . సభలో అవసరం ఉంటుంది . ఈ సందర్భంగా మీయొక్క అనుభవం తప్పకుండా ఉపయోగపడుతుంది అని మేము భావిస్తున్నాము .

ఉ. 11.10

అయితే స్థానిక సంస్థలకే కాదు, ఈ శాసన సభకు నాలుగు మార్లు ఎన్నికైనారు. నాలుగు మార్లు శాసన సభకు ఎన్నికైనారంటే మీరు మీ జిల్లాలో, నియోజక వర్గములో ప్రజల మన్ననలను అందుకున్నవారు. ప్రజల సానుభూతిని మీరు పూర్తి స్థాయిలో అందుకోవడం వల్లనే, వారి మన్ననలను పొందినందు వల్లనే నాలుగు మార్లు ఈ శాసనసభకు ఎన్నిక కాగలిగారు. ఈ శాసన సభలో అనేక సందర్భాలలో ప్రజా సమస్యలు చర్చించిన తీరుతెన్నులు, అనుభవం మీకు వుంది. ఈ సందర్భంగా ఈ శాసన సభలో మీ హయాంలోనే మీరు డిప్యూటీ స్పీకరుగా కొనసాగుతున్న కాలంలో ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన అనేక సమస్యల పరిష్కార మార్గం కొరకు ఇక్కడ చర్చ జరుగుతున్న సందర్భంగా మరి ఈ సభను సమర్థవంతముగా, సాఫీగా కొనసాగించడంలో మీ యొక్క శక్తియుక్తులు దోహదం చేస్తున్నాయి, ఉపయోగపడుతున్నాయి అని భావిస్తున్నాను.

అంతేకాదు మేడమ్, మీకూ తెలుసు మా పార్టీ తెలంగాణా రాష్ట్ర సమితి, మాకు ఏకైక లక్ష్యం తెలంగాణా రాష్ట్ర సాధన. మా ఎజెండా అంశం ఏదైనా గాని, మాకు తెలంగాణా ఏర్పాటు దిశలోనే మేము లేవనెత్తే అంశాలు అన్నీ ఈ శాసనసభలో ప్రతిస్పందిస్తాయి. మరి ఆ సందర్భంగా మేడమ్ ఉప సభాపతి గారికి మా యొక్క హృదయపూర్వకంగా మనవి చేసేది ఏమిటంటే మా అంశాలు అన్నీ, మా సమస్యలు అన్నీ చక్కగా ఆలోచించే విధంగా, పరిష్కారం కనుగొనే విధంగా, మీ యొక్క అండదండలు, మీ యొక్క సహాయం దొరుకుతుందని మేము భావిస్తున్నాము. అంతేగాకుండా మీ హయాంలో ఈ తెలంగాణా వాదాన్ని, తెలంగాణా ఏర్పాటుకు పూర్తి స్థాయిలో పరిష్కారం వస్తుందని మేము భావిస్తున్నాము. ఆ సందర్భముగా మీ యొక్క అండదండలు, మీ ఆశీస్సులు కూడా దొరుకుతాయని కూడా మేము భావిస్తూ, మీకు వున్నటువంటి ఈ అపార అనుభవం, మీకు వున్నటువంటి అనేక సంవత్సరముల ప్రజల సన్నిహిత సంబంధాలు ఇవన్నీ కూడా ఈ శాసనసభలో అనేక చర్చల సందర్భముగా సాఫీగా, సమర్థవంతముగా సభను కొనసాగించేందుకు, సమస్యల పరిష్కారం కనుగొనేందుకు తప్పకుండా దోహదం చేస్తాయని ఈ సందర్భముగా మీకు హృదయపూర్వకంగా మా పార్టీ తరపున మేము అభినందిస్తూ, ఈ అవకాశాన్ని కల్పించిన మీకు నేను ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డిప్యూటీ స్పీకర్ : డా.జె. గీతారెడ్డి

శ్రీ నోముల నర్శింహయ్య : ఫ్లోర్ లీడర్స్‌కు ముందుగా అవకాశం ఇవ్వాలి మేడమ్.

డిప్యూటీ స్పీకర్ : ఒక మహిళ, ఒక మహిళ రావాలని.

డా.జె. గీతారెడ్డి : థ్యాంక్స్ మేడమ్. దీనితోనే అర్థం అవుతుంది మా మహిళలకు మంచి రోజులు వచ్చాయని. ఈ రోజు మీరు మాకు ఉప సభాపతిగా యునానిమస్‌గా ఎన్నిక కావడంతో గర్వంగా వుంది. ఎంతో సంతోషంగా వుంది. నాకే కాదు, ఇక్కడ వున్న మహిళలందరికీ కూడా. మహిళలే కాదు, అందరు మగవాళ్లు, శాసనసభ్యులందరూ కూడా మీ పట్ల వారి అభినందనలు తెలియజేస్తున్నారు. నాకు మాత్రం ఎక్కువ ఆనందముగా ఎందుకు వుందంటే మీరు ఒక దళిత వర్గానికి చెందినటువంటి వారు, అలాగే ఒక డాక్టరు కూడా. ఈ రెండు అంశాలలో మీకు, నాకు ముడిపడి వుంది. ఇంకొకటి ఏమిటంటే మొట్టమొదటి మహిళా రాష్ట్రపతి మనకు వచ్చింది. అట్లాంటి తరుణంలో ఇక్కడ మొట్టమొదట డిప్యూటీ స్పీకరుగా ఒక మహిళగా వచ్చిందంటే మీరు చరిత్రలో వుండిపోతారని చెప్పి తెలియజేస్తున్నాను. అపారమైన అనుభవం వున్న మహిళ మీరు. 1985వ సంవత్సరము నుండి నేను మిమ్ములను చూస్తున్నాను. ఎప్పుడూ ఒకే విధంగా, సౌమ్యంగా, అదే విధంగా అందరినీ పలకరిస్తున్నటువంటి మహిళ మీరు. మీకు ఎన్నెన్నో టాలెంట్స్ వున్నాయి. మల్టీ టాలెంటెడ్ పర్సనాలిటీ మీరు. రచయిత్రి. సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా పాల్గొంటారు మీరు. మరి ఒకే ఒక బాధ మా అందరికీ. ఏమిటంటే ఎంఎల్‌ఏ ల సాంస్కృతిక కార్యక్రమాలలో ఇక మిమ్ములను చూడలేము మేము, మీరు పార్టిసిపేట్ చేయలేరు కదా అనే ఒక బాధ నాకు వుంది. అందరి బాధ కూడా అదే వుండి వుంటుంది. డిప్యూటీ స్పీకరు గారు చేయవచ్చు అంటే అంతకంటే ఏమీ లేదు. దటీజ్ గుడ్ న్యూస్. మీరు సోది చెప్పిన విధం ఇప్పుడు కూడా నేను మర్చిపోలేను. చాలా చక్కగా చెప్పారు. మరి ఇక్కడ కూడా మహిళలందరినీ అలాగే చక్కగా నడిపిస్తారని చెప్పి, మహిళలందరూ గర్వపడేలాగ మీరు నడిపిస్తారని నాకు గట్టి నమ్మకం వుంది. మరి ఒక్కటి,

ఒకే ఒక్కటి ఏమిటంటే నిష్పక్షపాతంగా వెళ్లాలని అందరూ మీకు చెబుతున్నారు. నేను కూడా ఆ మాట చెబుతూ, మహిళా పక్షపాతిగా వుండాలి, మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలి. ఎందుకంటే మహిళలందరూ అవకాశాలు రావని బాధపడుతూ వుంటారు. మా మహిళామణులకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని చెప్పి మీరు ఇలాగే One of the best Deputy Speakers in the history of the Assembly of Andhra Pradeshగా వుండిపోవాలని భగవంతుడిని కోరుతూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను, జైహింద్.

ఉ. 11.20

శ్రీ ఎమ్.ఏ. గఫూర్ : మేడం, మీరు ఈ సభలో డిప్యూటీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సిపిఐ(యం) పార్టీ తరపున మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. చాలా మంది వక్తలు చెప్పినట్లుగా రాజ్యాంగ హక్కులు నిరాదరణకు గురవుతున్నటువంటి సందర్భములో ప్రజల ప్రతినిధిగా మీరు చాలా చక్కటి ప్రజాదరణను పొంది వున్నారు. వారి తరపున ఇటు సభలో గాని, మీకు వచ్చినటువంటి ప్రతి పదవిలో కూడా బడుగు, బలహీన వర్గాలకు అనుకూలంగా వుండే వ్యక్తిగా చాలా మంచి పేరు మీకు వుంది. మీరు గతంలో చేసినటువంటి ప్రతి హోదాలో కూడా కుతూహలమ్మ గారు అంటే ఒక చెరగని ముద్ర వుండేటటువంటి పద్ధతిలో మీరు చేశారని ఒక రికార్డు కూడా మీరు సంపాదించుకున్నారు. అటువంటి రికార్డుతో ఈరోజు మీరు మా అందరికీ ఉప సభాపతిగా ఈ హోదాలో ఎన్నిక కావడం ఎంతైనా ముదావహం. మేము గతం నుంచి కూడా చెబుతున్నాము. ఈ సభ ఈరాష్ట్రములోనే అత్యున్నతమైన సభ. ఈ సభను రాష్ట్రములో వుండేటటువంటి బడుగు, బలహీన వర్గాల సమస్యలు, వారి వాణి, వారి ఆవేదన, వారి బాధ, ఇవన్నీ కూడా వినిపించేటటువంటి సభగా, ఆ బాధను మా ద్వారానే ఎందుకంటే ప్రతిపక్షంలో ప్రధానంగా ఆ బాధను వ్యక్తం చేస్తాయి కాబట్టి పాలక పక్షం తమ విధానాలలో ఏదైనా లోపాలుంటే సవరించుకోడానికి ఈ సభ ఉపయోగపడుతుంది. అటువంటి సభలో ఆ హోదాలో మీరు వున్నారు కాబట్టి రాబోయే కాలంలో బడుగు, బలహీన వర్గాల యొక్క సమస్యల మీద మరింతగా చర్చ జరిగేటట్లుగా, ఇంతకు ముందు మంత్రిగారు చెప్పినట్లుగా ఒక మంచి సాంప్రదాయం ఈ దేశంలో వచ్చింది. ప్రతిభా పాటిల్ గారు అక్కడ ఎన్నికైనారు. మేమందరమూ కూడా మద్దతునిచ్చాము. ఇక్కడ మీరు మా అందరి యొక్క మన్ననతో ఒక అత్యున్నతమైన హోదాకు వచ్చారు. రాబోయే కాలంలో మహిళా బిల్లు కూడా మనకు కావాలి. మహిళా ప్రాతినిధ్యం మనకు పెరగాలి. మంత్రివర్గంలో కూడా మహిళా ప్రాతినిధ్యం పెరగాలి. ఇటువంటి ఈ కాలంలో మహిళల యొక్క వాణి కూడా తప్పనిసరిగా సభలో వినిపించడానికి మీ ద్వారా అటువంటి సమస్యలకు న్యాయం జరుగుతుందని మరొక్కసారి సిపిఐ(యం) పార్టీ తరపున మిమ్ములను హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు మీరు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు సిపిఐ పక్షం వైపు నుండి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాము. నాకంటే ముందు మాట్లాడిన పెద్దలందరూ కూడా చెప్పినట్లుగా మీరు ప్రత్యేకంగా, అలాగే స్థానిక సంస్థల నుంచి ప్రధానంగా జిల్లా పరిషత్తు ఛైర్‌పర్సన్‌గా, అలాగే నాలుగుసార్లు శాసన సభ్యురాలిగా ఎన్నిక కావడం అంటే అపార అనుభవానికి నిదర్శనంగా గుర్తింపు వుందని అనడంలో అతిశయోక్తి కాదు. మేడం మీరు ఒక దళిత కుటుంబములో పుట్టి, దళితుల సమస్యలన్నీ కూడా అవగాహన చేసుకున్న వారుగా ఈరోజున అనేకమైనటువంటి సమస్యలు వున్నటువంటి

తరుణంలో వాటి పరిష్కారానికి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ కనబర్చవలసిన ఆవశ్యకత వుందని నేను ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. మీరు శాసన సభ్యురాలిగా మాత్రమే కాకుండా, ఆరోగ్య శాఖా మంత్రిణిగా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రిణిగా అనుభవాలు వున్నాయి. అలాగే మీరు, మీ ప్రతిభకు గుర్తింపుగా అనేక అవార్డులు కూడా పొంది వున్నారు. మీకు పార్టీలో కూడా అనేక గురుతర బాధ్యతలు వచ్చి వున్నాయి. ఇవాళ వున్నటువంటి పరిస్థితులలో మూడు సంవత్సరముల తరువాత ఈ రోజున మీరు డిప్యూటీ స్పీకరుగా ఇక్కడ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఏదైనా ఇది మరింత గురుతరమైన బాధ్యతగా నేను భావిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసన సభకు ఎంతో ఔన్నత్యం, గౌరవం వుంది. ఇటువంటి శాసన సభకు మీరు ఉప సభాపతిగా ఎన్నిక కావడం గర్వ కారణం. అలాగే మీరు నిదానంగా, ఓపికగా అందులో అందరి సమస్యలు కూడా విని, ఎందుకంటే మిమ్ములను ప్యానల్ స్పీకరుగా కూడా ఇక్కడ చూశాము. అందువల్ల మీరు విషయాన్ని అర్థం చేసుకొనే అవగాహన వుందని మాకు విశ్వాసం, నమ్మకం అయితే వుంది. అందువల్ల ఉప సభాపతి అంటే మరింత బాధ్యత ఇనుమడింపబడి వుంది. అందువల్ల ఈ ఇనుమడింపబడిన బాధ్యతలో కూడా మీరు రాణించాలి. గత అనుభవాలన్నీ కూడా మీకు జోడించబడి వున్నాయి కాబట్టి ఈ బాధ్యతలను మీరు మరింత బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తారని ఆశిస్తున్నాము. ఇందాక పెద్దలందరూ చెప్పినట్లుగా ఈ రోజు వున్నటువంటి బడుగు, బలహీన వర్గాలకు సంబంధించినటువంటి, దళితులకు సంబంధించినటువంటి అనేక సమస్యల పరిష్కారమే కాకుండా అపరిష్కృతంగా వున్నటువంటి వాటికి సంబంధించి ఈ శాసనసభలో చర్చకు వచ్చిన సందర్భములో మీరు కొంత ఉదారంగా వ్యవహరిస్తారని, వ్యవహరించాలని, వాళ్లకు న్యాయం జరిగేటటువంటి పద్ధతిలో మనమందరమూ బాధ్యత వహించవలసిన అవసరముందని, అందుకు మీరు తప్పనిసరిగా సహకరించాలి. ఇందాక మిత్రులు చెప్పినట్లుగా రాష్ట్రపతిగా ప్రతిభా పాటిల్ గారు ఎన్నిక కావడం మేమంతా బయట నుండి మద్దతు ఇవ్వడం, ఇక్కడ కూడా మీరు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం మేమందరమూ కూడా బలపర్చడం ఈ రకంగా ఒక మంచి సాంప్రదాయం వున్నటువంటి తరుణంలో మీరు ఉప సభాపతిగా, ఇప్పటిదాకా ఎట్లయితే మీరు మంచి పేరు,ప్రతిష్టలు తెచ్చుకున్నారో, గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లుగా మీకు అనేక అంశాలలో కూడా ప్రావీణ్యత వుందనేది నేను పదే,పదే చెప్పనక్కరలేదు. అవన్నీ అనుభవం నుండి మీరు ఏదైతే తప్పనిసరిగా ఉప సభాపతిగా మీ విధి నిర్వహణలో మరింత రాణిస్తారని, సక్రమంగా నిర్వహిస్తారని, మంచి పేరు ప్రతిష్టలు ఇనుమడింప చేసుకుంటారని ఒక మహిళగా ఈ ఉప సభాపతి పదవికి వన్నె తీసుకువస్తారని చెప్పి నేను ఆశాభావాన్ని వ్యక్తం చేస్తూ, మీకు మరొక్కసారి హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

جناب سید احمد پاشاہ قادری۔ محترمہ ڈپٹی اسپیکر صاحبہ ایم۔آئی۔ایم۔کی جانب سے آندھرا پردیش اسمبلی کے اس اعلیٰ عہدے پر متفقہ طور پر آپ کے انتخاب پر میں مبارکباد پیش کرتا ہوں اور کہ کہنا چاہتا ہوں کہ آج اس ریاست میں یا اس ملک میں اگر سب سے زیادہ مسائل کسی کے ہیں تو وہ مسائل مسلمانوں کے ہیں۔ جو سب سے زیادہ نا انصافیوں کا شکار ہیں وہ مسلمان ہیں۔ اس لئے آپ کا بھی تعلق ایک کمزور طبقہ سے ہیں اور آپ محسوس کرتے ہیں کہ مسلمانوں کے کیا مسائل ہیں۔ میں توقع کرتا ہوں کہ آپ ایوان میں سب کے ساتھ ہم کو بھی ہمارے مسائل پیش کرنے کا زیادہ سے زیادہ موقع دیں گی اور ہمارے ساتھ حکومت کے ساتھ انصاف کرانے میں ہماری مدد کریں گی۔ آپ چونکہ ایک سینیئر رکن ہیں' ہاوز میں چار مرتبہ منتخب ہوئی ہیں' وزیر بھی رہ چکی ہیں' ڈاکٹر بھی ہیں آپ اس عہدے اور اس مقام پر پہنچی ہیں' میں ایم۔آئی۔ایم۔کی جانب سے ہاوز میں آپ کے ساتھ تعاون کا یقین دلاتا ہوں اور آپ کو مبارکباد پیش کرتا ہوں شکریہ۔

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు(పుత్తూరు) ః మేడం, మీరు డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక కావడం అభినందనీయం. మీరు చిత్తూరు జిల్లాలో 1985వ సంవత్సరములో జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా మంచి పేరు తెచ్చుకున్నారు. నాలుగు పర్యాయాలు వేపంజేరి శాసన సభ్యురాలిగా, రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య శాఖా మంత్రిణిగా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖా మంత్రిణిగా పనిచేశారు. మంచి పేరు వున్న వ్యక్తి. బాగా ప్రజలతో మమేకమై, రాష్ట్రంలోని ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ కృషి చేస్తున్న ప్రజా నాయకురాలు. డాక్టరుగా మీరు వృత్తిని ప్రారంభించినప్పటికీ కూడా, రాజకీయాలలో యాధృచ్ఛికంగా దానిని నిలబెట్టుకోగల శక్తి, సామర్థ్యం మీలో వుంది. మీరు డిప్యూటీ స్పీకరుగా రాణిస్తారని, ఇంకా ప్రజా సేవ చేయాలని చెప్పి భగవంతుడిని ప్రార్థిస్తూ మీకు నా అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ(గద్వాల్) ః డిప్యూటీ స్పీకరుగా డాక్టరు కుతూహలమ్మ గారు ఈ రోజు అందరి మద్దతుతో అధిరోహిస్తున్న సందర్భముగా అభినందనలు తెలియజేస్తూ, ఒక డాక్టరుగా సేవలు అందించి రాజకీయాల మీద ఇంట్రస్ట్‌తో, ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యముతో రాజకీయాలలోకి వచ్చి, రాజకీయాలలో కూడా నాలుగుసార్లు ఎంఎల్‌ఏ గా ఎన్నికైనారు. గతంలో వైద్య,ఆరోగ్య శాఖా మంత్రిగా కూడా పనిచేసి, అదే విధంగా talentedగా పొలిటిక్స్‌లోనే కాకుండా, డాక్టరు గానే కాకుండా కల్చరల్ యాక్టివిటీస్‌లో, స్పోర్ట్స్‌లో కూడా చాలా చురుకుగా పాల్గొంటూ వుండేవారు. మొట్టమొదటిసారిగా ఒక మహిళను దేశ రాష్ట్రపతిగా ఎన్నికైనటువంటి సందర్భములో ఇక్కడి మహిళలు అందరూ సంతోషపడుతూ, అదే సందర్భముగా మీరు డిప్యూటీ స్పీకరుగా ఆ స్థానంలో, గౌరవం వున్న ఆస్థానంలో వున్నందుకు మరొక్కసారి మేమందరమూ కూడా సంతోషపడుతున్నాము. ఈ యొక్క సభలో సభా సమయాన్ని వృథా కాకుండా ప్రజా సమస్యల పైన చర్చ జరిగే విధంగా సభను నడిపిస్తూ మహిళా శాసన సభ్యులకు, ఇతర శాసన సభ్యులతో ఏ మాత్రం తక్కువ కాకుండా సమానంగా సమయాన్ని కేటాయిస్తారని మరొక్కసారి మిమ్ములను ఎక్కువగా ఇవ్వాలని, ఎందుకంటే పురుష శాసన సభ్యుల కంటే మహిళా శాసన సభ్యులకు ఎక్కువగా సమయం కేటాయించాలని అంటే 33 శాతం, సభలో కేటాయించే సమయంలో 33 శాతం మహిళా శాసన సభ్యులకు కేటాయించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్)ః ఒక దళిత కుటుంబం నుండి వచ్చిన మీరు డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక కావడం అందరూ స్వాగతించవలసిన విషయం. నాలుగు సార్లు శాసన సభ్యురాలిగా విజయం సాధించిన మీరు ఈ అసెంబ్లీకి ఎన్నిక కావడం, ఈ రోజు డిప్యూటీ స్పీకరుగా ఈ యొక్క పవిత్రమైనటువంటి అసెంబ్లీలో ఆ స్థానంలో కూర్చోవడం నిజంగా గొప్ప విషయం. అనేకమైనటువంటి ప్రతికూల పరిస్థితులలో కూడా మీరు చిత్తూరు జిల్లా నుండి ఎంఎల్‌ఏ గా విజయం సాధించడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికలలో కూడా ప్రముఖ పాత్ర పోషించారు. అప్పుడు ప్రజా ప్రతినిధిగా గెలిచి ప్రజలకు సేవ చేశారు. ఈ రోజు స్వాతంత్ర్య ఫలాలు, అభివృద్ధి ఫలాలు అందడం లేదని, అభివృద్ధి కావడం లేదని అప్పుడప్పుడూ, అక్కడక్కడా వస్తున్నటువంటి అసంతృప్తి, దళిత వర్గాల నుండి వినిపిస్తుంది. ఈ పరిస్థితులలో మీరు డిప్యూటీ స్పీకరుగా ఎంపిక కావడంతో ఆ వర్గాలలో చట్ట సభల పట్ల విశ్వాసం పెరిగి చట్ట సభలు అన్నా, పార్లమెంటరీ వ్యవస్థ అన్నా అందరికీ ఒక కాన్ఫిడెన్స్ మీరు డిప్యూటీ స్పీకరుగా ఎన్నిక కావడంతో తప్పకుండా వాళ్లలో ఏర్పడుతుందనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను.
ఉ.11.30

సామాజికంగా వెనుకబడిన ప్రజలకు ఇటీవల వస్తున్న ఎక్స్‌పెక్టేషన్సును దృష్టిలో పెట్టుకొని ఆయా వర్గాలను కాన్ఫిడెన్సులోకి తీసుకొని ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. వారిని ముందుకు తీసుకురావలసిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీలకు ఉంది. ఈ రోజు ప్రజలు మా స్టేట్, మా రీజియన్, మా జిల్లా, మా పార్టీ, మా కాస్ట్, మా గ్రామం అనే ఎక్స్‌పెక్టేషన్సు ఉన్న పరిస్థితులలో మీ లాంటి వారి నాయకత్వంలో ప్రజలలో ఒక కాన్ఫిడెన్సు క్రియేట్ అవుతుంది. సర్వోన్నతమైన రాష్ట్ర న్యాయస్థానంలో ప్రజల సమస్యలకు దిశా నిర్దేశం చేయాలని ప్రజలు భావిస్తున్నారు. రాజ్యాంగం పట్ల, చట్ట సభల పట్ల , విలువల పట్ల ప్రజలలో గౌరవం తగ్గుతుంది. ఆ చర్చల సరళి మీ ఆధ్వర్యంలో మరింతగా గౌరవం పెంచి చర్చలు , సమస్యలు పరిష్కారం దిశగా ఉపయోగ పడతాయని భావిస్తున్నాను. ఈ పరిస్థితులలో మనందరం స్పీకర్‌గారు, డిప్యూటీ స్పీకరుగారు ఈ చట్ట సభల గౌరవాన్ని పెంచాలి. చర్చల సరళిని గూర్చి రాజ్యాంగ నిబంధనలకు లోబడి మనందరం కలిసి పనిచేయాలని కోరుతున్నాను. మా బిజెపి పార్టీ తరపున మీకు అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

MRS. CHRISTINE LAZARES : Madam, may I take this opportunity to congratulate you on your elevation to the post of Dy. Speaker. Madam, I recall the first day of my tenure here during 1989-1994. where you have made a warm welcome with lot of affection and glad. I am so glad today that as a person, as a Doctor, as a woman, you have not only encouraged many here but you have been a light to your Constituency. 27 years in politics is not a small joke. You have made a very big remark and I always felt so. When you went into all competitions, whether it be on the stage or in sports, it has been very encouraging for each one of us. Madam I hope and pray that God will bless you during your tenure here and give us, the back benchers also a chance. Thank you madam.

శ్రీ పి. రామ చంద్రారెడ్డి (పీలేరు): మేడమ్ మీరు డాక్టర్‌గా, మా నియోజక వర్గంలో అక్కడ ప్రజలలో, మంచి ముద్ర వేశారు. వారందరూ మీరు డిప్యూటీ స్పీకర్ అవడం వల్ల చాలామంది హైదరాబాదు రావడం జరిగింది. మా జిల్లా ప్రజల తరపున మా శాసనసభ్యుల తరపున మేము మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. రాజకీయంగా మీకు చాలా అనుభవం ఉంది. డాక్టర్‌గానే కాకుండా జిల్లాపరిషత్ అధ్యక్షులుగా నాలుగుసార్లు శాసనసభ్యులుగా , మాజీ మంత్రిగా జిల్లాలో మీకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. భవిష్యత్తు రంగాలలో బాగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైన తరువాత జిల్లాలో చాలామంది సంతోషపడుతున్నారని మీకు కూడా తెలుసు. రాజకీయాలలో మీరు చాలా ఆటుపోట్లకు గురి అయి చాలా సీనియర్‌గా ఉన్నారు మీరు. జిల్లాలో ఉన్న గుర్తింపును రాష్ట్ర వ్యాప్తంగా పొందే విధంగా పని చేయాలి. అందరికీ మంచి పేరు వచ్చే విధంగా అందరికీ అవకాశాలు ఇచ్చి బాగా రాణించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భవిష్యత్తు రంగాలలో మీకు ఇంకా మంచి భవిష్యత్తు ఉండాలని భగవంతుని మనసారా ప్రార్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

డా. సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట): మీరు ఒక పవిత్రమైన డాక్టర్ వృత్తి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ఉన్న త శిఖరాలను అధిరోహిస్తూ అందరినీ కలుపుకొని పోతూ వారి మనన్ననలను పొందుతూ ఈ స్థాయికి వచ్చారంటే మీకృషి, పట్టుదల. ప్రజలలో ఉన్న ఆదరాభిమానాలు అని నేను నమ్ముతున్నాను. కొత్తగా ఎన్నికైన ఎమ్ఎల్ఎలకు ఎక్కువ సమయం కేటాయిస్తే బాగుంటుందని కోరుకుంటున్నాను. వారందరూ ఈ సభలో ఏదైనా అంశం మీద మాట్లాడాలని కుతూహలం ఉన్నా సమయం రాలేదని చాలామంది సభ్యులు

చెబుతున్నారు. ఈ కొత్త సభ్యులకు , మహిళ ఎమ్ఎల్ఎలకు ఎక్కువ సమయం కేటాయించాలని ఆశిస్తూ ముగిస్తున్నాను.

SRI KOMIREDDY RAMULU(mETPALLY) : Madam Deputy Speaker, I congratulate you on your elevation as Dy.Speaker. As a Z.P Chairman, as a Legislator, as a best politician, as a best athlete, as a best doctor, as a best actress you did so much. Now madam I wish you all success

I will make a submission, that 3 years are over and still 2 years are left. During the last 3 years we felt that we were marginalized. Myself, Aruna garu, Raja Rao garu, Sashidhar Reddy garu, we all have come to the Assembly with great difficulty. We should get better opportunities. Hopefully you will be looking at us also . Now people started asking us in our Constituencies whether we are going to the Assembly or not.?

Basically the weakest among the weak should be given opportunities. Probably as Z.P Chairman you did your best. Everybody might have got better opportunities Therefore, they have elected you as Legislator not for once but 4 times. You happened to be Minister. You did so much of justice to the people sitting that side. Now as my friend and senior leader Sri T.Devender Goud said elections has been delayed. In telangana there is a saying …….

دیر آئے مگر درست آئے، جو بھی آئے مگر اچھے آئے ۔

ఉ.11-40

As my colleague has rightly said, Dy. Speaker madam, 143 people are newly elected representatives. They should be given more opportunities during these 2 years. They must be given chance to project their grievances.

Another important issues is, if you look at MLA quarters, probably most of the senior leaders might not have come there. The MLA quarters in Hyderabad look like a slum. Even slums are better places. Nobody bothers to go there and see. So much of money has been spent. Several articles have been published in the Newspapers that there is corruption. But, in spite of all these, no body bothers. Madam, I wish that you visit the modern slum in new MLA quarter and modern slum in old MLA quarters places. Let there be criticism or let anybody say anything. Why is it happening like that?

Look at the MLA Quarters canteen, which are supposed to be best maintained. No MLA dares to take food there because we get worst food there. Some Members might support me in this issue and some may oppose me. I appeal that these things should be addressed. People come from villages say what is this quarter? .

You must support Metpalli Madam. Metpally has to be given opportunity, Metpally has to be heard because I have filed nomination on behalf of Metpalli voters. Therefore, I appeal to you that the weakest among the weak should be given more opportunities; women also must be given more opportunities. Your are our custodian. You have come to our rescue. As my colleague Mr.Sashidhar Reddy has rightly said you must protect us and you must also look into the betterment as far as institutionalized things are concerned.

As far as Zero Hour is concerned, when we make an issue in Zero Hour like yesterday when I made an issue in the Zero Hour, there was immediate response from the Government. I appreciate that and wish that the same thing should continue.

I wish you all success as a best women politician, as a best athlete as a best actress, as a best Dy. Speaker. You should also come up in life and I pray God for that. Thank You Madam.

శ్రీమతి ఎల్. లలిత కుమారి(పలమనేరు)ః మేడం, తమరు డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఏన్నికైనందుకు మొట్టమొదట మహిళల తరపున, జిల్లా తరపున మీకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. మీరు మృధు స్వభావులు, ఏదైనా మాట్లాడాలనుకుంటే ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి. అదే విధంగా మీలో గమనించిన ఒక అంశం మీరెప్పుడూ కూడా టెన్షన్‌కు గురికారు. మీ ముఖంలో స్పష్టంగా కనిపిస్తుంది. మీకు మానుంచి ఒక విన్నపం. మీకు ఎంత వత్తిడి ఉన్నా వత్తిడికి గురికాకుండా మహిళలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని, అదే విధంగా మీరు అధ్యక్ష స్థానానికి వన్నె తేవాలని, తెస్తారని ఆశిస్తూ, మహిలళ సమస్యలు ప్రస్తావించడానికి మీరు అవకాశామివ్వాలని, ఇస్తారని కోరుకుంటున్నాను. మీరు మహి ళల పక్షపాతిగా ఉండాలని, మీరు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ దేవుడు మీకు అంతా మంచే ప్రసాదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

•శ్రీ మందాడి సత్యనారాయణరెడ్డి (హన్మకొండ)ః అధ్యక్షా, మిమ్మల్ని ఉప సభాపతిగా ఈ శాసనసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంలో మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మిత్రులు, పెద్దలు చాలా విషయాలు చెప్పారు కావున నేను వాటి జోలికి పోకుండా ఒకటి, రెండు విషయాలు మీ ముందు ఉంచుతాను. శాసనసభకు మనం ఎన్నికై మూడు సంవత్సరాలైంది. మనం ఒకసారి వెనక్కు తిరిగి చూసుకుంటే ఇది ఆంధ్రప్రదేశ్ శాసనసభ అవునా? కాదా? అని అనుమానం వస్తుంది. ఎందుకో శాసనసభా వ్యవహారాల్లో తెలుగు భాష ఆశించిన స్థాయిలో జరగలేదని నా వ్యక్తిగత అభిప్రాయం. ఇక్కడున్న సభ్యుల్లో ఎంత మందికి ఇంగ్లీష్ అర్థమవుతుంది? కొమిరెడ్డి రాములులాంటి పండితులు ఎంత మంది ఈ సభలో ఉంటారు? కాబట్టి ఇంగ్లీష్‌లో వ్యవహారాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఇది మనకు శోభదాయకం కాదు. అధికార భాషా సంఘంవారు అనేక సందర్భాల్లో ప్రభుత్వానికి గానీ, అధికారులకు గానీ విజ్ఞప్తులు చేసింది, హెచ్చరించింది. కానీ ఎందుకో, మన స్పీకరుగారికి కోపం వచ్చినా, సభ్యులకు కోపం వచ్చినా ఆయన ఇంగ్లీష్‌లోకి వెళతారు. నాకు కొంత వరకు మాత్రమే అర్థమవుతుంది. గానీ, చాలా మంది సభ్యులు కూడా నాలాగా ఉన్నారా లేక వారికి అర్థమవుతుందో నాకు అంతుపట్టడంలేదు. ఈ విషయం నాకు చాలా సందర్భాలలో అర్థం కావడంలేదు. ఇంగ్లీష్ అర్థం చేసుకోలేకపోవడంతో మంచి సంఘటనలు వచ్చిన సందర్భంలో ఇంగ్లీష్‌లోకి శాసన సభ వ్యవహారాలు వెళ్లేసరికి మాకు అర్థం కావడంలేదు. మీరు రచయిత అని, కవయిత్రి అని, పాటలు రాశారని నాకు బాగా తెలుసు. తెలుగు భాషకు శాసనసభలో మీరు ప్రాధాన్యమివ్వాలని మనసారా కోరుకుంటున్నాను. కొమిరెడ్డి రాములుగారు ఒక విషయం చెప్పారు. కొత్తగా శాసనసభ్యులుగా ఈ సభకు ఎన్నికైనవారికి అవకాశాలు సరిగా రావడంలేదని. అవకాశాలు వస్తాయో, రావో తెలియడంలేదు. నాకు ఒక అనుమానం ఉంది. ఈ కెమెరాకు కళ్లున్నాయా? లేవా? ఈ కెమెరా కళ్లు ఎందుకు మమ్మల్ని చూపించవు. మీ దగ్గరకు వచ్చి లొల్లిచేసే వారినే చూపిస్తాయి. ఏ విధంగాను మాట్లాడేదానికి అవకాశం రానివారిని ఎందుకు చూపించవు. మమ్ములను కూడా కెమెరాలో చూపిస్తే మా నియోజకవర్గంలోని ప్రజలు మా శాసనసభ్యులు సభలోనే ఉన్నారని

• An asterisk before the name indicates confirmation by the Member.

సంతోషిస్తారు. మాట్లాడడానికి అవకాశం రాని మాలాంటివారిని కనీసం కెమెరాలో చూపిస్తే మా నియోజకవర్గ ప్రజలు మా ఎమ్మెల్యే ఇంట్లో పండుకోలేదు, పైరవీలకు వెళ్లలేదు సభలోనే ఉన్నారని సంతోషిస్తారు. రెండోది మీ హయాంలో మీరు ఒక తల్లిగా, చెల్లిగా, అక్కగా మీరు మమ్ము మందలించినా, అప్పుడప్పుడు అవసరమైన పక్షంలో ఆగ్రహించినా మేం బాధపడం. మీరు డాక్టరుగా మందులు కూడా ఇస్తారు. ఈ పదవి మీకు సరిపోతుంది. ఎందుకంటే మీరు అధ్యక్ష స్థానంలో ఉన్నప్పుడు సభ్యులు పోడియం వద్దకు వచ్చిలొల్లి చేసేవారు కూడా రాకపోవచ్చు. ఎందుకంటే అధ్యక్ష స్థానంలో అక్క ఉందని, తల్లి ఉందని, చెల్లి ఉందని పోడియం వద్దకు రారు. మీరు సభా సాంప్రదాయాలను చక్కగా పాటించాలని, మీ హయాంలో ఈ సభా గౌరవాన్ని పెంచాలని, ఈ స్థానం నుంచి మీ వ్యక్తిత్వం మరింత వికసించాలని, మీరు భవిష్యత్తులో ఇంకా పెద్ద పెద్ద పదవులకు ఎదగాలని, మీకు ఆయురారోగ్యాలు కలగాలని తిరుపతి వెంకన్నను, యాదగిరిగుట్ట నరస్సను కోరుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ ఎం .సత్యనారాయణరావు(కరీంనగర్)ః అధ్యక్షా, మీరు డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నిక కావడానికి ఇన్ని రోజులు పట్టింది. గతంలో కూడా మీకు ఈ అవకాశం వచ్చినపుడు మీరు ఇష్టపడలేదని నాకు తెలుసు. నేను కూడా మీకు చాలా సార్లుఈ పదవి తీసుకోమని చెప్పడం జరిగింది. నేను ఢిల్లీ నుంచి ఇక్కడకు రాలేదా. అదే విధంగా ఇవన్నీ జరుగుతున్నాయని మీకు చెప్పడం జరిగింది. మీరు ఈరోజు డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం నాకు చాలా సంతోషంగా ఉంది. మీరు చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నికైనపుడు నేను ఏఐసీసీ జనరల్ సెక్రటీగా ఉన్నాను. అప్పుడు ఆమె ఒక చరిత్ర సృష్టించింది. మీకు జ్ఞాపకం ఉందో, లేదో గానీ నాకు జ్ఞాపకం ఉంది. ఆ చరిత్ర ఏమిటంటే మీరు చిత్తూరు జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఎన్నికైనందుకు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని, సి.దాస్‌గారిని మీకు మద్దతిచ్చారని కిరణ్‌కుమార్‌రెడ్డిగారి నాయన సస్పెండ్ చేయడం జరిగింది. ఆ తరువాత వారికి టికెట్ కూడా ఇవ్వలేదు. దేవేందర్‌గౌడ్‌గారూ, మా పార్టీలో ఆయన సస్పెండ్ అయితే రక్షించింది నేను. ఈ రోజు జ్ఞాపకం చేసుకుంటే బాగుంటుంది. మీరు చిన్న వయసులో డాక్టరుగా జీవితాన్ని ప్రారంభించి బాగా రాణించారు. జిల్లా పంచాయత్ ఛైర్ పర్సన్‌గా మీరు విజయవంతంగా పనిచేసారు. ఆ విషయాన్ని చిత్తూరు జిల్లావారందరూ నన్ను కలిసినపుడు చెబుతుంటారు. మీరు నాలుగుసార్లు శాసనసభ్యులుగా ఎన్నికై, రెండు సార్లు మంత్రిగా పనిచేశారు. మీరు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్‌గా ఉన్నప్పుడు నేను ఏఐసీసీ జనరల్ సెక్రటరీ హోదాలో మీ జిల్లాకు ఎన్నో సార్లు రావడం జరిగింది.

ఉ.11.50

మరి మీ దగ్గరకు కూడా రావడం జరిగింది. మీరు చేసిన మంచి పనులు చూశాను. ఎంతో సంతోషించాను. నేను ఎక్కువ సమయం తీసుకోను. సంతోషించవలసిన విషయం ఏమిటంటే మీరు అక్కడ కూర్చొన్నారు. మహిళా ప్రతినిధిగా అక్కడ కూర్చొన్నారు. అయితే నాదొక్కటే అభిలాష. నాకిప్పుడు 74 ఏళ్లు, ఇంకో పదేళ్లు బతుకుతాను అనే నమ్మకం నాకు ఉంది. కాబట్టి రాబోయే పది సంవత్సరాల్లో అసెంబ్లీలో కాని, పార్లమెంటులో కాని 50 శాతం మహిళా ప్రతినిధులు ఉండాలన్నది నా కోరిక. ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే నేను ఈ ఇష్యూని టేకప్ చేశాను. ఆమెతో చెప్పాను--మీరు ఎంతో పవర్‌ఫుల్ ప్రైమ్ మినిస్టర్. కాబట్టి మీ హయాంలోనే మహిళలకు చట్ట సభల్లో తగిన ప్రాతినిధ్యం లేకపోతే ఎట్లా, తప్పనిసరిగా 50 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలి అని కోరాను. అది తప్పకుండా జరుగుతుంది. దేవేందర్‌గౌడ్‌గారూ, మనమంతా ఒకసారి మొత్తం అధికారాన్ని మహిళలకే అప్పజెప్పి మనమంతా కూర్చొందాము. అధికారాన్ని వారి చేతిలో పెడదాం. ఇప్పుడు చూడండి, స్థానిక సంస్థల్లో మహిళా ప్రతినిధులు

చాలా చక్కగా పనిచేస్తున్నారు. పావలా వడ్డీ పథకం కింద ఇచ్చే రుణాలను వారు సరిగా వినియోగించుకుంటున్నారు. ఎంతో అభివృద్ధి చేస్తున్నారు. చక్కగా కుటుంబాల్ని పోషించుకుంటున్నారు. నేను చదువుకునే రోజుల్లో లేచింది మహిళా లోకం అనే పాట ఉండేది. ఆ పాట ఇప్పుడు నిజం కాబోతున్నది. అదే విధంగా రాజీవ్‌గాంధీగారు స్థానిక సంస్థల్లో 33 శాతం సీట్లను మహిళలకు ఇచ్చారు. అయితే పార్లమెంటులోనూ, శాసనసభల్లోనూ కూడా అది రావాలి. దానికి మీరంతా పోరాటం చేయండి. ఈ సభను దిగ్విజయంగా నడపండి. మీరు, మేము, బాబుగారూ అంతా పాత స్నేహితులమే. కాబట్టి సభలో ఎటువంటి గొడవలు లేకుండా సభను శాంతియుతంగా నిర్వహించండి. గతంలో మేము కూడా ఆందోళనలు చేశాము. అప్పుడు దేవేందర్ గౌడ్‌గారు హోమ్ మినిస్టర్, నేను పిసిసి ప్రెసిడెంటును. నన్ను కూడా ఆయన దెబ్బలు కొట్టించారు. దేవేందర్‌గౌడ్ --నువ్వు మమ్మల్ని కొట్టావు. ఈ విధంగా దెబ్బలు తినడం సహజమైన విషయం. నిన్న దయాకర్‌రావు చూపిస్తున్నాడు నాకు ఇక్కడ కొట్టారు, అక్కడ కొట్టారని. కాబట్టి ఇవన్ని సహజమైనవే. సభను శాంతియుతంగా నడిపించే పరిస్థితులు మీరు కల్పించాలి. ఆ విధంగా కల్పించే శక్తి మీకు ఉందని నేను అనుకుంటున్నాను. మీరు ఈ సభను సక్సెస్‌ఫుల్‌గా నడిపించాలని కోరుతున్నాను. మీకు ఇంకా చాలా వయస్సు ఉంది. నా మాదిరిగా ముసలి వాళ్ళు కాదు. ఇంకా మీకు చాలా భవిష్యత్తు ఉంది. కాబట్టి దీని కన్నా ఇంకా పైకి ఎదగాలి. వీకర్ సెక్షన్స్ నుండి అనేక మంది చదువుకున్న వాళ్లు వస్తున్నారు. డాక్టర్లు ఉన్నారు. ఈ సభలో చూస్తే ఇద్దరు డాక్టర్లు ఉన్నారు. ఒకరు గీతమ్మ, మరొకరు కుతూహలమ్మ.....

(అంతరాయం)

ఇప్పుడే ప్రభావతమ్మ ఒక సీక్రెట్ నాకు చెప్పారు. నా పక్కన కూర్చొన్న వారికి పదవులు వస్తాయంట. అరుణమ్మ మొన్నటి వరకు నా పక్కన కూర్చొండే. ఆమె మంత్రి అయింది. ఆ తరువాత మీరు కూర్చొన్నారు. మీరు డిప్యూటీ స్పీకర్ అయ్యారు. కాబట్టి ఇక ముందు ఎవరు మంత్రి కావాలన్నా నా పక్కన కూర్చొంటే.....

(సభలో నవ్వులు)

ఆమె చెప్పిన ప్రకారం మీకు పదవులు వస్తాయి.

మీరు డిప్యూటీ స్పీకర్‌గా విజయవంతంగా ఈ సభను నడిపించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మేడమ్ డిప్యూటీ స్పీకర్, మీకు మనఃస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియచేసుకుంటున్నాను. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ఈ సభలో ఉన్న 294 మంది సభ్యులు డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా మిమ్మల్ని ఎన్నుకున్న సందర్భంగా నాకు చాల సంతోషం కల్గుతోంది మేడమ్. చిత్తూరు జిల్లాకు మూడు సంవత్సరాలపాటు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా పనిచేసే అవకాశం నాకు కల్గింది. మీతో కలిసి పనిచేశాము. మీ చిత్తూరు జిల్లాలోనూ, మీ నియోజకవర్గంలోనూ మీ యొక్క యాక్టివిటీస్‌ను నేను పర్సనల్‌గా చూశాను. 28 సంవత్సరాల క్రితం మీరు యూత్ కాంగ్రెస్‌లో చేరి రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. ఆ తర్వాత అనేక పదవులు చేపట్టారు. కోఆప్టెడ్ మెంబర్‌గా మీరు జిల్లా పరిషత్ ఛైర్మన్ అయ్యారు. అదే విధంగా వేపంజరి నియోజక వర్గం నుండి నాలుగు సార్లు ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నికై చాలా సమర్థవంతంగా మీరు మీ బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా గతంలో మీరు పనిచేశారు. అప్పట్లో మేము కూడా ఇక్కడ శాసనసభ్యులుగా ఉన్నాము. అనేక కమిటీల్లో మీరు పనిచేసి,

అపారమైన అనుభవాన్ని గడించారు. మీ నియోజకవర్గం రిజర్వుడు నియోజకవర్గమైనప్పటికీ, మీరు బలహీన వర్గాలకు రిప్రజెంట్ చేస్తున్నప్పటికీ, నియోజకవర్గమంతటా పూర్తిగా ఆమోదం పొంది ఉన్న నాయకురాలు మీరు. వాళ్లా, వీళ్లా అన్న తేడా లేకుండా అన్ని వర్గాల వారిని మీరు ఆదరించడం, వాళ్లు మిమ్మల్ని ఆదరించడం చూశాను. నేను మీరు కలిసి మీ జిల్లాలో చాలా మంది ఇంటికి వెళ్లాము. అప్పుడు మిమ్మల్ని ఒక ఆడపడచు మాదిరిగా ప్రతి ఒక్కరు ఆదరించడం నేను చూశాను. ఒకటైతే నాకు అనిపిస్తోంది ఈ సభ యొక్క హుందాతనాన్ని పెంచగల్గుతారని. ఈ సభా కార్యకలాపాల్ని సమర్థవంతంగా నిర్వహించడంలో మీరు ఒక guiding force గా ఉంటారు అనే దాంట్లో నాకు ఏ మాత్రం అనుమానం లేదు. మీకు ఉన్న 28 సంవత్సరాల అపార రాజకీయ అనుభవంతో తప్పకుండా పరిస్థితుల్ని సరిదిద్ది, ఎవరి లిమిటేషన్స్ వాళ్లకు చెప్పి, ఈ సభను దిగ్విజయంగా నడుపుతారనే విశ్వాసం ఉన్నటువంటి వాడిని నేను. కాకపోతే ఇక్కడ ఒక్క విషయం చెప్పాలి. చిత్తూరు జిల్లాలో పొలిటికల్ యాక్టివిటీస్‌లో ఇక మీరు లేకపోవడం అన్నది ఒక నష్టంగానే అనిపిస్తోంది మాకైతే. ఎందుకంటే ఇక మీది జైలు జీవితమే. రాజకీయపరంగా మీకు పెద్దగా యాక్టివిటీస్ ఉండవు. పొలిటికల్ యాక్టివిస్ట్‌గా అది నష్టమే అని నాకనిపిస్తోంది. ఏది ఏమైనప్పటికీ మీకు వచ్చిన ఈ అవకాశం ద్వారా రాబోయే రెండు సంవత్సరాలు స్పీకర్ యొక్క హ్యాండ్స్ స్ట్రెంథన్ చేస్తూ ఈ సభను సమర్థవంతంగా జరిపించడానికి మేమందరం మీకు సహకరిస్తాము.

మీరు కేవలం పొలిటిషన్‌గానే కాకుండా, మీ యొక్క సామాజిక సేవను గుర్తించి 22 అవార్డ్స్ మీకు వచ్చాయి. నిజంగా అది సామాన్యమైన విషయం కాదు. మహిళా రత్న అని, అంబేద్కర్ సేవా రత్న అని రాష్ట్ర స్థాయిలోనూ, జాతీయ స్థాయిలోనూ ఇలా 22 అవార్డులు అందుకున్నారు. అంతేకాకుండా పెద్ద పెద్ద వాళ్లు --కుముద్‌బెన్ జోషి, కృష్ణకాంత్, జయలలిత, విజయభాస్కర రెడ్డి వంటి వాళ్ల నుండి మీరు అవార్డులు తీసుకున్నారు. అదే విధంగా మీరు మంచి రచయిత్రి కూడా. గతంలో అపొజిషన్‌లో ఉన్నప్పుడు మీరు మా వెనక ఉండేవారు. అప్పటికప్పుడు కవిత్వాలు వ్రాసేవారు.

మ . 12 . 00

ఇక్కడ సభలో చర్చలు జరుగుతుంటే మీరు , మారెప్పగారు కూడా ఆ విధంగా కవితలు చెప్పేవారు . అతనికంటే మీరు ఎక్కువగా కవితారూపంలో రాసి ఇచ్చి , ఇక్కడ టైర్‌నెస్ అనిపించకుండా, బోర్ కొట్టకుండా ఎప్పుడూ మెంబర్స్ యాక్టివ్‌గా వుండేవిధంగా మీరు చూచేవారు . సభలో ఎప్పుడూ సీరియస్‌గా కాకుండా మా సత్యనారాయణగారు, సత్యనారాయణ రెడ్డిగారు నవ్విస్తుంటారు . మిమ్ములను రిక్వెస్ట్ చేసేది అటువంటి వారికి అప్పుడప్పుడు అవకాశం ఇవ్వండి . చాలా సీరియస్‌గా సభ ఉన్నపుడు అలాంటివారికి అవకాశం ఇస్తే కొంత డైవర్షన్ జరిగి గాడిలోపడే అవకాశం ఉంటుంది . ఏది ఏమైనపపటికీ రాష్ట్రప్రజలు ఈ సభద్వారా చాలా ఆశిస్తున్నారు . అనేక కార్మక్రమాలు చట్టాలు, విధానాలు సక్రమమార్గంలో ప్రజలకు చేరువ కావాలి . దానికి ఈ శాసనసభ వేదిక కావాలి . రాబోయే రెండు సంవత్సరాలలో కూడా ప్రజలకు విశ్వాసం పెంచే రీతిలో ప్రభుత్వ కార్యక్రమాలు సవ్యంగా ఉండాలనీ, ప్రతిపక్షం కూడా మేము ఏమన్నా తప్పులు చేస్తుంటే దాని లిమిటేషన్స్, వారికి కూడా మమ్ములను ఎక్స్‌పోజ్ చేసే రీతిలో సభ జరగాలని కోరుకునే వాళ్లలో నేను ఒకడిని . అత్యున్నతమైన అవకాశం మీకు వచ్చింది . ఆ స్థానానికి గౌరవాన్ని మీరు పెంచగలుగుతారనే విశ్వాసం నాకు ఉంది . I wish you grand success in your endeavor.

శ్రీమతి పి . అరుణ (గజపతినగరం ): అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఏకగ్రీవంగా ఉపసభాపతిగా ఎన్నికయినందుకు మీకు మహిళల తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను, మీరు ఒక జడ్‌పి ఛైర్మన్‌గా శాసనసభ్యురాలిగా మంత్రిగా డాక్టరుగా పదవులలంకరించుతూ ఈరోజు ఉప సభాపతిగా కూడా ఎన్నికైనారు. ప్యానల్ స్పీకర్‌గా ఉన్నపుడు కూడా మహిళలకు అవకాశం ఇవ్వడం జరిగింది . అదేవిధంగా నిష్పక్షపాతంగా ప్రతిపక్షం ఏదైతే చెబుతుందో అవన్నీ దృష్టిలో పెట్టుకుని వ్యవహరించి ఈ సభా గౌరవం ఇనుమడింపజేయాలని ఒక మహిళగా కోరుతున్నాను . ప్రతిపక్షంలో ఏ సమస్య ఉన్నా, ప్రజల ఆందోళనను , సమస్యలను వివరించడానికి ప్రతిపక్ష పార్టీ ముందుకు వస్తుంటే దానిని మీరు అర్థం చేసుకునే రీతిలో ప్రతిపక్షాలకు ఎక్కువ అవకాశం కల్పించాలని కోరుతున్నాను . ఒక మహిళా పక్షపాతిగా చాలా సమస్యల పట్ల నేను మొట్టమొదట 89 లో శాసనసభ్యురాలని అయినప్పుడు మీరు వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రిగా ఎన్నో కార్యక్రమాలు ఆనాడు మీరు చేపట్టడం జరిగింది . ఆ రోజు కొన్ని సమస్యలు వచ్చినపుడు మీ దగ్గరకు వస్తే మాకు మంచి అవకాశం ఇచ్చి నిష్పక్షపాతంగా చేయడం జరిగింది . అదేవిధంగా మహిళా పక్షపాతిగా మీరు రావడం మహిళలకు గర్వకారణమని తెలియజేస్తున్నాను . మహిళలు అన్ని రంగాలలో ముందుండాలనే ఆలోచనతో మహిళలకు ఎన్నో అవకాశాలు ఇస్తున్నారు . ఈ సారి శాసనసభలో మీరుండి మూడు సంవత్సరాలు పూర్తయింది . నాలుగవ సంవత్సరం వచ్చింది . ఇప్పటికయినా ప్రభుత్వం మీకు ఏకగ్రీవంగా ఇవ్వడం జరిగింది . ప్రభుత్వం ఇప్పటికయినా ముందుకు వచ్చి ఉప సభాపతిని పెట్టడం ఆనందించదగిన విషయం . దీనిని సద్వినియోగం చేసుకుని ప్రతిపక్షంలో ఉన్న మహిళతకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని కోరుతున్నాను . మహిళా సమస్యల పట్ల ఎప్పుడు చేయి ఎత్తినా కూడా ఒక అవకాశం కల్పించాలని చెప్పి ఈ సభాముఖంగా కోరుతున్నాను . మరొకసారి మీకు ఆ స్థానానికి అవకాశం కలిగినందుకు అభినందనలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు): మేడమ్ స్పీకర్ , ఈరోజు డెప్యూటీ స్పీకర్‌గా మిమ్ములను ఎన్నిక చేయడం , మీరు ఆ స్థానాన్ని అధిరోహించడం ఎంతో సంతోషకరమైన విషయంగా విమ్ములను అభినందిస్తున్నాను . చాలా లేట్‌గా నయినా దళిత వర్గం నుండి మిమ్ములను ఈ స్థానంలో డెప్యూటీ స్పీకరుగా ఎన్నిక చేయడం అభినందించదగిన విషయం . అందుకు సిపిఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ నుండి విప్లవ అభినందనాలు తెలియజేస్తున్నాను . ఇప్పటివరకు మా ముందు మాట్లాడిన పెద్దలు అంతా కూడా సభను సజావుగా నడిపించాలనే భావాన్ని వ్యక్తం చేశారు . చాలా సంతోషం . అట్లాగే మన సభ సజావుగా సాఫీగా జరగడానికి మీరు తోడ్పడాలని కోరడం అభినందనీయం . అయితే మనం చూస్తున్నము . ఇప్పటివరకు జరిగిన సభా కార్యకలాపాలను . నాకు అనిపించింది ఏమిటంటే సభ సజావుగా జరగాలంటే సభలో వున్న సభ్యులంతా కూడా మంచి అవగాహనతో ఉండాలి . అట్లా ఉన్నపుడే ఇది సాధ్యమవుతుంది అనిపిస్తుంది . అధ్యకులుగా వున్నవారికి రూల్స్, పద్ధతులు ఉంటాయి, దానిని మనం గౌరవించాలి అనే పద్ధతి నాకయితే నిన్న మొన్న కనిపించలేదు . ఆ విధంగా ఉంటే మీరు గానీ మన స్పీకరుగారు గానీ ఇంకా ఎవరన్నాగానీ సవ్యంగా జరగడానికి అవకాశం ఉంటుందనేది అర్థం అవుతున్నది . మహిళగా వున్నారు కాబట్టి మహిళా సభ్యులకు అవకాశం ఇవ్వాలనీ, అసలే సమయం రాని వారు మాకు అవకాశం వచ్చేవిధంగా చూడాలనీ సభకు సంబంధించిన విషయాలు చాలా చెప్పారు . మీరు డాక్టర్లు పేషెంటు మరణ పరిస్థితిలో ఉంటే రక్షించడం కోసం ప్రయత్నించేసే ప్రత్యేకత కలిగిన డాక్టరుగా

గుర్తింపు ఉన్నవారు . ఆ విధమైన పద్ధతిలోనే మన హౌస్‌ను కూడా ఆ విధంగా రక్షించడానికి , ఆ విధంగా తీసుకుని రావడానికి ప్రయత్నం చేయాలి . అందుకు ముఖ్యమంత్రిగారు మాట్లాడేప్పుడు చెప్పారు . మీకు సంబంధించి హిస్టరీ పూర్తిగా చెప్పారు . ఇంత ప్రత్యేకత కలిగిన వ్యక్తిగా మీరు ఉన్నందుకు మంచి భావంతో ఒక దళిత సభ్యురాలిని డెప్యూటీ స్పీకరుగా ఎన్నుకునేందుకు , ఆ విధంగా ఆలోచన చేసి ఈ ప్రభుత్వం, కాంగ్రెస్‌పార్టీ ఇన్నిరోజులు డెప్యూటీ స్పీకరు ఎన్నికకు ఇంతసమయం దీసుకున్నారా అనిపిస్తుంది . లేటుగా నయినా ఒక మంచి నిర్ణయం తీసుకున్నందుకు మిమ్ములను డెప్యూటీ స్పీకరుగా ఎన్నిక చేసినందుకు మరొకసారి విప్లవాభినందనలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .

శ్రీమతి వి . సునీతా లక్ష్మారెడ్డి (నర్సపూర్)ః అధ్యక్షా, ఒక మహిళ గా ఉన్నతమైన స్థానానికి మీరు ఎంపిక కావడం నిజంగా చాలా సంతోషదాయకం . ఈ సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను . ఒక డాక్టరుగా తన వృత్తిని నిర్వహించుతూనే ఇంకా ప్రజలకు ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రాజకీయప్రవేశం చేసి జడ్‌పి ఛైర్మన్‌గా ఎంఎల్‌ఏ గా మంత్రిగా ప్యానల్ స్పీకరుగా తనను నమ్ముకున్న పేద బలహీన బడుగు వర్గాల అభ్యుదయం కోసం మీరు అహర్నిశం కృషిచేసిన వారు . ఈరోజు మీకున్న అనుభవంతో మీరు సాధించుకున్న గుర్తింపుతో డెప్యూటీ స్పీకరుగా అందరి సభ్యుల అనుమతితో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది . అందరూ చెప్పినట్లు మీరు కూర్చున్న స్థానం అంత ఈజీ కాదు . కాబట్టి మీకు ఓపిక, సహనం చాలా ఉండాలి . ఆ విధమైన క్వాలిటీస్‌తో ఈ సభను శాంతియుతంగా, హుందాగా నడిపించాలని ఆ భగవంతుడు మీకు మంచి శక్తిని ఇవ్వాలని కోరుకుంటూ ఈ రోజు మహిళా రాష్ట్రపతిగా మన ప్రతిభా పాటిల్ ప్రమాణస్వీకారం చేస్తున్న తరుణంలో మన డెప్యూటీ స్పీకరుగా మీరు రావడం పట్ల హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను .
మ.12.10

శ్రీ ఎం.మారెప్ప ః మేడమ్ స్పీకర్, మీరు ఉపసభాపతిగా ఎన్నిక అయినందుకు ప్రత్యేకంగా అభినందన సుమాంజలి తెలియజేస్తున్నాను. మీరు కష్టపడి, ఒక డాక్టరుగా, ఒక మంత్రిగా, ఒక జిల్లా పరిషత్తు చెయిర్‌పర్సన్‌గా అంచెలంచెలుగా ఎదుగుతూ, భావి తరాలకు ఒక మార్గదర్శిలా, అణగారిన వర్గాల నుంచి మీరు ఒక కవయిత్రిగా, సాంస్కృతిక కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ కూడా ఒక ప్రక్క మాలాంటి వారికి ఒక ఫ్రెండ్‌గా, ఒక ఫిలాసఫర్‌గా, గైడ్‌గా అంచెలంచెలుగా ఎదుగుతూ ఒక ప్రత్యేకమైన పదవికి ఎంపిక అయినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ప్రత్యేకంగా వై.ఎస్. పాలనలో వయస్సు వున్న వారికి, వైజ్ వున్న వారికి, ఒయాసిస్‌లా వున్న వారికి, ప్రతిభకు, గిఫ్ట్ వున్న వారికి లిఫ్ట్ ఇస్తే, వారు థెఫ్ట్ కారు అనే రూపంలో చేయాలని కోరుతున్నాను. అవకాశం ఇచ్చి, ఆశ్రయం ఇచ్చి, సౌకర్యాలు కల్పిస్తే, అవుతారు ఏ ఆధారమూ లేని అనాధ అయినా ఇలలో మంచి మనిషి. సృ ష్టిలో అందరూ సమానులే. ప్రతి ఒక్కరిలో వుంటుంది ఒక జ్ఞాన జ్యోతి. ఆ జ్యోతిని వెలిగించేవారు లేకనే అగాధమవు గాఢాంధకారంలో గతి లేక మతి లేక, స్థితి లేక, శక్తి లేక, యుక్తి లేక, భుక్తి లేక, ముక్తి లేక జీవన స్రవంతిలో ఏమవుతారో భావి తరాలు ఎరుగని ఆ మంచి మనిషి అన్న విధంగా రాణించాలని ఒక సోదరుడిగా, మీ యొక్క అభిమానాన్ని పొందిన వ్యక్తిగా, మీరు అంచెలంచెలుగా ఎదగాలని, మీ యొక్క డైరక్షన్, దశ, దిశ

మహిళా లోకానికి అణగారిన వర్గాలకు ఎక్కువ అవకాశాలు కల్పించాలని కోరుకుంటూ మీకు భగవంతుడు మంచి ఆయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పి.సుజాత (ఆచంట): థాంక్ యు మేడమ్. ముందుగా మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఎన్నికైనందుకు మీకు ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను. మీ 25 సంవత్సరాల రాజకీయ జీవితాన్ని చూస్తే కనుక ఒక మహిళగా మీరు చాలా కష్టాలు పడి, ఒక ఉన్నత ఆశయంతో, పట్టుదలతో, ఈ స్థాయికి ఎదగడం మహిళా లోకానికి గర్వ కారణం, మేము ఆ విషయంలో ఆనందిస్తున్నాము, గర్విస్తున్నాము. మా రాజకీయ జీవితాన్ని మీ రాజకీయ జీవితంతో పోల్చి చూస్తే, మాది కేవలం 3 సంవత్సరాల రాజకీయ జీవితం మాత్రమే.

మరి మీతో వున్న ఈ 3 సంవత్సరాల పరిచయంలో మమ్మల్ని అందరినీ నవ్విస్తూ, ఎంకరేజింగ్‌గా మాట్లాడుతూ హుషారుగా వుండడం చూస్తే, మీ కోసం మాట్లాడాలని ఉత్సాహం ఎక్కువైంది. అందుకోసమే అవకాశం ఇవ్వమని అడిగాను. మీరు అన్ని రకాలుగా అభివృద్ధిలోకి వచ్చి మహిళా లోకానికి ఆదర్శంగా నిలిచారు. గతంలో కూడా గౌరవ చంద్రబాబు నాయుడు గారు కూడా ఒక దళిత మహిళను స్పీకర్‌గా చేసి చరిత్ర సృష్టించి అటు మహిళల హృదయాలలో ఔన్నత్యం చాటుకోవడం జరిగింది.

ఆ దిశగానే ఇప్పుడు కూడా ఒక దళిత మహిళ డెప్యూటీ స్పీకర్ కావడం పట్ల మేము సంతోషిస్తున్నాము. మీరు రచయిత్రి అని గౌరవ సభ్యులందరూ మాట్లాడితే తెలిసింది. యాక్టర్ అయి డాక్టర్ కావాలని, డాక్టర్ అయి యాక్టర్ కావాలని అనుకుంటూ వుంటారు. మీరు డాక్టర్ అయి అన్ని రంగాలలో కళలను ప్రదర్శించి, అవార్డులను కూడా తీసుకున్నారని ఇక్కడి సభ్యులు చెప్పడం జరిగింది. దానికి కూడా ఆనందిస్తున్నాము. కల్చరల్ యాక్టివిటీస్‌లో మీ పాత్ర చూస్తే, మీరు ఒక రచయిత్రి గానే కాకుండా పేరడీ సాంగ్స్ కూడా బాగా వ్రాస్తారు. మీరు ' గాజువాక పిల్ల ' పాటకు బాగా పేరడీ వ్రాసి అందరి హృదయాలలో ఒక మంచి లిరికిస్టుగా పేరు తెచ్చుకున్నారు. స్పోర్ట్స్ విషయంలో 50 ఇయర్స్ అబవ్‌లో చూస్తే, ఫస్ట్ ప్రైజెస్ అన్నీ మీకే వచ్చాయి, దానికి కూడా చాలా సంతోషించాము.

ఎక్కడ చూసినా కుతూహలమ్మే, వేరే వారికి అసలు ప్రైజులే లేవు. మీరు అన్ని విషయాలలో కూడా నెం.1 గా నిలిచారు. అసెంబ్లీలో కూడా ప్రతిపక్షాలకు దయచేసి ఎక్కువ అవకాశాలను ఇచ్చి, మా గొంతును మీరైనా నొక్కకుండా మా వైపు ఎక్కువగా చూడండి, అటు వైపు కూడా కొంచం కంట్రోల్ చేయాలని మనస్ఫూరిగా మిమ్మల్ని కోరుతున్నాను. ముఖ్యంగా మా కొత్త సభ్యులు 143 మంది వున్నాము. మా నియోజక వర్గ సమస్యలు అనేకం వుంటాయి. కనీసం చెయిర్‌లో మీరు వున్నప్పుడైనా జెంట్స్ కన్నా మన మహిళలకే ఎక్కువగా అవకాశాలు ఇచ్చి, మా చర్చలు పూర్తయ్యే వరకూ సహకరించాలని మనస్ఫూర్తిగా కోరుతూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు నమస్కారాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం.వెంకట రమణారావు : అధ్యక్షా, మీరు స్టూడెంట్ లీడర్‌గా, కల్చరల్ యాక్టివిటీస్‌లో ఒక గొప్ప ఆర్టిస్ట్‌గా, మెడికల్ కాలేజ్‌లో ఒక ఆర్టిస్ట్‌గా, డాక్టర్‌గా, జిల్లా పరిషత్ చెయిర్‌పర్సన్ అయి ఆ తరువాత 4 సార్లు శాసన సభ్యురాలిగా ఎన్నికై ఈ రోజు అత్యున్నతమైన డెప్యూటీ స్పీకర్ పదవిని అలంకరించినందుకు అభినందనలు. తమకు ఈ చక్కటి అవకాశాన్ని కల్పించిన శాసన సభ్యులందరికీ హృదయ పూర్వకమైన కృ

తజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఆడబిడ్డకు ఒక ఉన్నత స్థానం కల్పించినందుకు ఈ శాసన సభ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఢిల్లీలో ప్రతిభా పాటిల్ గారు కూడా ఈ రోజే రాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసారు. ఆడవారికి పెద్ద పీట వేసిన ఘనత భారత దేశంలో అక్కడ ఢిల్లీకి, ఇటు ఆంధ్రప్రదేశ్‌కూ దక్కిందని, మీకు భవిష్యత్తులో ఇంకా మంచి జరగాలని మా ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి.శశిధర్ రెడ్డి : అధ్యక్షా, యువజన కాంగ్రెస్‌లో పని చేసిన మీరు ఈ రోజు ఆంధ్రప్రదేశ్ శాసన సభకు బహుశ నాకు తెలియక పొరపాటు మాట్లాడితే సరిదిద్దుకుంటాను, మొట్టమొదటి మహిళా డెప్యూటీ స్పీకర్ అనుకుంటాను, ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు, అభినందనలు, అభివందనాలు.

ముఖ్యంగా నేను కోరేది ఒక్కటే. ఈ 12వ శాసన సభకు 143 మంది నవ, యువ శాసన సభ్యులను గెలిపించిన ఏకైక శాసన సభ ఇది. నవ, యువ శాసన సభ్యులను మీరు ఎంకరేజ్ చేస్తూ ఎక్కువగా అవకాశాలు ఇచ్చినట్లయితే, మా నియోజకవర్గ సమస్యలు కాని, ఈ రాష్ట్రంలో వున్న విద్యార్థుల, యువకుల సమస్యలను మీ ద్వారా అటు ప్రభుత్వానికీ, ఇటు ప్రజా లోకానికీ తీసుకు వెళ్లడానికి అవకాశం వుంటుంది కాబట్టి ఆ విధంగా మాకు అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నాను.

గతంలో మా తండ్రిగారైన పటోళ్ల నారాయణ రెడ్డి గారు మెదక్ నియోజక వర్గం నుంచి శాసన సభ్యులుగా వున్నపుడు మీరు పనిచేసిన విషయాన్ని గుర్తు చేస్తూ, ఒక్క విషయాన్ని నేను చాలా బాధా తప్త హృదయంతో మాట్లాడుతున్నాను. మన ఎం.ఎల్.ఏ. హాస్టల్ పరిస్థితి గురించి, అక్కడి సమస్యలను గురించి అనేక సందర్భాలలో మన సెక్రటరీ గారి దృష్టికి కూడా తీసుకెళ్లాను కాని ఫలితం లేకపోయింది. మీరైనా మా తల్లిగా, ఒక సోదరిగా, మా ఆర్తనాదాలను మంచి హృదయంతో స్వీకరించి మా సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నాను.

ప్రతి క్షణం సభయొక్క, సభ్యుల యొక్క గౌరవాన్ని కాపాడుతూ మాకు అవకాశాలను ఇస్తూ వుంటారని ఆశిస్తూ మీకు మరొక్కసారి అభినందనలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.
మ.12.20

శ్రీ జి. సూర్యారావు: మేడమ్ డెప్యూటీ స్పీకర్, మొట్టమొదటగా, తమరు ఆ స్థానంలో కూర్చున్నందుకు నేను హృదయపూర్వకంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. మీరు ఆ స్థానంలో కూర్చున్న సందర్భంగా, ఒక్క మాట జ్ఞప్తికి వస్తోంది. A right person sits in a right place. ఆంగ్లంలో ఒక నానుడి ఉంది. కాస్త ఆలస్యం అయినప్పటికీ ఈ రాష్ట్ర అధినేత మనందరి నాయకులు ముఖ్యమంత్రిగారు ఉప సభాపతి స్థానంలో మిమ్ములను కూర్చోబెట్టరు. ఈ రోజు ఆంధ్రప్రదేశే కాకుండా, ప్రజాస్వామ్యంపట్ల విశ్వాసం, దాని విలువలు పరిరక్షించాలని అనుకుంటున్నాము. ప్రజాస్వామ్య విలువలు కాపాడాలనీ ఒక దళిత వర్గం నుండి వచ్చినవారికి, ఈ సభలో చిరకాల అనుభవం ఉన్న తమను ఉప సభాపతిగా కూర్చోబెట్టినందుకు యావత్ ఆంధ్రప్రదేశ్ గర్వపడుతున్నది. సంతోషపడుతోంది. ముఖ్యంగా, మీరు ప్రజాస్వామ్యంలో ఈ చట్టసభల పట్ల ప్రత్యేకమైన అవగాహన కలిగి, రాష్ట్రానికి అత్యున్నత సభగా ఉన్న శాసనసభలో సభ్యురాలిగా

సుదీర్ఘమైన అనుభవం ఉన్న మీరు నియమించబడడం జరిగింది. కాబట్టి ఇవన్నీ జ్ఞాపకం చేయవలసిన అవసరం వచ్చింది.

ఇంత పరిపూర్ణ అనుభవం ఉన్న మీరు ఈ రోజు ముఖ్యంగా దళిత వర్గం నుండి వచ్చిన మీరంటే మాకు ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. కేవలం మీరు నమ్మిన సిద్ధాంతాలు, నమ్మిన పార్టీకి, ప్రభుత్వానికి కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో దళితుల ఔన్నత్యాన్ని, జాతి ఔన్నత్యాన్ని చాటే విధంగా, వారికి ఉన్న సమస్యను పరిష్కరించే విషయంలో తప్పకుండా ఈ ఉప సభాపతి స్థానం ద్వారా ఒక పరిపూర్ణమయిన విశ్వాసాన్ని, కల్పించినవారయినారు. తమకు అనేక అనుభవాలున్నాయి. భర్తకు మంచి భార్యగా, బిడ్డలకు తల్లిగా మీ కుటుంబాన్ని మీరు ఆదుకోవడమేకాకుండా ఆ కుటుంబ వ్యవస్థలో ఉన్న గొప్పదనాన్ని పరిరక్షిస్తూ, సిద్ధాంతపరమైన పార్టీలో ఒడిదుడికులు వచ్చినా, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి మూలదాగిఉన్న అసహనాన్ని, బాధను మీలోనే ఉంచుకొని పార్టీ ఎప్పుడు ఏ బాధ్యతను అప్పజెబితే ఆ బాధ్యతను శిరసావహించి ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాను. గడచిన కాలంలో, శాసనసభ్యురాలిగా, జిల్లా పరిషత్ అధ్యక్షురాలిగా పని చేశారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లా రాజకీయాలకు ఒక పెద్ద ప్రధాన్యత ఉన్న జిల్లా. అనేక మంది ఈ రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకులున్న జిల్లా నుండి మొట్టమొదటగా ఆ బాధ్యతను నిర్వహించిన స్త్రీ మీరు.

అటువంటి అనుభవం ఉన్న మీరు ఇక్కడ కూడా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలని చట్ట సభలకు ఉన్న ఘనమైన గౌరవ ప్రతిష్టలు పెడదోవ పడుతున్న ఈ తరుణంలో మరల వాటిని సక్రమమైన మార్గంలో నడిపించి అందరికి ఆదర్శంగా ఉండాలని మనవిచేస్తూ, ఈ అవకాశం ద్వారా మీలో దాగిఉన్న రాజకీయ పరిజ్ఞానంతో సమస్యల పరిష్కారానికి అవసరమయిన కృషిని ఈ సభ ద్వారా చేసి, సభకు ఉన్న ఔన్నత్యాన్ని కాపాడాలని కోరుతున్నాను. తమకు మంచి ఆలోచనలు కల్పించాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుతూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకుగాను ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారిః మొట్టమొదటిసారిగా, చిత్తూరు జిల్లా ఛైర్‌పర్సన్‌గా ఉండి, ఈ రోజు ఇక్కడ మహిళలకు మకుటమయిన ఉపసభాపతి స్థానాన్ని అలంకరించినందుకు మీకు, ఆ స్థానాన్ని మీకు ఇచ్చిన గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశఖరరెడ్డిగారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ సభలో ప్రతిఒక్కరూ, అన్ని పక్షాలు, ఏకగ్రీవంగా మిమ్ములను ఎన్నుకొన్నందుకుగాను వారందరిని అభినందిస్తూ, ఈ రోజు మీకు ఆ స్థానం లభించినందుకు చాలా సంతోషపడుతున్నాను. నాకు మీతో ఉన్న కొన్ని అనుభవాలను చెప్పదలచుకున్నాను. మొట్టమొదటిసారిగా, 1977వ సంవత్సరంలో నేను అమెరికా నుండి ఇక్కడికి వచ్చినప్పుడు మా గ్రామంలో మీరు జిల్లా పరిషత్ ఛైర్మన్ అయినందుకు మా నాన్నగారు మిమ్ములను తీసుకువచ్చి అక్కడ సన్మానించడం జరిగింది. అందుకు నేను సంతోషపడుతున్నాను.

మనందరం ఒక వ్యక్తి దగ్గర రాజకీయ ఓనమాలు నేర్చుకున్నాము. ఎంతో మంది ఎన్నో పదవులు అలంకరించడం జరిగింది. మీరు ఉపసభాపతి అయ్యారు. నేను మంత్రిని అయ్యాను. నేను చెప్పేదేమంటే, మీరు ఇంతవరకూ వెపంజరి నియోజకవర్గంలో నాలుగసార్లు శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. ఇక్కడ ఈ శాసనసభలో కులాలు, మతాలకు, వర్గాలకు అతీతంగా మన జిల్లాలో వర్గాలకు, కులాలకు అతీతంగా చక్కగా మంచి పటిమతో అందరినీ ఒక తాటితో నడపాలని కోరుతూ, మీకు దేవదేవుడూ, ముఖ్యంగా కాణిపాకం

వినాయకుడు ఆశీర్వాదాలు మెండుగా ఉండాలనీ, మీరు ఇంకా మంచి మంచి ఉన్నత పదవులలోకి వెళ్లాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎ. చంద్రశేఖర్ (వికారాబాద్): అమ్మా, మీరు డెప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయిన సందర్భంలో మిమ్ములను మనసారా అభినందిస్తున్నాను. గడచిన 20 సంవత్సరాలూ, అనేక సందర్భాల్లో మీతో కలిసి అనేక అభివృద్ధి కార్యక్రమాలను, ముఖ్యంగా పేదరిక నిర్మూలనతోబాటు దళితుల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలు కలిసి పని చేసిన సందర్భంగానేను సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, గత మూడు సంవత్సరాల నుండి మన శాసనసభ్యులకు లోపల బయట అనేక సందర్భాలలో అవమానాలకు గురవుతున్నాము.

మూడు సంవత్సరాల నుండి కొందరు అధికారులు, మిత్రులు ఈ శాసనసభ్యులకు ప్రొటోకాల్ విషయమై అవమానపరచిన సందర్భంగా, మీరు ప్రివిలేజ్ కమిటికి ఛైర్మన్ కాబట్టి, ఈ మూడు సంవత్సరాలలో పేరుకుపోయిన ఇష్యూస్‌ని త్వరితగతిన తీసుకొని మా అందరికి న్యాయం చేయాలని ప్రత్యేకంగా మిమ్ములను కోరుతున్నాను. మూడు సంవత్సరాల తరువాత డెప్యూటీ స్పీకర్ పదవికిగాను ఈనాడు అవకాశం వచ్చింది. కాబట్టి గత మూడు సంవత్సరాలు ఏదయితే సమయం ఉందో, ఆ సమయాన్ని కూడా వచ్చే రెండు సంవత్సరాల కాలంలో పాత దానిని కాంపెన్‌సేట్ చేస్తూ, ఎక్కువ కాలం ఈ పదవిలో ఉండి న్యాయం చేయాలని కోరుతున్నాను. చిన్న రాష్ట్రాలను ఏర్పాటు చేసుకుంటే, తప్పకుండా అభివృద్ధి ఎక్కువ జరుగుతుందని ఆ రోజు డా. అంబేద్కర్ ఆశించిన రీతిలో చిన్న రాష్ట్రం ఏర్పాటు కోసం మీ వంతు మా కోసం సహకరించాలని కోరుతూ, ఈ శాసనసభను నడిపించే తరుణంలో మీకు దేవుడు పూర్తిగా మంచి మనస్సును ఇచ్చి సభను సజావుగా నడిచే రీతిలో ముందుకు తీసుకువెళ్లాలనీ, అనుగ్రహించాలనీ కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు మరొకసారి అభినందనలు తెలియచేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

మ. 12.30

శ్రీమతి ఎస్. స్వర్ణా సుధాకర్(అమరచింత) : అధ్యక్షా, ఈ రోజు మీరు డెప్యూటీ స్పీకరుగా ఎన్నిక కావడం మా అందరికీ ఎంతో ఆనందంగా ఉంది. ఒక్క రాజకీయాలలోనే కాకుండా ఆటలలోను, పాటలోను, రచనల్లోనూ అన్ని రంగాలలోనూ కాడా మీకు ప్రవేశం ఉండటం మాకందరికీ ఎంతో గర్వకారణం . ఎప్పుడూ నవ్వుతూ అందరితో కలుపుగోలుగా ఉండే మీరంటే ఈ హౌస్‌లో ఉన్న అందరికీ ప్రత్యేకమైన అభిమానం . అంతేగాకుండా ఎదిగే కొలదీ ఒదిగి ఉండాలనీ మీ మనస్తత్వం మా అందరికీ గర్వకారణంగా ఉంది. పదవి వల్ల వ్యక్తికి గౌరవం రావడం కాదు. వ్యక్తిత్వం వల్ల పదవికి గౌరవం రావాలి. అది తప్పకుండా మీ ద్వారా జరుగుతుందని ఆశిస్తున్నాను. ముఖ్యంగా మహిళలు సున్నితమైన మనస్తత్వం గలవారైనప్పటికి హౌస్‌ను కంట్రోల్ చేయగలిగే మనస్తత్వం మీకు ఉండాలి. మహిళలు సున్నిత మనస్కులు కాబట్టి హౌస్‌ను కంట్రోలు చేయగలరా అన్న అభిప్రాయం అందరి మనసులలో ఉంది. కానీ మనసు ఎంత మృదువు అయినా మాటలు కటువుగా ఉండాలి. ఎందుకంటే , మేము వచ్చిన దగ్గర దగ్గర 3 సంవత్సరాలు అయింది. ప్రజా సమస్యల పట్ల మాట్లాడేందుకు మాకు అవకాశం ఎక్కువ రావడం లేదు. ఎందుకంటే చాలా మంది సభలో అడ్డంకులు కలిగిస్తూ సభా సమయాన్ని వృధా చేస్తున్నారు. మీరు గట్టిగా ఉండి మాలాంటి వారందరికీ ఎక్కువ అవకాశం కల్పించాలని కోరుతున్నాను. భగవంతుడు మీకు అన్ని విధాలుగా ఆయురారోగ్యాలను , ఆశీర్వాదాలను ఇచ్చి, ఇంకా మీరు మహోన్నత పదవులను చేపట్టాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు): అధ్యక్షా, మీరు ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. మిమ్మల్ని ఉప సభాపతిగా సెలక్టు చేసినందుకు ముఖ్యమంత్రి గారికి , మాజిల్లాకు ఇంకో ఉన్నతమైన పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మీరు జిల్లాపరిషత్తు ఛైర్మన్‌గా చేసిన అనుభవంతో ఈ హౌస్‌ను సజావుగా , నిష్పక్షపాతంగా , సున్నితంగా , సమయస్ఫూర్తితో ప్రతి నిమిషాన్ని ప్రజా పక్షాన, ప్రజల కోసం చర్చలు జరిపిస్తారన్న నమ్మకంతో ఉన్నాను. మా మిత్రులకు తెలియని విషయం ఒకటుంది. అది మీరు ఎంత సున్నితంగా ఉంటారో, మాట వినకుండా ఉంటే ఎంత కఠినంగా ఉంటారన్నది. ఆ విధంగా చూపించే విధంగా ప్రజలకు మేలు జరిగే విధంగా ప్రతి నిమిషం చర్చకు ఉపయోగించాలని కోరుతున్నాను. మరో మారు చిత్తూరు జిల్లా ప్రజలందరి తరఫున మీకు నా అభినందనలు తెలియజేస్తున్నాను.

శ్రీ యల్. రాజారావు : అధ్యక్షా, వైద్య వృత్తితోబాటు వివిధ రాజకీయ పదవులు నిర్వహించి ప్రజా జీవితంలో అపారమైన అనుభవం ఉన్న మీరు సభలోని అన్ని పక్షాలకు చెందిన వారి అభిమానంతో ఉప సభాపతిగా ఏకగ్రీవరిగా ఎన్నికయ్యారు. మీకు మా బహు జన్ సమాజ్ వాది పార్టీ తరఫున మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. సుస్తీ చేసిన ఎంతో మంది ప్రజలకు మంచి వ్యక్తిత్వంతో డాక్టరుగా వైద్య సేవలను అందజేసిన మనస్తత్వం మీది. ఆరోగ్య శాఖా మంత్రిగా రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రతకు కృషి చేసే విధంగా సభా సమయానికి కూడా సుస్తీ చేసినప్పుడు తగు విధంగా మీ రాజకీయ అనుభవంతో , సమయస్ఫూర్తితో చికిత్స చేసి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సభా సమయాన్ని సద్వినియోగం చేయాలని, మీరు సభా సమయాన్ని, గౌరవాన్ని మీకున్న అనుభవంతో సభను హుందాతనంతో నడపాలని కోరుతున్నాను. నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

• మేడం డెప్యూటీ స్పీకర్(డా.( శ్రీమతి) కుతూహలమ్మ ) : ఈ రోజు ఉపసభాపతిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీకి నను ఏకగ్రీవంగా నియమించడానికి అవకాశం ఇచ్చి ఏకగ్రీవంగా అందరి సభ్యుల మద్దతుతో ఉపసభాపతిగా ఎన్నిక కావడానికి నియమించిన మన గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను ప్రథమంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అదే విధంగా అఖిల భారత కాంగ్రెసు పార్టీ అధ్యక్షు రాలు శ్రీమతి సోనియా గాంధీ గారి ఆదేశాలకు అనుగుణంగా ఈ ఉపసభాపతి పదవి మహిళగా నాకు , అందులోనూ దళిత వర్గానికి చెందిన మహిళగా నాకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉంది. మన సభ్యులందరూ కూడా చెప్పినట్లు మన భారత దేశ రాష్ట్రపతిగా ఒక మహిళ ఈ రోజు ఎన్నుకోబడి పదవీ బాధ్యతలను ఈ రోజే చేపట్టిన శుభ తరుణంలో దేశంలోనే కాదు మన రాష్ట్రంలోనూ మహిళనైన నాకు ఉప సభాపతిగా అవకాశం రావడం, వీటిని చరిత్రలో గుర్తు పెట్టుకోవలసిన రోజు ఈ రోజు.

ఈ శుభ దినం రోజు సుమారు 27 మంది సభ్యులు ముఖ్యమంత్రి గారు , ప్రతిపక్ష నాయకులు మరి మహిళా గౌరవ సభ్యులు, మంత్రులు అందరూ కాడా మాట్లాడారు. నాకు అవభినందలు తెలుపడమే

---

• An asterisk before the name indicates confirmation by the Member.

కాకుండా , మీ అందరి సంపూర్ణ సహకారం ఉంటే తప్పకుండా ఈ సభను నేను సజావుగా నడపడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. పెద్దలు సత్యనారాయణ గారు చెప్పినట్లు సర్దుకు పోయే తత్త్వం ఉంటే బాగుంటుందన్నారు. సర్దుకు పోయే తత్త్వం అన్నది అందరిలో ఉండాలి. అప్పుడే సభ సజావుగా నడవడానికి అవకాశం ఉంటుందని చెప్పక తప్పదు. ఈఅదే విధంగా ఈ రోజు ఈ ఉన్నత శాసన సభకు ఉప సభాపతిగా నియమించబడిన సందర్భంలో నేను మీ అందరికీ కృతజ్ఞతలు చెప్పుకోవలసిన బాధ్యత నాపై ఉన్నది. కాంగ్రెసు పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇంకా కాంగ్రెసు పార్టీలో ఉండే నాయకులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రతిపక్ష నాయకులుగా ఉన్న గౌరవ నారా చంద్రబాబు నాయుడుగారి ఆశిస్సులతో రాజకీయాలలోకి అడుగు పెట్టాను.

1980 లో ముఖ్యమంత్రిగా స్వర్గీయ అంజయ్య గారు ఉండే వారు. వారు ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో ప్రప్రథమంగా స్థానిక సంస్థలకు రిజర్వేషన్సు వచ్చాయి. ఆరోజుల్లో ప్రధానిగా ఉన్న స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు స్థానిక సంస్థలలో రిజర్వేషన్సు పెట్టాలనే నిర్ణయం తీసుకున్నారు. గ్రామాల సౌభాగ్యాన్ని పెంచాలన్నా, గ్రామీణ అభివృద్ధిని సాధించాలన్నా, రాష్ట్ర, దేశ అభివృద్ధి జరగాలన్నా రిజర్వేషన్సు కల్పించాలన్న ఆలోచనను నాడు మేడం ఇందిరా గాంధీ గారు చేశారు. అందులోనూ అత్యధిక శాతం ఉన్న బలహీన వర్గాల వారిని ప్రోత్సహించాలన్న ఆలోచన, డాక్టర్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగాని అనుసరించి ఈ బలహీన వర్గాల వారిని పైకి తీసుకు రావాలని, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని విధాలుగా ఆ రాజ్యాంగాన్ని అనుసరించి పరిపాలన సాగించాలన్న ఉద్దేశ్యంతో ఆ రోజు 1980 వ సంవత్సరంలో స్థానిక సంస్థలకు ఈ రిజర్వేషన్సు పెట్టాలని నిర్ణయించారు. ఆ సందర్భంలో చిత్తూరు జిల్లాలో జడ్.పి. ఛైర్మను పదవి ఎస్సి లకు రిజర్వేషన్ కేటాఇంచారు. ప్రత్యేకించి మహిళలకు రిజర్వు చేయలేదు.

మ.12.40

ప్రస్తుత గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిగారు అప్పుడు విద్యాశాఖామంత్రిగా వున్నారు. ఇప్పుడు ప్రతిపక్షనాయకులుగా వున్న గౌరవ నారా చంద్రబాబునాయడుగారు అప్పుడు సినిమాటోగ్రఫీ మంత్రిగా వున్నారు. స్వర్గీయ సి. దాసుగారు నీటిపారుదల శాఖామంత్రిగా వున్నారు. స్వర్గీయ సైఫుల్లా బేగం గారు రాయలసీమ బోర్డు ఛైర్మన్‌గా వున్నారు. 1980లోఅప్పుడు జిల్లా పరిషత్ ఎన్నికలు వచ్చినపుడు , నేను ఒక పల్లెటూరులో ఒక ప్రభుత్వ ఉద్యోగిగా వైద్య వృత్తిలో వున్నాను, ఆ జిల్లాలో వుండే ముగ్గురు నాయకులు కలిపి నాపేరును స్పాన్సర్ చేసి , ఈ అభ్యర్థి అయితే బాగుంటుందని, మహిళా రిజర్వేషన్ కాకపోయినా కూడా, మహిళను జిల్లాపరిషత్ ఛైర్మన్ చేద్దామనే ఆలోచన చేసినారు, వారి కృషి , ప్రోత్సాహం ఫలితంగా నేను జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా ఎన్నిక కావడం జరిగింది. పెద్దలు సత్యనారాయణరావుగారు చెప్పినట్లుగా, గుర్తు పెట్టుకునే సంఘటనలు అనేకం జరిగాయి. కిరణ్‌కుమార్‌రెడ్డిగారి తండ్రి స్వర్గీయ అమర్‌నాథ్‌రెడ్డిగారు కూడా తర్వాత నాకు మద్దతు ఇచ్చి ఏకగ్రీవంగా ఛైర్మన్‌గా ఎన్నికయ్యేలా తోడ్పాటును అందించారు. వారు తమ పూర్తి సహకారం ఇచ్చారు అప్పట్లో . సుమారు 27 సంవత్సరాల క్రితం జరిగిన సంగతి ఈరోజు చెబుతున్నాను. అటువంటి పెద్దల ఆశీర్వాదాలతో, వారి స్ఫూర్తితో నేను గెలిచాను. తర్వాత 1985 లో వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారు పిసిసి అధ్యక్షులుగా వున్నారు రాష్ట్రంలో . వారి అండదండలు, ఆశీస్సులతో ప్రప్రథమంగా నేను వేపంజేరి రిజర్వ్డ్ నియోజకవర్గం నుంచి 1985 లో కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి గెలిచాను. అప్పుడు స్వర్గీయ యన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నారు. నేను కాంగ్రెస్ అభ్యర్థిగా శాసనసభలో అడుగుపెట్టాను. అప్పుడు రాష్ట్రంలో 52

మంది కాంగ్రెస్ ఎంఎల్ఏ లున్నారు. ఆ 52 మందిలో చిత్తూరు జిల్లా నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికైన ఏకైక మహిళా శాసన సబ ధ్యురాలిగా శాసనసభలో అడుగు పెట్టడం జరిగింది.

కొత్తగా వచ్చిన వారందరికీ సీట్లు వెనక బెంచీలలో వుండేవి. ఆ 52 మంది శాసనసభ్యులు మహిళగా నాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చేవారు. అప్పుడు స్వర్గీయ నారాయణరావుగారు స్పీకర్‌గా వున్నారు. వెనక బెంచీలో కూర్చున్న నాతోబాటు నాప్రక్కన వున్న వారికి కూడా ఆయన ఎక్కువ అవకాశం ఇచ్చేవారు, ఎందుకంటే మేము ఒకరికొకరం మద్దతు చెప్పుకుని –మేము బ్యాక్ బెంచర్స్, అవకాశం ఇవ్వాలని గట్టిగా అరిచేవాళ్లం, ఆ అరుపులకు స్పందించి మాకు అవకాశం ఇచ్చేవారు. ఆవిధంగా అప్పుడు ఎంతో నేర్చుకోవడానికి అవకాశం వచ్చింది ప్రతిపక్ష సభ్యురాలిగా . అప్పుడు ముఖ్యమంత్రిగా వున్న స్వర్గీయ యన్.టి. రామారావుగారు కూడా మహిళలను ఎంతో ప్రోత్సహించారు, మహిళలకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండనే వారు. అప్పుడు 9మంది మహిళలు శాసనసభ్యులుగా తెలుగుదేశం పార్టీలో వుండే వారు . వాళ్లను నవ గ్రహాలు, అనేవారు నేనొక గ్రహం కలిపి దశ గ్రహాలని చెబితే బాగుండదని, మేము దశావతారాలమని చెప్పుకునేవారు. ఆవిధంగా కలిసి మెలిసి ఆ పార్టీ ఈ పార్టీ అనకుండా ఉండినాం . ఆ పది మంది మహిలలో ఒకరు ప్రతిభా భారతి గారు మంత్రిగా వున్నారు. ఆమె కూడా అప్పుడు ఏకైక మహిళా మంత్రిగా వున్నారు . రావడం రావడంతోటే నేను ప్రతిపక్ష సభ్యురాలిగా సభలో అడుగుపెట్టినపుడు, పెద్దలు, సీనియర్లు అనేక మంది పెద్దపెద్ద వాళ్లు ప్రతిపక్షంలో వున్నారు. ఇప్పుడు ప్రతిపక్షంలో అందరూ యువకులే వున్నారు. అప్పుడు మాత్రం సంవత్సరాల తరబడి అనుభవం వున్న వాళ్లు ప్రతిపక్షంలో వున్నారు. అలాంటి వాళ్లు మాట్లాడేటపుడు ఒక్కరోజు కూడా ఆబ్సెంట్ కాకుండా, ఒక్క క్షణం కూడా వృధా చేయకుండా మొదలుపెట్టినప్పటి నుంచీ చివరి వరకు ఆసక్తిగా వినేవాళ్లం . శాసనసభలో ఏవిధంగా వ్యవహరించాలి, ఏవిధంగా శాసనసభలో ప్రశ్నలు వేయాలి, నియోజకవర్గం అభివృద్ధికి నిధులు రాబట్టడానికి ఏరీతిలో పోవాలో వాళ్ల నుంచి నేర్చుకోవాలనే ఆసక్తితో – క్లాసులో ఏవిధంగా విద్యార్థుల్లాగా కూర్చుంటామో ఆవిధంగా కూర్చుని వినేవాళ్లం . ప్రస్తుత ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ప్రతిపక్షంలో వున్నపుడు ప్రజా సమస్యల మీద అనేక ఉద్యమాలు చేసినపుడు – రాయలసీమ సమస్యల మీద, సాగునీటిపారుదల సమస్యల మీద, అదే విధంగా విద్యుచ్ఛక్తి కొరకు చేసిన ఉద్యమాలలో వారితోబాటుగా నేను ఒక సహచర శాసనసభ్యురాలిగా పాల్గొన్నాను. 1978 లో వై.యస్. రాజశేఖర్‌రెడ్డిగారూ, చంద్రబాబు నాయుడు గారూ ఇద్దరూ కూడా రాష్ట్రంలో మంత్రులుగా వున్నపుడు, కొలీగ్స్‌గా వుండిన సమయంలో, కొంచెం ముందూ వెనకా నేను కూడా జిల్లాపరిషత్ ఛైర్మన్‌గా వారి కొలీగ్‌గా వుండిన సందర్భం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది. రాయలసీమ నుంచి ఇద్దరు నాయకులు – వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారు గానీ, చంద్రబాబు నాయుడు గారు గానీ, నేను గానీ ముగ్గురం కూడా సమకాలికులంగా వచ్చాం . అప్పుడు పెద్దలు బాగారెడ్డిగారు సిఎల్పి లీడర్‌గా వున్నారు. 8 మంది ముఖ్యమంత్రులు – అంజయ్యగారితో మొదలుపెట్టి తరువాత భవనం వెంకట్రామ్‌గారు, కోట్ల విజయభాస్కర్‌రెడ్డిగారు, యన్.టి.రామారావుగారు, తర్వాత మళ్లీ కాంగ్రెస్ పార్టీకి చెందిన యన్. జనార్థన్‌రెడ్డిగారి నాయకత్వంలో నేను మంత్రిగా పని చేయడం జరిగింది, తర్వాత కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, మళ్లీ యన్.టి. రామారావుగారు, తర్వాత చంద్రబాబు నాయుడుగారు, మళ్లీ చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు కూడా నేను శాసనసభ్యురాలుగా ఉండడం, ఆవిధంగా ఎనిమిది మంది ముఖ్యమంత్రుల టైములో శాసనసభ్యురాలిగా వుండడం జరిగింది. ప్రస్తుత ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో నేను ఈ ఉప సభాపతి పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. నామీద ఎంతో నమ్మకంతో వుంచి ఈవిధంగా ఎన్నికున్నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మీ అందరి

సహకారంతో , అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని, ప్రజా సమస్యల మీద చర్చ జరిగేలా చూస్తాను. చర్చలో పాల్గొనడానికి అందరికీ కూడా అవకాశాలు ఇచ్చి ఆ సమస్యల పరిష్కారం చేసుకునే వేదికగా దీన్ని మారిస్తే బాగుంటుందని నా అభిప్రాయం . ఎంతో మంది సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పారు. ఎన్నోసార్లు మేము సభలో కూర్చున్నపుడు అనుకుంటూ వుండే వాళ్లం. దయచేసి ఎవ్వరూ అపార్థం చేసుకోవద్దు . ఊరకే ఈ ప్రతిపక్ష నాయకులు మాట్లాడిందే మాట్లాడుతుంటారు, చెప్పిందే ఏమి చెబుతారు, సమస్యకు పరిష్కారం కనుక్కోకుండా ఏమి మాట్లాడతారు, ఈవిధంగా మాట్లాడుతూ పోతే సమస్యకు పరిష్కారం దొరకదు కదా, చర్చిస్తూనే వుంటారు, చర్చించిన తర్వాత పరిష్కారం ఏమిటో వింటే కదా ముగింపు వస్తుంది, ఒక రిజల్ట్ వస్తుంది అనుకుంటూ మేమంతా ఆలోచన చేసేవాళ్లం . ఏదేమైనా చర్చ-పరిష్కారం సూత్రం మీద గనుక ఈ శాసనసభలో ప్రజా సమస్యలను చర్చించుకుంటే తప్పకుండా మనం ప్రజలకు ఉపయోగపడే నిర్ణయాలు తీసుకునే వేదికగా దీన్ని ప్రతిబింబింప చేయవచ్చున్నది నా అభిప్రాయం . సభలో అనుభవజ్ఞులున్నారు,విద్యావంతులున్నారు, చాలామంది భాషా కోవిదులున్నారు, అందరూ కూడా నా విధి నిర్వహణలో సహకరిస్తారని ఆశిస్తున్నాను. ఇంతకు ముందు సత్యనారాయణ రెడ్డిగారు అడిగారు, ఇది తెలుగు సభా లేక ఆంగ్ల సభా అని అడిగారు. దీన్ని తెలుగు సభ గానే నడుపుకుందాం . మీ అందరు కూడా సహకరించాలని కోరుతున్నాను. మంత్రులు ప్రతి ఒక్కరూ కూడా సరైన సమాచారం సభలో సభ్యులకు ఇచ్చి ఈ సభ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నాకు సహకరిస్తారని ఆశిస్తున్నాను. గౌరవ స్పీకర్‌గారు ఎంతో అనుభవం వున్న వారు. నిర్వహణలో గానీ, వారి స్ఫూర్తితో , వారి సూచన మేరకు ఈ సభను నడుపుకుందాం . ఆ విధంగా మీ అందరి సహకారం మరొకసారి కోరుకుంటూ, మాట్లాడిన ప్రతి సభ్యునికి నాయొక్క ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

ఇప్పుడు స్వల్ప వ్యవధి చర్చ ల్యాండ్స్ మీద వుంటుంది. రాజారావుగారు మాట్లాడతారు.
మ.12.50

## సభా కార్యక్రమము
## (జీవో నెం.34ను రద్దు చేసే విషయమై)

డా.జి. విజయ రామారావు : మేడం డిప్యూటీ స్పీకర్, జీవో 34 వలన తెలంగాణా ప్రాంత వ్యవసాయ రంగం పూర్తిగా ప్రమాదంలో పడిపోయే అవకాశం వుంది. తెలంగాణా ప్రాంతములో మొదలుపెట్టినవన్నీ కూడా ఎత్తిపోతల పథకాలే. ఈ ఎత్తిపోతల పథకాలలో పూర్తి స్థాయిలో బిందుసేద్యం, తుంపర సేద్యం వలన వ్యవసాయ రంగం పూర్తిగా కుంటుపడుతుంది. గోదావరి నదిలో కావలసినంత పుష్కలంగా నీరు లభ్యమవుతుంది. పక్కన నీరు వున్న సందర్భముగా తుంపర, బిందు సేద్యం, జీవో 34 ద్వారా తుంపర, బిందు సేద్యం ఇవ్వడం సరైంది కాదు. కోస్తా ఆంధ్రలో ఎలాగైతే కాలువల ద్వారా వ్యవసాయ రంగానికి నీరు అందిస్తున్నారో తెలంగాణా ప్రాంతానికి కూడా అదే తరహాలో, అదే విధానంగా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను మీరు చేపట్టి కాలువల ద్వారా వ్యవసాయ రంగానికి నీరు ఇవ్వాలనేది మా డిమాండ్. అందుకే ఈ జీవో 34ను మరి ప్రభుత్వం ఏదైతే విడుదల చేసిందో దానిని తక్షణమే ఉపసంహరించుకోవాలి. జీవోను వెనుకకు తీసుకోవాలని మేము డిమాండ్ చేస్తున్నాము. డిప్యూటీ స్పీకరుగా మొదటిరోజు, మీముందు మొట్టమొదటిసారిగా మా అంశం మీ ముందుకు వచ్చింది. అందుకే మీ నేతృత్వంలో ప్రభుత్వానికి ఆదేశించండి. జీవో 34

ఉపసంహరించుకొనే విధంగా ప్రభుత్వాన్ని నిర్దేశించాలని మేము మనవి చేస్తున్నాము. తక్షణమే జీవో 34ను విత్‌డ్రా కావాలనేది మా డిమాండ్.

( అంతరాయం )

డిప్యూటీ స్పీకర్ : ఈ కొనసాగుతున్న చర్చలో ఇద్దరు సభ్యులున్నారు. అది మాట్లాడిన తరువాత, ఆ సమస్య తీరిన తరువాత మరలా మీరు ఈ 34 జీవో మీద మరలా ......

( అంతరాయం )

ఇద్దరు సభ్యులున్నారు. స్వల్ప వ్యవధి చర్చ జరుగుతుంది. అది అయిన తరువాత ఈ విషయం మీద మాట్లాడుదాము. ఇద్దరు సభ్యులు వున్నారు. రాజారావు గారు, నర్సయ్య గారు వున్నారు. ఈ చర్చ అయిపోనివ్వండి. ల్యాండ్ సమస్య కూడా మనకు అవసరమైన చర్చ కదా. ఆ ఇద్దరు సభ్యులు మాట్లాడిన తరువాత మరలా మనం ఈ జీవోకు సంబంధించి వెళదాము. చర్చ సగంలో ముగించడం అనేది మనకు కూడా మంచిది కాదు కదా.

( అంతరాయం )

దాని మీద మాట్లాడమని ఇద్దరు సభ్యులను కోరుతున్నాను. రాజారావు గారిని పిలిచాను. వాళ్లు మాట్లాడతారు. మీరు కూర్చోండి.

( అంతరాయం )

శ్రీ నోముల నర్శింహయ్య : మాకు మైకు ఇవ్వండి. ఇది మ్యాచ్ ఫిక్సింగ్‌గా వుంది.

( అంతరాయం )

శ్రీ నోముల నర్శింహయ్య : అధ్యక్షా, ఇది అత్యంత బాధాకరమైనటువంటి అంశంగా తయారైంది ఈ సభలో. మేము ఉదయమే స్పీకరు గారికి చెప్పాము. ఉద్దేశ్యపూర్వకంగా జరుగుతుందమ్మా. భూమి సమస్యకు సంబంధించి ఈ ప్రభుత్వం పారిపోతుంది. మేము ఒకటే చెప్పాము. ఇది ప్రధానమైన అంశం. కాని ఇది ఒక మ్యాచ్ ఫిక్సింగ్‌లాగా కావాలని జరుగుతుంది తప్ప మరొకటి కాదు. మేము ఒక్కటే అడుగుతున్నాము. 34 జీవోకు సంబంధించి తెలుగుదేశం వచ్చినా సరే హౌస్ ప్రాపర్టీ అని తీసుకున్నాము. కాని మేము ఒక్కటే చెప్పదలచుకున్నాము. ఒకదానికి ఒకటి అడ్డం పెడుతూ, ఒకదానికొకటి ముడిపెడుతూ, ఈ పాలక వర్గాలు, ప్రభుత్వం పారిపోతున్నటువంటి పరిస్థితి తప్ప ఇంకేమీ లేదు. మేము అడిగేదేమిటంటే 610 మొట్టమొదటిదని చెప్పారు. దాని తరువాత 34 జీవో మొట్టమెదటిదని చెప్పారు. ఆ రోజు, ఈ రోజు మేము చెప్పేది ఒక్కటే. ఇద్దరు రాష్ట్ర కార్యదర్శులు ఆమరణ నిరాహారదీక్ష చేస్తూ అక్కడ వుంటే, జిల్లాలో, రాష్ట్రంలో ఆందోళన జరుగుతూ వుంటే ప్రభుత్వం మాత్రం కావాలని ప్రభుత్వం మాత్రం కావాలని చెప్పి ఇప్పుడు రోమ్ నగరం కాలిపోతుంటే ఫిడేలు వాయించినట్లుగా వుంది ఇది. ఎట్లా న్యాయం అవుతుందమ్మా ఇది? మేము అడిగేది ఒక్కటే. 34 జీవో వద్దని చెబుతున్నాము. 34 జీవోకు సంబంధించి పాలకులు జరుపుతున్నటువంటి కపట నాటకం ఇది. ప్రపంచ బ్యాంకు కనుసన్నలలో ఆడుతున్నటువంటి నాటకం తప్ప మరొకటి కాదు. మేము అడుగుతున్నాము. ఇప్పుడు సమస్య పైన చర్చలో రాజారావు గారు మాట్లాడాలని చెప్పారు. మరలా తరువాత ఈ పరిస్థితి అంటే ఇది నాటకం

కాక ఏంటమ్మా? ఏమిటి ఈ నాటకం? ఇది అత్యంత దుర్మార్గపు నాటకంగా మేము భావిస్తున్నాము. ఈ నాటకాన్ని ఇప్పుడైనా చాలించమనండి. చెప్పండి. ఇప్పుడైనా ఈ నాటకాన్ని చాలించేసి ఇప్పుడు సమస్య పైన చర్చించండి. 34 జీవో రద్దు చేయండి తప్ప కావాలని ఒకదానికొకటి ఇది అడ్డుపెట్టడం అనేది అత్యంత దుర్మార్గమైన పరిస్థితి అని మేము విచారం వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ చాడా వెంకట రెడ్డి : మేడం, ఈ రోజు స్పీకరు గారు రూలింగ్ ఇచ్చారు. ఈ రోజు ప్రశ్నోత్తరాల తరువాత వెంటనే భూ సమస్య పైన చర్చ జరుగుతుందని చెప్పారు. వాస్తవికంగా గత రెండు రోజుల నుండీ భూ సమస్య వాయిదా పడుతుంది. ఈ రోజున సిపిఐ. సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శులు నిరవధిక దీక్ష చేస్తున్నారు. నాలుగు రోజులు గడుస్తుంది. అలాగే జిల్లాల్లో కూడా, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు, మండల రెవిన్యూ కార్యాలయాల ముందు నిరవధిక దీక్షలు మూడు రోజులుగా సాగుతుంది. ఇలాంటి దశలో ఇక్కడ నాలుగో రోజుకు చేరుతుంది. జిల్లాలో మూడో రోజుకు చేరుకుంది. భూ సమస్య పెండింగ్‌లో వుంది. అందువల్ల ఈ సమస్యకు సంబంధించి చర్చ జరగడం లేదు. అసలు గవర్నమెంట్ చర్చ ఎందుకు చేయడం లేదు? ఎందుకు ముందుకు రావడం లేదు? నాకు అర్థం కావడం లేదు. మొన్నా, నిన్న ఓబుళాపురం గనుల మీదకు పోయింది. ఒక ప్రక్క వారి ఆరోగ్యాలు చెడిపోయినా సమస్య చర్చకు రాకుండా పెండింగ్‌లో వుంటే, ఈ రకంగా ప్రభుత్వం విఫలం అవుతూ వుంటే ఎట్లా మేడం? ఇది చాలా అన్యాయంగా వుంది. ఇలాంటి దశలో 34 జీవో పైన అందరూ కూడా అభిప్రాయాలు చెప్పారు, మేము కూడా చెప్పాము. గవర్నమెంట్ దానిపైన అవసరమనుకుంటే చర్యలు తీసుకుంటే మంచిదనే అభిప్రాయం తప్ప భూ సమస్య పక్కకు పోతే, ఇది చాలా అన్యాయంగా వుంటుంది. అందువల్ల భూ సమస్యను తక్షణమే చర్చకు తీసుకొని, దీనికి పరిష్కారం కనుక్కోవలసిన అవసరం వుందని చెప్పి, నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చెస్తున్నాను.

( జీవో 34ను రద్దు చేయాలని కోరుతూ తెలంగాణా రాష్ట్ర సమితికి చెందిన శాసన సభ్యులు సభా కార్యక్రమాలకు అంతరాయం కలుగజేస్తూ సభలో నినాదాలు చేయసాగారు )

డిప్యూటీ స్పీకర్ : వుండండి, మీ సమస్య మీద సలహా ఇస్తున్నారు. ప్రతిపక్ష నాయకుల సలహాలు మీ సమస్య మీదనే.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : మేడం స్పీకర్, ప్రశ్నోత్తరాల సమయంలో జీవో 34ను రద్దు చేయాలని, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద ఈ విధంగా ప్రభుత్వం చెబుతున్నా, జీవో 34 చాలా లోపభూయిష్టంగా వుందని, దానిని రద్దు చేయాలని మేము డిమాండ్ పెట్టాము. దాని పైన ప్రొటెస్ట్ చేయడానికి కూడా తప్పు దారి పట్టించే విధంగా మంత్రిగారు జవాబు చెప్పారు. ప్రొటెస్ట్ చేద్దామనుకుంటే ఈ లోపల డిప్యూటీ స్పీకరు గారి పదవికి సంబంధించినటువంటి వ్యవహారం కావడంతో మీ మీద వున్న గౌరవంతో మేము ఊరుకున్నాము. కనుక దయచేసి ఇమ్మీడియట్‌గా జీవో 34ను రద్దు చేస్తున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించాలి. అదే పద్ధతిలోభూ సమస్య మీద చర్చ తీసుకోవాలి. ఇప్పటికే చాలా డిలే అయింది. ఇది చాలా ప్రధానమైనటువంటి చర్చ. ఆ చర్చకు ప్రభుత్వం జవాబు చెప్పాలి. ఈ రోజు కావాలంటే సాయంకాలం వరకు కూడా సభ కొనసాగించండి. భూ సమస్య పైన ప్రభుత్వం ఖచ్చితంగా జవాబు చెప్పాలి. జీవో 34ను ఇమ్మీడియట్‌గా రద్దు చేయాలని చెప్పి కోరుతున్నాము. చాలా దుర్మార్గమైన జీవో అది. ప్రాంతీయతత్వంతో చేస్తున్న జీవో. ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి తీరని అన్యాయం చేస్తున్న జీవో అది. ఆ జీవోను తక్షణమే రద్దు చేయాలని చెప్పి ప్రభుత్వం ప్రకటన

చేయాలి. భూ సమస్య పైన చర్చ ఎంత రాత్రయినా సరే కొనసాగించి, ప్రభుత్వం తన జవాబు చెప్పి మరలా రేపు, ఎల్లుండి ఇతర నిత్యావసర వస్తువుల సమస్య, ఇతర సమస్యలు వున్నాయి. దాని పైన చర్చ తీసుకొనడానికి అవకాశం ఇవ్వాలని చెప్పి నేను మిమ్ములను కోరుతున్నాను.

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యుల నుండి అంతరాయం )

డిప్యూటీ స్పీకర్ : ఆగండి, సలహా తీసుకుంటూ వున్నప్పుడు, మీ సమస్య మీదనే సలహా ఇస్తున్నారు, వినాలి కదా.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : మేడం డిప్యూటీ స్పీకర్, భూమి, ఇతర సమస్యలకు సంబంధించి చర్చించడానికి, ప్రభుత్వం రిప్లయ్ చెప్పడానికి ప్రభుత్వం సిద్ధముగా వుంది. గౌరవ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు మాట్లాడినప్పుడు ప్రభుత్వం పారిపోతుందనే మాట చెప్పారు. అసలు ఈ సెషన్ స్టార్ట్ అయినప్పుడు, బిఏసి కమిటీలో భూమి సమస్య చర్చించబడాలని ప్రతిపాదించిందే కాంగ్రెస్ పార్టీ. మీకు తెలియంది కాదు. ఈ సమస్య నుంచి కాంగ్రెస్ పార్టీ ఎందుకు పారిపోతుంది? కాంగ్రెస్ పార్టీ గడచిన మూడు సంవత్సరముల నుండీ చేసినటువంటి కార్యక్రమాలను ఈ శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి చెప్పడానికే ఈ వేదికను మేము ఎంచుకున్నాము. అందుచేత ప్రభుత్వానికి పారిపోవలసిన అవసరం లేదు. ప్రభుత్వం సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా వుంది. మీరు టైం ఫిక్స్ చేయండి. ప్రభుత్వం తరపున జవాబు చెప్పడానికి అవకాశం ఇవ్వమని అడుగుతున్నాము. ప్రతిపక్షాలు వారి,వారి ప్రయారిటీస్‌ను పెట్టి, శాసన సభను స్టాల్ చేసే ప్రయత్నం చేస్తే ప్రభుత్వం తరపు నుంచి మేము ఏం చేయగలము? మీరు టైం ఫిక్స్ చేయండి. జవాబు చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. భూమి సమస్యల నుండి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు పారిపోవడం అనే ప్రశ్న ఎప్పుడూ ఉత్పన్నం కాదు మేడం. ఈ దేశంలో గాని, రాష్ట్రంలో గాని భూమికి సంబంధించినటు వంటి సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు అగ్రభాగాన వుంటాయి. ఇది ఎవరూ, ఎవరి ముందూ తలవంచుకోవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు. గడచిన మూడు సంవత్సరముల నుండీ జరిగినటువంటి భూమికి సంబంధించినటువంటి విషయాల మీద తీసుకున్న నిర్ణయాలు గాని, కార్యక్రమాలు గానీ స్పష్టంగా చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. దయచేసి మీరు సమయాన్ని ఫిక్స్ చేసి, డిబేట్‌కు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాము.

మ.1-00

(జీవో నంబరు 34 రద్దుచేయాలని తెరాస సభ్యులు స్పీకర్ పోడియం వద్ద నిలబడి నినాదాలు చేస్తున్నారు)

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు తెరాస మిత్రులను కూడా కోరుతున్నాను. ఈ రోజు అనేక రకాల సమస్యలు చర్చించవలసి ఉన్నాయి. ముందుగా భూముల సమస్య గానీ, తరువాత జీవో నంబరు 34 గురించి కూడా చర్చించాలి. అదే విధంగా గీత కార్మికుల సమస్య, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, గృహ నిర్మాణాం, సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో వసతుల లేమి తదితర మౌలిక సమస్యల మీద చర్చ జరగాల్సిన అవసరముంది. అజెండాలో పొందుపరచిన అంశాలు ఒక్కొక్కటి పూర్తి చేయవలసిన అవసరముంది కాబట్టి భూములకు సంబంధించిన సమస్య మీద ఈ ప్రభుత్వం భూములను ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నదీ చర్చించాల్సి అవసరముందని నేను కోరుతున్నాను.

(జీవో నంబరు 34 రద్దు చేయాలని, తెలంగాణకు బిందు సేద్యమా, ఆంధ్రకు కాలువల సేద్యమా, కృష్ణా, గోదావరి నదీజలాల్లో తెలంగాణ వాటా తేల్చి చెప్పాలని ప్లకార్డులు చేబూని తెరాస సభ్యులు నినాదాలు చేస్తున్నారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, ఇప్పుడే పది నిమిషాలు కూడా కాలేదు. మీరు ఆ స్థానానికి వచ్చిన తరువాత అందరూ మాట్లాడి సభను సజావుగా నడుపుకుందామని చెప్పారు. మీరు చెప్పిన పది నిమిషాలలోపే వారు ఇలా వ్యవహరించడం నాకు అర్థం కావడంలేదు. వారడిగిన ప్రశ్నకు నేను సమాధానం సుమారు గంటా నలభై నిమిషాలు చెప్పాను. అయినా ఇంకేమైనా చర్చించాలనుకుంటే, అనుమానాలుంటే తీర్చుకోవాలని, అందరు శాసనసభా పక్ష నాయకులతో అన్ని విషయాల మీద మాట్లాడడానికి కూడా అవకాశమివ్వండి. వారంతా మాట్లాడిన తరువాత..........

డిప్యూటీ స్పీకర్ః దయచేసి కూర్చోండి. చెప్పేది వినండి.

(జీవో నంబరు 34 రద్దు చేయాలని, తెలంగాణకు బిందు సేద్యమా, ఆంధ్రకు కాలువల సేద్యమా, కృష్ణా, గోదావరి నదీజలాల్లో తెలంగాణ వాటా తేల్చి చెప్పాలని తెరాస సభ్యులు నినాదాలు చేస్తున్నారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావుః డిప్యూటీ స్పీకర్ మేడం, ఈ రోజు రాష్ట్రంలో అత్యంత ముఖ్యమైన సమస్యలు గడచిన పది రోజులుగా ఈ సభలో చర్చించడం జరుగుతోంది.

(తెరాస సభ్యుల నుంచి అంతరాయం మరియు నినాదాలు)

డిప్యూటీ స్పీకర్ః దయచేసి కూర్చోండి. చెప్పేది వినండి. మీరు మరలా మాట్లాడుదురు.

(జీవో నంబరు 34 రద్దు చేయాలని, తెలంగాణకు బిందు సేద్యమా, ఆంధ్రకు కాలువల సేద్యమా, కృష్ణా, గోదావరి నదీజలాల్లో తెలంగాణ వాటా తేల్చి చెప్పాలని తెరాస సభ్యులు నినాదాలు చేస్తున్నారు)

(ఈ సమయంలో గౌరవ స్పీకర్ అధ్యక్ష స్థానాన్ని అధిష్టించారు)

మిస్టర్ స్పీకర్ః విజయరామారావుగరూ, జీవో నంబరు 34 మీద వివరంగా సుమారు రెండు గంటలు చర్చించడం జరిగింది. ప్రభుత్వ వాదన వారు చెపుతూ పైలట్ ప్రాజెక్టుగా కొనసాగుతుందని చెప్పారు. మీరు మాట్లాడిన సమయంలో మీ మీ అభిప్రాయాలు, అభ్యంతరాలు చెప్పారు. మీరు మీ నిరసన తెలపాలంటే అందుకు అవకాశమిస్తానని చెప్పాను. భూమికి సంబంధించిన అంశంపైన ఈ రోజు చర్చ పూర్తి కావాలి. ఒకే ఒక అంశంపై ప్రశ్నోత్తరాల సమయంలో సుమారు మూడు గంటల పాటు వెచ్చించిన తరువాత ఈ విధంగా సభ నడవడం it is not good. విజయరామారావుగారూ, పార్లమెంటరీ సాంప్రదాయాలలో మీకు అవకాశాలున్నాయి. ఇప్పటికే మూడు గంటల సమయం ఈ అంశంపై చర్చించడం జరిగింది. మీరు నిరసన తెలుపుతామంటే మీకు నిరసన తెలిపే అవకాశం ఇస్తున్నాను. నిరసన తెలపము, సభను సాగనివ్వమనడం భావ్యం కాదు. If you are not happy, you register your protest or you can stage a walk-out. ప్రశ్నోత్తరాల సమయంలోని ఒక ప్రశ్నను తీసుకొని నాలుగు గంటల చర్చిస్తే ఎలా? అజెండా ఏ విధంగా పూర్తవుతుంది. The issue has to close. ఒకవేళ మీరు ప్రభుత్వం ఇచ్చిన సమాధానానికి సంతృప్తి చెందక పోతే మీకు ఉన్న హక్కులను వినియోగించుకోండి. మీరు నిరసన తెలపవచ్చు, సభను బహిష్కరించవచ్చు కావున సభను కొనసాగనివ్వండి

(జీవో నంబరు 34 రద్దు చేయాలని, తెలంగాణకు బిందు సేద్యమా, ఆంధ్రకు కాలువల సేద్యమా, కృష్ణా, గోదావరి నదీజలాల్లో తెలంగాణ వాటా తేల్చి చెప్పాలని తెరాస సభ్యులు నినాదాలు చేస్తున్నారు)

శ్రీ ధర్మాన ప్రసాదరావు: అధ్యక్షా, గడచిన కొన్ని రోజులుగా భూమి తదితర విషయాల మీద చర్చ జరుగుతున్నప్పుడు ఈ అంశాలకు సంబంధించి ప్రభుత్వం నుంచి సమాధానం ఇవ్వవలసి ఉంది. మేం కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. ఇది చాలా ప్రధానమైన సమస్యగా భావిస్తున్నాం కావున ఈ కార్యక్రమానికి అడ్డు రావద్దని పదే పదే మేం విజ్ఞప్తి చేశాం. అధ్యక్ష స్థానం నుంచి మీరు కూడా కోరారు. గత్యంతరం లేని పరిస్థితిలో ఈ చర్చ కొనసాగడానికి, తదుపరి ప్రభుత్వం వివరణ ఇవ్వడానికి నేను మోషన్‌ను మూవ్ చేయవలసి వస్తుంది.

## ప్రభుత్వ తీర్మానము
### తెరాస శాసన సభ్యుల సస్పెన్షన్ గురించి

Speaker sir, with your permission, I beg to move:

"That under sub rule (1) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day:

Sri Chandra Sekhar, A.
Sri Govind Naik, A.
Sri Laxma Reddy, Ch.
Sri Nagesh, K.
Smt. Padma Devender Reddy, M.
Sri Padma Rao, T.
Sri Rajender, E.
Sri Ramalinga Reddy, S.
Sri Vijaya Rama Rao, G."

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule (1) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day:

Sri Chandra Sekhar, A.
Sri Govind Naik, A.
Sri Laxma Reddy, Ch.
Sri Nagesh, K.
Smt. Padma Devender Reddy, M.

Sri Padma Rao, T.
Sri Rajender, E.
Sri Ramalinga Reddy, S.
Sri Vijaya Rama Rao, G."

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

The Members who have been named are requested to leave the House.
మ.1.10

## సభా కార్యక్రమము
## (జీవో నెం.34ను రద్దు చేసే విషయమై) (కొనసాగింపు)

Mr. Speaker : Kindly leave the House.

(జి.ఓ.34ను వెంటనే రద్దు చేయాలి, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ వాటా తేల్చి చెప్పాలంటూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు)

(ఈ దశలో మార్షల్స్ సభలోకి ప్రవేశించి, సస్పెండ్ అయిన సభ్యులను సభ నుండి బయటకు తీసుకుని వెళ్లారు )

Mr. Speaker : I requesat the Minister for Revenue to ....

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, భూ పంపిణీ సమస్య గురించి .........

Shri Devender Gowd: I want to register my protest ....... ఇందాకే చెపుదామనుకున్నాము, కాని అప్పుడు డిప్యూటీ స్పీకర్ ఛైర్‌లో ఉండటం వల్ల మేము గట్టిగా ప్రెస్ చేయలేకపోయాము.

Mr. Speaker : You have already spoken
Please brief.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ సార్, జి.ఓ.34పైన మేము చాలా స్పష్టంగా అనేక విధాలుగా ప్రభుత్వ దృష్టికి తీసుకుని రావడానికి ప్రయత్నం చేశాము. కాని ప్రభుత్వం ఏమో మొండి పట్టుదలతో ఈనాడు అనాలోచితంగా ఇచ్చిన జి.ఓ. మూలంగా రాక రాక ఏదైనా కొద్ది ప్రాజక్టుల్లో ఎప్పటికైనా నీళ్లు వస్తాయోమో అన్న ఆశతో ఎదురు చూస్తున్న చాలా వెనుకబడిన ప్రాంతాల వారికి ఇదొక గుదిబండగా తయారయింది. ఈ జి.ఓ. ఇష్యూ చేసిన ప్రభుత్వం కాని, ఇక్కడ మాట్లాడుతున్న మంత్రిగారు గాని వారి వారి మాటలకు, ఈ జి.ఓ.కు పొంతన లేకుండా మాట్లాడుతున్నారు. దీన్ని పైలట్ ప్రాజక్టుగా చేశాము, ఏమవుతుందిలే అంటున్నారు. కాని జి.ఓ.లో చాలా స్పష్టంగా వాళ్లు చెప్పారు --ఇం ...అండర్ ఆల్ మేజర్ ......అని చెప్పి జి.ఓ. ఇష్యూ చేశారు. అదే విధంగా ఇదే జి.ఓ.లో ఒక ఇన్‌స్ట్రక్షన్ కూడా ఇచ్చారు. అదేమిటంటే ........

Mr. Speaker : All the contents have been read

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : జి.ఓ. ఎందుకు రద్దు చేయాలో నేను ఒకసారి మెన్షన్ చేస్తాను అధ్యక్షా. అAll the concerned Engineers and ECP copntractors are instructed not to take up field channels అని ఈ విధంగా స్పష్టంగా జి.ఓ.లో ఆర్డర్స్ ఇచ్చిన తర్వాత, ఫీల్డ్ ఛానల్స్ చేపట్టవద్దు, అన్ని మేజర్ ఇరిగేషన్ ప్రాజక్టుల కింద, లిఫ్ట్ ఇరిగేషన్లో ఈ యొక్క డ్రిప్ ఇరిగేషన్, మైనర్ ఇరిగేషన్ ప్రవేశపెట్టబడుతుందని ఈ జి.ఓ. ఇచ్చిన తరువాత ఈ రోజు కేవలం పైలట్ ప్రాజక్టుగా మాత్రమే అని చెప్పేసి తప్పుదారి పట్టించే విధంగా మంత్రిగారు సమాధానం చెపుతున్నారు. జి.ఓ.34 ను తక్షణమే రద్దు చేయాలని చెప్పి మేము డిమాండ్ చేస్తున్నాము. ఈ విధమైన జి.ఓ. ముఖ్యంగా వెనుకబడిన తెలంగాణ ప్రాంతంలో లిఫ్ట్ ఇరిగేషన్ కింద ఉన్న రైతాంగం తీరని ఇబ్బంది పడుతుంది. కాబట్టి వెంటనే రద్దు చేయాలని చెప్పి మేము ఎంత చెప్పినప్పటికీ, ప్రభుత్వం మొండి వైఖరి అవలంభిస్తూ, జి.ఓ.ను రద్దు చేయని కారణంగా మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ. సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముందు నుయి, వెనుక గొయ్యి మాదిరిగా తయారయింది. 34 జి.ఓ.కు సంబంధించి టీ బ్రేక్ కంటే ముందే మేము చెప్పాము ప్రభుత్వం ఒక కన్క్లూజన్కు రావలసిన అవసరం ఉందని. ఈ రోజు లక్ష్మయ్యగారు ఏమంటున్నారు--ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెడతామని చెపుతున్నారు. అది ఎప్పుడు పెడతారో ఆ వివరాలు కూడా చెప్పలేదు. పైలట్ ప్రాజక్టు అయితే, కేవలం ఎ.ఎమ్.ఆర్. కిందే ఎందుకు పెట్టారు? ఆ రోజున నల్గొండలో ప్రెస్ క్లబ్లో జరిపిన ప్రెస్ మీట్లో కాంగ్రెస్ పార్టీతో సహా అందరూ వ్యతిరేకించారు. పైలట్ ప్రాజక్టు అయితే, రాష్ట్ర మొత్తం ప్రవేశపెట్టండి. ఫ్లో ఇరిగేషన్ ప్రాజక్టు కాబోతున్నది ఈనాడు. ముఖ్యమంత్రిగారు 2 వేల కోట్ల రూ.తో తన మాట నిలబెట్టుకుని సొరంగం పూర్తి చేస్తే, ఇప్పుడు ఈ విధంగా చేస్తున్నారు. ఈరోజు పోతిరెడ్డిపాడుకు ఏదీ ఉండదా? కుడి కాలువ కింద ఏమీ ఉండవా? ఎడమ కాలువ కింద ఎస్ఎల్బిసి, ఏఎమ్ఆర్ ఈ రకమైన అన్ని రకాల దురుద్దేశ్యాలా? ఇది అత్యంత బాధాకరమైన విషయము. ఏది ఏమైనప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం కావాలని చెప్పి నల్గొండ జిల్లాకు కనీసం చెరువుల్లోకి కృష్ణా వాటర్ను నింపడానికి వీల్లేనటువంటి పరిస్థితి. డ్రిప్తో మాత్రమే ఇస్తామంటే, ఉట్టికి ఎగరలేనిదమ్మా, స్వర్గానికి ఎగిరినట్లుగా లిఫ్టులన్నీ మూతపడ్డాయి. ఇప్పుడేమో ఏఎమ్ఆర్ ప్రాజక్టు కింద తుంపర్ల సేద్యం ఉంటుందని చెప్పేసి దురుద్దేశ్యం వచ్చేసిన తర్వాత నల్గొండ జిల్లా రైతాంగానికి వ్యతిరేకమైన పరిస్థితిలో ఈ ప్రభుత్వం కొనసాగుతోందని చెప్పవలసిన అవసరం ఉంది. అందుకని జి.ఓ.ను రద్దు చేయడానికి మీరు ముందుకు రానందుకు నిరశనగా, ఫ్లోరీన్ సమస్యతో బాధపడుతున్న నల్గొండ జిల్లా ప్రజల్ని అన్ని రకాలుగా నాశనం చేయడం కోసం, ఫ్లో లేకుండా చేస్తున్నందుకు నిరశనగా సిపిఎం పార్టీ తరఫున మేము నిరశన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఎం పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ చాడా వెంకట రెడ్డి : అధ్యక్షా, జి.ఓ.34కు సంబంధించి మేము ప్రశ్నోత్తరాల సమయంలో చాలా స్పష్టంగా చెప్పాము. ఈ జి.ఓ. గురించి ప్రభుత్వం పునరాలోచిస్తే బాగుంటుంది. మా పార్టీ వైపు నుండి చెప్పాము. అయితే దీనికి సంబంధించి ఏదయితే నల్గొండ జిల్లాలో ఏఎమ్ఆర్ ప్రాజక్టు కింద బిందు సేద్యం

ద్వారా, డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అక్కడే ఎందుకు పెట్టవలసి వచ్చింది అనే దానికి అస్పష్టమైన పద్ధతిలో ఈ జి.ఓ. ఉంది. అందులో ప్రత్యేకంగా తెలంగాణ ప్రాంతానికి సంబంధించి ప్రాంతీయ విద్వేషాలు ఒక వైపు రెచ్చగొట్టబడుతున్న తరుణంలో తెలంగాణ ప్రాంతంలో ఉన్న నల్గొండ జిల్లాలోనే, అందులో ఫ్లోరిన్ సమస్య అధికంగా ఉండే ప్రాంతంలో ఈ జి.ఓ. తీసుకుని రావడం వల్ల అక్కడి రైతుల్ని, ప్రజల్ని ఇబ్బందులపాలు చేస్తుందనే అభిప్రాయం ఉంది. కాబట్టి మేము పదే పదే ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చాము. 34 జి.ఓ.ను రద్దు చేయమని అడిగాము. అయినా మంత్రిగారి నుండి సానుకూలమైన పద్ధతిలో సమాధానం రాలేదు. ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెడతామని చెప్పారు. ఎప్పుడు పెడతారు ఏమిటి అనే విషయాల గురించి వారి నుండి స్పష్టమైన సమాధానం రాలేదు. కాబట్టి జి.ఓ.34కు వ్యతిరేకంగా , సిపిఐ పార్టీ తరఫున నిరశన తెలుపుతూ వాకౌట్ చేస్తున్నాము.

(సిపిఐ పార్టీకి చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, జి.ఓ. 34 పక్షపాతంతో కూడుకున్నది. వివక్షతతో కూడిన ఈ జి.ఓ. వల్ల ఒక ప్రాంతానికి నష్టం కల్గుతుందనే అభిప్రాయం ఈ రోజు ప్రజల్లో ఉంది. ఈ విషయంపైన ప్రజల్లో ఉన్న అనుమానాల్ని దూరం చేయడం కోసం స్పష్టమైన విధానంతో ప్రభుత్వం ముందుకు రాలేకపోయింది. ఈరోజున మినిస్టర్‌గారు కూడా మాట్లాడుతూ, ఫ్లోర్ లీడర్స్ మీటింగ్ పెడతామన్నారు. ఎప్పుడు పెడతారో చెప్పలేదు. అదే విధంగా ఆ మీటింగ్‌లో ఫ్లోర్ లీడర్స్ అభిప్రాయానికి ఏ మేరకు ప్రాధాన్యత ఇస్తారు? ఈ విధంగా స్పష్టమైన సమాధానాన్ని ప్రభుత్వం ఇవ్వకుండా మొండి వైఖరి అవలంభిస్తున్నందుకు నిరశనగా బిజెపి తరఫున వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ జి. కిషన్ రెడ్డి సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ గుమ్మడి నర్సయ్య (ఎల్లందు): అధ్యక్షా, క్వశ్చన్ అవర్‌లోనే జి.ఓ.34 కు సంబంధించిన విషయాలను ప్రస్తావించడం జరిగింది. దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ జి.ఓ. వల్ల ప్రజలకు జరిగే ఇబ్బందుల్ని దృష్టిలో పెట్టుకుని రద్దు చేయమని డిమాండ్ చేస్తున్నాము. ప్రజల ఇబ్బందుల గురించి ప్రభుత్వానికి తెలియదని కాదు. అయినా తమకు తోచిన విధంగా చేస్తామనే పద్ధతికి నిరశనగా, ప్రభుత్వం సరైన సమాధానం ఇవ్వకుండా దాటవేత వైఖరికి నిరశనగా సిపిఎం(న్యూ డెమక్రసీ) పార్టీ తరఫున వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ గుమ్మడి నర్సయ్య సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, చాలా దురదృష్టకరం. ఒక ప్రశ్నకు దాదాపు గంటా నలభై అయిదు నిమిషాల పాటు అడిగిన వాటన్నింటికి చాలా స్పష్టంగా సమాధానం చెప్పడం జరిగింది. జి.ఓ.ను మూడు భాగాలుగా చదివి కూడా వినిపించాను. ఇప్పుడు దేవేందర్ గౌడ్‌గారు మాట్లాడుతూ వాకౌట్‌చేశారు నిరశన పేరుతో. దురదృష్టం ఏమిటంటే, నేను చదివిన దాంట్లో సగమే చదివి వాకౌట్ చేశారు. ఇది మంచి పద్ధతి కాదు. ముఖ్యంగా బిందు, తుంపర్ల సేద్యంతో ఎక్కువ ఎకరాలకు నీళ్లు అందించే పద్ధతి లోపల, తర్వాత దిగుబడి 30 నుండి 40 శాతం వరకు పెరిగే దశ లోపల, ఈ పైలట్ ప్రాజక్టు తీసుకోవడం, ఇప్పటికే రాష్ట్రంలో 6 లక్షల 25 వేల ఎకరాలకు ఈ మూడు సంవత్సరాల కాలంలో ఈ పథకం చేపట్టడం, కేంద్ర ప్రభుత్వ గ్రాంటు కూడా వాడుకుని రైతులకు ఇతోధిక దిగుబడి ఇచ్చే విధంగా నీటిని ఆదా చేసుకునే విధంగా ప్రయోగాత్మకంగా చేపట్టిన విషయంలో, ఈ జి.ఓ.లో స్పష్టంగా మెన్షన్ చేసినప్పటికీ కూడా

మ . 1 . 20

ఈ రకమైన అభాండాలు వేసి పోవడం చాలా దురదృష్టం . ఈ జివోలో రైతులను రైతు సంఘాలను చైతన్యపరచి శిక్షణ ఇవ్వడం తగినవిధంగా సరిచేయడంలో ప్రముఖపాత్ర వహించుతూ పైలట్ ప్రాజెక్టు ద్వారా నేర్చుకున్న విషయాలను ఇతర ప్రాజెక్టులలో ఇంప్లిమెంట్ చేసేవిధంగా సవరణ చేసే మంచి కార్యక్రమం చేస్తున్నాము . ఈ నేపథ్యంలో దీనిని భూతద్దంలో చూపి, ప్రాంతీయ వాదనతో చూపించడం చాలా బాధాకరంగా ఉంది . కొంతమంది నర్సింహయ్యగారు లిఫ్టలన్నీ మూతపడినాయని చెప్పారు . గత ప్రభుత్వం మూసివేసిన వాటిని మా ప్రభుత్వం వచ్చిన తరువాత పునరుద్ధరించి పూర్తిస్థాయిలో వారు చెప్పిన లిఫ్ట్ ఇరిగేషన్, నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ మీద చేసిన విషయం మరుగున పెట్టి పక్కనపెట్టి ఈ విధంగా మాట్లాడడం నాకయితే చాలా బాధగా ఉంది . వెంకట రెడ్డిగారు పైలెట్ ప్రాజెక్టు మీద స్పష్టంగా చెప్పలేదనే మాట మాట్లాడుతూ, ఫ్లోర్‌లీడర్స్ మీటింగ్ గురించి చెప్పలేదని న్నారు . ఎక్కడ అధ్యక్షా 5 నిముషాలు కూడా కాలేదు . అందరితో మాట్లాడి కన్వీనియంట్ డేట్ పెట్టుకునే మేర కూడా ఓపిక లేకుండా ఈ రకమైన మాట మాట్లాడి వాకౌట్ చేయడం నిజంగా దురదృష్టకరం . ఇంకొకటి పక్షపాతం, వివక్ష అని కిషన్‌రెడ్డిగారు అంటారు , ఎంత సత్యదూరమైన విషయమంటే పక్షపాతం, వివక్ష వుంటే గౌరవ ముఖ్యమంత్రిగారు కడప జిల్లాలో పూర్తిస్థాయి తుంపర బిందుసేద్యం మా దగ్గర చేస్తామనే మాట అది కూడా గురుత్వాకర్షణ గ్రావిటీ కెనాల్‌లో కూడా జిఎన్ఎస్ఎస్ ప్రవేశపెడదామనే మాట ఇది కేవలం ఎఎంఆర్ ప్రాజెక్టుకే ఆపాదించడం , జివో కేవలం ఏఎంఆర్ ప్రాజెక్టు ద్వారా తెలంగాణా ప్రాజెక్టులకు వర్తిస్తుందని వక్రీకరించడం చాలా దురదృష్టకరం ఇది రివల్యూషన్, గతంలో వున్న వ్యవసాయ పద్ధతులకు, ఈనాటి వ్యవసాయ పద్ధతులకు తేడా వుంది . గతంలో నిర్మాణ సంస్థలు చేపట్టిన ఈ జలయజ్ఞం కార్యక్రమం గాని నీటిపారుదల ప్రాజెక్టులు ఈ రోజు భిన్నంగా వునాయి . గతంలో కొన్ని సంవత్సరాలు పడితే ఇప్పుడు రెండు మూడు సంవత్సరాలలో పూర్తిచేసే అవకాశం, సాంకేతిక పరిజ్ఞానం ఉంది . మీకు బాగా తెలుసు . గతంలో ఒక కారు ఒక లీటరుకు ఎన్ని కిలోమీటర్లు వచ్చేదో మీకు తెలుసు . సాంకేతిక విప్లవం ద్వారా పరిజ్ఞానం ద్వారా ఎక్కువ దూరం పోవడానికి అవకాశం ఏర్పడుతుంది . ఇప్పుడు మనకున్న తక్కువ నీటి వనరులను పెద్దమొత్తంలో వాడుకోడానికి దిగుబడి పెంచడానికి రైతులను చైతన్యపరచిన తరువాతనే పైలెట్ ప్రాజక్టు ద్వారా మిగిలిన ప్రాంతాలలో రైతుల ఒప్పందం మేరకే చేపడతామని చెప్పినప్పటికీ ఇలాంటి దురదృష్టకరమైన వాతావరణం సృష్టించడం, ప్రజలను నమ్మించడానికి చేసే ప్రయత్నం ద ురద ృష్టకరం . ఈ విషయంలో రైతులను ఒప్పించేవరకు, రైతులకు దిగుబడి పెరిగి వారంత వారే ఈ కార్యక్రమం కావాలనే రోజు చాలా దగ్గరలోనే ఉంది . మాకు పూర్తి నమ్మకం ఉంది . ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినపుడు రైతులకు అత్యధిక లాభం గురించి ఆలోచించారు తప్ప వేరే ఉద్దేశ్యం ఏమీ లేదని చాలా స్పష్టంగా ఇక్కడ తెలియజేస్తున్నాను .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన మేరకు చివరలో చెప్పిన విషయం , రైతులు పూర్తిగా శాటిస్‌ఫై అయి, వారికి వారే ఒప్పుదల మేరకు స్ప్రింక్లింగ్ ఇరిగేషన్, డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వమని అడిగినప్పుడే ఇవ్వడం జరుగుతుంది . అంతవరకు ప్రతి ప్రాజెక్టులోను అవసరమైన మేరకు డిస్ట్రిబ్యూటరీలు గానీ, బ్రాంచ్ కెనాల్స్ గానీ అన్నీ ఇవ్వబడతాయి . మామూలుగా వచ్చే ఇరిగేషన్ వస్తుంది . వారు కావాలనుకుని పక్కన ఎక్కడన్నా చూచి తద్వారా ఈ స్ప్రింక్లింగ్ ఇరిగేషన్ ద్వారా

దిగుబడి ఎక్కువ వస్తుందనే విషయం గమనించి వారు అడిగిన తరువాత ఇవ్వడం జరుగుతుంది . అంతవరకు వారికి మామూలుగా వచ్చే ఫ్లో ఇరిగేషన్ ప్రకారం ఇవ్వడం జరుగుతుంది . ఇందులో ఏ ఒక్కరికీ ఏ విధమైన అనుమానం ఉండాల్సిన అవసరం లేనే లేదు . ఈ విషయాన్ని మళ్లీ ప్రత్యేకంగా మనవిచేయదలచుకున్నాను . No farmer need be afraid.. వారంతా వెళ్లి అడ.గినపుడు వస్తుంది . అంతవరకు రాదు . అంతవరకు మామూలు ఇరిగేషన్ జరుగుతుంది .

శ్రీ ధర్మాన ప్రసాద రావు : అధ్యక్షా, గడిచిన కొన్ని రోజులుగా శాసనసభలో భూములకు సంబంధించి సమస్యల మీద జరుగుతున్న చర్చలో పాల్గొన్న గౌరవసభ్యులు ...........

మిస్టర్ స్పీకర్ : ఈ సబ్జక్టుపైన All the political parties have spoken except Gummadi Narsaidh and RajaRao ....... గుమ్మడి నర్సయ్యగారు, రాజారావుగారు లకు రిప్లయి వచ్చిన తరువాత క్లారిఫికేషన్స్‌కు ఇస్తాను .

( వాకౌట్ నుండి తిరిగి సభలో ప్రవేశించిన సంబంధిత పార్టీల గౌరవసభ్యులు మరుసటి రోజుకు వాయిదా వేయాలని కోరసాగారు )

మిస్టర్ స్పీకర్ : ఈ రోజు ఈ ఇష్యూ క్లోజ్ చేస్తాను . దయచేసి సహకరించండి .

( అంతరాయం )

అన్ని రాజకీయపార్టీలు మాట్లాడారు . కేవలం రెండుపార్టీలవారు గుమ్మడి నర్సయ్య, రాజరావుగార్లు మాట్లాడాలి . వారికి కూడా రిప్లయి తరువాత వెంటనే అవకాశం ఇవ్వడం జరుగుతుంది .

డా . నాగం జనార్ధన రెడ్డి : రిప్లయి తరువాత అపోజిషన్ మాట్లాడుతారా ? ఎక్కడయినా ఈ సంప్రదాయం ఉందా ?

మిస్టర్ స్పీకర్ : షార్ట్ డిస్కషన్ క్రింద పార్టీకి ఒకరు చొప్పున మాట్లాడారు . మినిస్టరుగారు మాట్లాడిన తరువాత He will get a chance.

డా . నాగం జనార్ధన రెడ్డి : మేము మాట్లాడవద్దా ?

మిస్టర్ స్పీకర్ : దయచేసి ఒక మాట వినండి . షార్ట్ డిస్కషన్‌కు అర్థం ఏమిటి ? ప్రతి పొలిటికల్ పార్టీకి ఒక్కొక్కరు చొప్పున మాట్లాడారు . ఈ రోజు ఛాంబర్స్‌లో కలిసినపుడు Eventhough it was decided to completye the agenda. ఈ అంశం పూర్తిచేయడానికి I requested the agitating members to go back to their seats. But they did not. That is why, they were sent out. వారు మాట్లాడిన తరువాత Definitely, they will be given a chance in clarifications.

డా . నాగం జనార్ధన రెడ్డి : ఏ స్పీకరు కూడా ఈ విధంగా చేయలేదు .

మిస్టర్ స్పీకర్ః నాన్ ఇస్యూను ఇస్యూ క్రింద కన్వర్ట్ చేయకండి .

డా . నాగం జనార్ధన రెడ్డి ః మా సూచనలు తీసుకోడానికి ప్రభుత్వానికి ఎందుకు సార్ ఇంత ఇది ?

Mr.Speaker : You want to continue the issue for one more day. . దయచేసి ఒక్క నిముషం కూర్చోండి . చంద్రబాబు నాయుడుగారూ, మాట్లాడండి .

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు ః టైం స్పెసిఫై చేస్తారా అధ్యక్షా ?

మిస్టర్ స్పీకర్ ః అన్ని పొలిటికల్ పార్టీల వారు మాట్లాడారు . రెండుపార్టీలు ఇంకా మాట్లాడాలి . వారిని రెక్వెస్ట్ చేశాను . After the Minister!s reply.... దేవేందర్ గౌడ్‌గారు 15 నిముషాలు మాట్లాడారు . As early as possible.. లేదా రేపు కంటిన్యూ చేస్తాను అంటే చేయండి .

శ్రీ ఎన్ కిరణ్‌కుమార్ రెడ్డి ః సార్, అన్నిపార్టీల ప్రతినిధులు మాట్లాడారు . వారికి ఇచ్చిన టైం కాకుండా దేవేందర్ గౌడ్‌గారు అదనంగా తీసుకున్నారు . ఇప్పుడు మళ్లీ రిప్లయి అనుకున్నాము . అక్కడ సిపి ఐ, సిపిఎం నాయకులు నిరాహారదీక్ష చేస్తున్నారు కాబట్టి సమయం ఎక్కువయినా రిప్లయి పూర్తిచేయాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు టేకప్ చేయాలని ప్రభుత్వం అనుకుంది .

మ.1.30

అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు ఇప్పుడు మాట్లాడితే సాయంత్రం 6 వరకూ కొనసాగుతుంది. దయచేసి రేపటికి పెట్టుకోమనండి. రిప్లయి ఈ రోజు పూర్తి చేసేటట్లు ఉంటే, క్లారిఫికేషన్ అడగమనండి. వారికి అవకాశం ఇస్తే, మా పార్టీ వారు కూడా మాట్లాడడానికి అవకాశం అడుగుతారు. మేము 200 మంది సభ్యులమున్నాము.

మిస్టర్ స్పీకర్ః వారు సమయం అడిగారు. ఇప్పుడు మ.1.30 అయింది. If it is going to end early then we can take it up today. Other wise, we can take it up tomorrow. నేను వివరంగా క్లారిఫై చేశాను. షార్ట్ డిస్కషన్ ప్రారంభమయింది. అన్ని రాజకీయపార్టీల వారు మాట్లాడారు. మళ్లీ లీడర్ ఆఫ్‌ది ఆపోజిషన్ మాట్లాడతామంటే, ఓ.కె., మాట్లాడమన్నాను. ఇప్పుడు మ.1.30 అయింది. టైమ్ ఉంటే వారు మాట్లాడతారు. రిప్లయి అవుతుంది. If he wants to speak for limited time then we can take it up today. If he needs more time then we can take it up tomorrow.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్యః అధ్యక్షా, తమరు ఎన్ని గంటల వరకూ నడుపుతారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ః నేను చెప్పాను. ఇప్పుడు మ.1.30 అయింది. ఇంకా అంటే నడుపుతాను. ఇంకొక గంట లోపల అవుతుంది. మీరే ఆలోచించండి. నిన్న మ. 2.30 వరకూ పెట్టాము. మ.1.30కి సభ ముగించాలి. We can run the House for another one hour. We have to close it within one hour.

( అంతరాయం )

శ్రీ నోముల నర్సింహయ్యః ఈ రోజు మాట్లాడేవారితో మాట్లాడనివ్వండి. రేపు క్వశ్చన్ అవర్ మానుకోండి. చేయండి.

డా.నాగం జనార్ధనరెడ్డిః రేపు అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా ఇవ్వము...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః మీరు వచ్చి అడిగిన తరువాతనే ఇప్పటివరకూ జరిగిన sequence of events demands that we have to complete this subject today. ఈ రోజు ఈ సబ్జక్ట్ పూర్తి చేయాలనే ఆలోచనతో ఈ విధంగా తీసుకున్నాము.

శ్రీ నోముల నర్సింహయ్యః మీరు చెబితే మేము ఏదైనా చేస్తాము.

MR. SPEAKER: If the Leader of Opposition completes his speech within half-an-hour, we can take it up today. But if he needs more time then we have to take it up tomorrow.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః 45 నిమిషాలు అవుతుంది అధ్యక్షా.

MR. SPEAKER: Then it may not be possible to take it up today. We can take it up tomorrow. You can speak tomorrow for forty-five minutes. Now the House is adjourned to meet at 8.30 a.m., tomorrow.

(Then the House adjourned at 1.34 p.m., to meet again at 8.30 a.m., on 26th July, 2007)